Vol. XIII

No. 3

5th December, 1970.

(Saturday)

14th Agrahayan 1892 S.E.

# ANDHRA PRADESH

# Legislative Assembly Debates

# OFFICIAL REPORT

CONTENTS

| | PAGES |
|---|---|
| Oral Answers to Questions ... | 208 |
| Announcement : re : Panel of Chairmen ... | 249 |
| Point of Information : | |
| re. Alleged atrocities of Land-lords of Benapuram ... | 249 |
| Business of the House ... | 250 |
| Points of Information : | |
| re : Holding meetings of Zilla Parishad Standing Committees when the Assembly is meeting ... | 254 |
| re : Reservation of Seats to M. L As. in Ravindra Bharati ... | 256 |
| re : Allotment of Staff to Ongole and Nellore Districts ... | 256 |
| re: Further Education of Livestock Inspectors ... | 257 |
| Paper laid on the Table : ... | |
| G. O. Ms. No. 467, Panchayati Raj (Pts III) Dated 20-8--1970 ... | 258 |
| Government Bills : ... | |
| The Andhra Pradesh (Andhra area) Tenancy (Amendment) Bill, 1970 (As reported by the Joint Select Committee) (Discussion not concluded) ... | 258 |
| The Andhra Pradesh Intermediate Education Bill, 1970 (Referred to Regional Committee) ... | 293 |

Printed by the Director of Printing, Government of Andhra Pradesh, Hyderabad at M/s. The Nellore Printers' Association, Nellore.

THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

Eighth day of the Fifth Session of the
Andhra Pradesh Legislative Assembly.

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Saturday, the 5th December, 1970.

The House met at Half-past Eight of the Clock.

(Mr. Speaker in the Chair)

## ORAL ANSWERS TO QUESTIONS

### BRIDGE ON KUPPAM-CHITTOOR ROAD

141—

*306 (1831) Q.— Sri D. Venkatesam (Kuppam) :— Will hon. the Deputy Chief Minister be pleased to state :

(a) whether there is any proposal before the Government to raise the level of the bridge (road) at the 10th Mile on Kuppam-Chittoor road ;

(b) if so, whether estimates were prepared and what is the essimated cost of the above work ; and

(c) if not, the reasons for the same ?

Hon. the Deputy Chief Minister (Sri J. V. Narsinga Rao) :—

(a) No, Sir.

(b) Does not arise.

(c) In view of limited Plan Ceiling in IV Plan, it could not be included in IV Plan.

శ్రీ డి. వెంకటేశం:— అక్కడ బ్రిడ్జి అవసరమని ప్రభుత్వానికి రిప్రెజెంటేషన్ వచ్చినదా? కనీసం అక్కడ ఇన్‌వెస్టిగేషన్ చేయించారా? ఏమి చర్య తీసుకొన్నారు?

శ్రీ జె. వి. నరసింగరావు:— రెండు పర్యాయాలు మాత్రమే యెక్కువ నీరు వచ్చి యెనిమిది పది గంటలకంటె యెక్కువ ఉండదన్నారు. కనుక అంతకంటె యెక్కువ అవసరమనుకొన్నవి తీసుకొన్నారు. ఇదికూడ అవసరమని అనుకుంటే ఇన్‌వెస్టిగేషన్ చేయిస్తాము.

శ్రీ డి. వెంకటేశం:— వర్షాకాలంలో ఒక నెలరోజులు అక్కడ ట్రాఫిక్ బంద్ అవుతుంది—పాలార్ రివర్‌వల్ల. అక్కడ రోడ్ బ్రిడ్జి కట్టాలని రిప్రెజెంట్ చేశాము. ఇప్పుడయినా ప్రభుత్వం వెంటనే ఇన్‌వెస్టిగేషన్ చేయడానికి పూనుకొంటుందా?

శ్రీ జె. వి. నరసింగరావు:— చేయిస్తాము.

శ్రీ కె. ప్రభాకరరావు (అమలాపురం):—కల్‌వర్ట్సు అవీ హీనపరిస్థితిలో ఉన్నట్లు మంత్రిగారు ఒప్పుకొంటున్నారు. ఇటువంటివాటికి రివాల్వింగ్ ఫండ్ ఫోర్త్‌ప్లానులో ఏర్పాటు చేస్తారా ?

శ్రీ జె. వి. నరసింగరావు:— ప్రతి సంవత్సరము యీ కార్యక్రమాలకు ఖర్చు పెట్టుతున్నాము. 182 లక్షలు గత సంవత్సరము ఖర్చుపెట్టాము. ఈ సంవత్సరము 106 లక్షలు ఖర్చుపెట్టాలని అనుకొంటున్నారు.

శ్రీ కె. ప్రభాకరరావు:— 180 లక్షలు మెయింట్‌నెన్‌స్‌కు కూడా సరిపోదు. Revolving Fund for Capital works with about Rs. 50 or 60 crores ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ జె. వి. నరసింగరావు:— అటువంటి సూచనలు యిప్పుడు లేవు.

శ్రీ టి. సి. రాజన్ (పలమనేరు):— చిత్తూరు జిల్లాలో యిలాంటి లో లెవల్ బ్రిడ్జిస్ రెండు ఉన్నవి. పాలార్‌నదికి వరదనీరు వస్తుంది. మైసూరు స్టేటులో వర్షాలవలన నిండుగా నీరువస్తుంది. కుప్పం ఒకమూల ఉన్నది. నీరు బాగా వచ్చినపుడు దానికి జిల్లా మొత్తంపయిన కనెక్షన్ పోతుంది. టపాల్సు చేరవు. ఇబ్బంది అవుతుంది.

శ్రీ జె, వి. నరసింగరావు:— ఇన్‌వెస్టిగేషన్ చేయిస్తాము. రెండు పర్యాయాలు మాత్రం యెక్కువగా నీరువచ్చి ఎనిమిదిగంటలు వుంటుంది. ఇప్పుడు మీరు ప్రాముఖ్యత చూపిస్తున్నారు గనుక ఇన్‌వెస్టిగేషన్ చేయిస్తాము.

శ్రీ కె. మునుస్వామి (సత్యవేడు):- అదిగాక కాళహస్తి, సత్యవీడు, తాలూకాల్లో యింకా రెండు ఉన్నవి. నీరు వచ్చినప్పుడు మూడురోజులు కమ్యూనికేషన్ పూర్తిగా ఆగిపోతాయి. వీటివిషయం స్పెషల్ అటెన్‌షన్ తీసుకొని చేస్తారా ?

శ్రీ జె. వి. నరసింగరావు:— ఆ వివరాలు వ్రాయండి. ఇన్‌వెస్టిగేషన్ చేయిస్తాము.

శ్రీ ఆర్. మహానంద (దర్శి):— సెంట్రల్ గవర్నమెంటు నేషనల్ హైవేస్ క్రింద యిచ్చిన డబ్బు, స్టేటు గవర్నమెంటు ఉపయోగించలేదని సెంట్రల్ మినిస్టరు చెప్పినట్లు వార్తలు వచ్చాయి. దానిని గురించి మంత్రిగారు యేమి చెబుతారు ?

శ్రీ జె. వి. నరసింగరావు:— అవి యదార్థం కాదు. సెంట్రల్ మినిస్టరుకు ఉత్తరం వ్రాశాను—విషయాలు తెలియకుండా చెప్పారు. అది పూర్తిగా ఖర్చుపెట్టడమే కాదు. ఇంకా ఎక్కువ కూడ ఖర్చుపెట్టాము.

శ్రీ కె. ప్రభాకరరావు :— ఈ బ్రిడ్జెస్ కన్‌స్ట్రక్షన్ విషయంలో ఒక పాలసీ ఉన్నదా? మోస్టు ఇంపార్టెంటు ప్రియారటీ వేటికి యివ్వాలి? కొన్ని చాల డేంజరస్ కండీషన్‌లో ఉన్నవి. 40 సంవత్సరాల్లో పూడి వంతెన డేంజరు, ప్రమాద కరమని వ్రాస్తున్నారు. ఇంతవరకు చెకప్ చేయలేదు. అటువంటి వంతెనలకు టాప్‌ప్రియారిటీ యిచ్చి చేస్తారా ?

శ్రీ జె. వి. నరసింగరావు:— తూర్పు గోదావరి జిల్లాలో యెన్నో కార్యక్రమాలు

చేస్తున్నాము. అది ప్రభుత్వ దృష్టికి తెస్తే చర్యతీసుకొంటాము.

శ్రీ వి. పి. కేశవరావు (సంతనూతలపాడు):— మన రాష్ట్రంలోని రోడ్లు బ్రిడ్జెస్ ప్రక్కన ఉన్న రాష్ట్రాలతో పోల్చిచూస్తే అధ్వాన్న పరిస్థితిలో ఉన్నవి. అవి బాగు చేయించడానికి ప్రభుత్వానికి స్కీము ఉన్నదా?

శ్రీ జె. వి. నరసింగరావు:— నేషనల్ హైవేస్ క్రింద ఉన్నవి. వేరేచోట్ల డబుల్ లైనులు ఉన్నవి. నాల్గవ ప్రణాళికలో కొన్ని రోడ్లు వెడల్పు చేయాలని అనుకొంటున్నాను.

BRIDGES ON PALAKONDA-SITHAMPET ROAD

142—

*931 (1455-M) Q.— Sri M. B. Paramkusam (Vunukuru) :— Will hon. the Deputy Chief Minister be pleased to state:

(a) whether it is a fact that communications of buses, carts and pedastrians are hindred in the rainy season for want of bridges over the geddas (brooks) at two places on Palakonda-Sithampet road in Srikakulam District;

(b) whether the construction of the said two bridges will be taken up under agency development to provide communication facilities to the agency people of Palakonda, Seethampet, Donuboyi, Polla, Nilakantapuram, Mondinkhalu and Bhadragiri and also to provide highway facility to Seethampet, an agency block :

Sri J. V. Narasinga Rao :—

(a) Yes Sir.

(b) These works are proposed to be included in the IV Five Year Plan of the State.

శ్రీ పరాంకుశం:— అక్కడ ముఖ్యమైన చిన్న బ్రిడ్జిలు కట్టడంలేదు. ఆ జిల్లా ఏజన్సీ ప్రాంతంలో ప్రత్యేక సదుపాయాలు అభివృద్ధికోసం పనిచేస్తున్నా యిలాంటి చిన్న బ్రిడ్జిస్ యింతవరకు నిర్మాణం చేయక పోవడానికి కారణాలు సెలవిస్తారా? అవి ఎప్పుడు చేపట్టుతారు?

శ్రీ జె. వి. నరసింహరావు:— నాల్గవ ప్రణాళికలో చేర్చి పూర్తిచేయడానికి ప్రయత్నం చేస్తాము.

ఒక గౌ. సభ్యుడు:— సీతంపేట ఏజన్సీ ప్రాంతలో మూడుగడ్డ - గొల్లగడ్డ, పాపగడ్డ, వడ్డమాచుగడ్డ మీద బ్రిడ్జెసు కట్టడానికి యిప్పటికీ ప్రభుత్వం చేపట్టలేదు. ప్రజలు క్రింద ప్రాంతానికి రావడం కష్టంగా ఉన్నది. అవి ఎప్పుడు చేపట్టుతారు?

శ్రీ జె. వి. నరసింహరావు:— నాల్గవ ప్రణాళికలో చేర్చి తొందరగా చేయడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ కె. ప్రభాకరరావు:— అప్పికట్ల—బాల్దాం రోడ్డులో తుంగభద్ర క్రాసు అవుతుంది. రెండు సంవత్సరాలుగా వంతెన ఒకప్రక్క వంకరగా పడిపోయింది. అది వెంటనే తీసుక చేయిస్తారా?

శ్రీ జె. వి. నరసింహరావు:— ఆ వివరాలు వ్రాసి పంపండి.

శ్రీ ప్రతాపరుద్రరాజు (నాగూరు):— నీలకంఠాపురం పోయే ప్రాంతంలో ఆటం కాలువచ్చి ప్రజల రాకపోకలకు యిబ్బందిగా ఉన్నది. అక్కడ బ్రిడ్జిల నిర్మాణం వెంటనే తీసుక చేస్తారా?

శ్రీ జె. వి. నరసింగరావు:— ఏజన్సీ ఏరియాలో సౌకర్యాలు కల్పించడానికి ప్రయత్నం చేస్తున్నాము. అది ప్రత్యేకంగా వ్రాసి పంపండి.

శ్రీ యన్. రాములు:- ఈ బ్రిడ్జిల నిర్మాణం నాల్గవ ప్రణాళికలో చేరుస్తామన్నారు వాటికి ఎస్టిమేట్స్ తయారు చేయించారా ?

శ్రీ జె. వి. నరసింగరావు:— చేయించాము. 5 లక్షలు అవసరమని అన్నారు.

శ్రీ పి. సుబ్బయ్య (ఎర్రగొండిపాలెం):— నాల్గవ ప్రణాళికలో అన్నారు. ఇప్పుడు నాల్గవ ప్రణాళిక అమలులో ఉన్నది. కనుక యీ బ్రిడ్జిల నిర్మాణం తీసుకొనుటకు 6 నెలలో 8 నెలలో డేటులైను పెట్టి తీసుకొని పూర్తిచేసి మన్య ప్రాంత ప్రజలకు సౌకర్యాలు కలిగిస్తారా?

శ్రీ జె. వి. నరసింగరావు:— ఏది అవసరమో అది ముందు తీసుకొని చేస్తాము. అవసరమని అనుకుంటే వచ్చే సంవత్సరం ప్రోగ్రాములో చేరుస్తాము.

శ్రీ సి వి. కె. రావు (కాకినాడ):— ఇప్పుడు ఎన్నో బ్రిడ్జిలు కట్టుతున్నారు. తెలంగాణా ప్రజలమధ్య, ఆంధ్ర ప్రజలమధ్య ఒక బ్రిడ్జి కట్టలేరా మంత్రిగారు ?

శ్రీ జె. వి. నరసింగరావు:— అది మీరు, మేము. అందరం కలిసి చేస్తున్నాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి):— నాల్గవ ప్రణాళికలో ఏ సంవత్సరంలో ఉన్నాము? లేక యింకా రావలసియున్నదా? ఈ బ్రిడ్జిల నిర్మాణం నాల్గవ ప్రణాళికలో చేరుస్తామని చెబుతారేమిటి ?

శ్రీ జె. వి. నరసింగరావు:— ఇదివరకున్న దానిలో లేనివి యికముందు చేరుస్తామని చెప్పాను, నాలుగవ ప్రణాళిక యింకొక సంవత్సరం ఉన్నది.

శ్రీ ఎస్. వేమయ్య (సర్వేపల్లి):— అధ్యక్షా, ఇదంతా ఏజన్సీ ఏరియా కాబట్టి. ఏజన్సీ ఏరియాకు ప్రెయారిటీ ఉన్నది కాబట్టి, ఆ మొత్తం అంతా సెంట్రల్ గవర్నమెంట్ భరించే విషయంగా ఉన్నది కాబట్టి మనం ఎస్టిమేట్సు తయారుచేసి, సెంట్రల్ గవర్నమెంటుచేత త్వరగా చేయించటానికి పూనుకొంటారా ?

శ్రీ జె. వి. నరసింగరావు:— ఇది సెంట్రల్ గవర్నమెంటు భరించటంలేదు. ఇది మన స్టేటుప్లానులో వస్తుంది. ఇపుడు సభ్యులు చెప్పినారు కాబట్టి వచ్చేసంవత్సరం తీసుకొనటానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ డి. వెంకటేశం:— మంత్రిగారు అవసరం అనుకొంటే చేయిస్తామంటున్నారు. ఎవరు అనుకోవాలి ? సభ్యులు అనుకోవాలా ? ప్రభుత్వం అనుకోవాలా ?

శ్రీ జె. వి. నరసింగరావు:— ఏజన్సీ ఏరియాలో కూడ అటువంటివి ఎన్నో ఉన్నవి. దేనికి ప్రైయారిటీ ఇవ్వాలనేది నిర్ణయం తీసుకోవాలి.

శ్రీ డి. వెంకటేశం:— ఆ నిర్ణయం కోసం ప్రభుత్వం ఇంతవరకు ఏదైనా ఫోగట్టా తయారుచేసిందా ? ఫోగట్టా తయారుచేస్తే ఏ సంవత్సరం ఏది తీసుకొనటానికి నిర్ణయం చేశారు ?

శ్రీ జె. వి. నరసింగరావు:— ఫోగట్టా ప్రకారం యీ సంవత్సరం లేదు. వచ్చే సంవత్సరం లేదు. కాని సభ్యుల అభిప్రాయం అనుసారంగా వచ్చే సంవత్సరం చేయటానికి ప్రయత్నం చేస్తాను.

శ్రీ ఎ. మాధవరావు (నెల్లూరు):— ఇప్పుడు భారతసేవక్ సమాజ్‌వారికి మీరు ఎంత డబ్బు ఇచ్చారు ? వానివల్ల ఎంత ఉపయోగం వచ్చింది ? ఎంత నష్టం ఏర్పడింది?

శ్రీ జె. వి. నరసింగరావు:— ఈ వర్క్సుపైన భారతసేవక్ సమాజ్‌వారికి 55,750 రూ.లు ఇచ్చాము. దాని ఇంటరెస్టు 4,526 రూ.లు. మిగతా అన్నీకలిసి 62,235 రూ.లు వారినుండి రావాలి. వారు 56.819 రూ.ల. పని మాత్రం చేశారు.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు:— ఈ భారతసేవక్ సమాజ్‌వారు కేవలం యీ బ్రిడ్జినే కాకుండా స్టేటులో ఇతర పనులు తీసుకోవటం అసంపూర్తిగా వదలివేయటం, యీ మధ్య తిరుపతి దేవస్థానం గెస్టుహావుసువర్కు కూడ తీసుకొని మధ్యలో వదలి వేయటం జరిగింది. ఇకముందు ఇటువంటి కంట్రాక్ట్సు వారికి ఇవ్వకుండా యీ ఏఫెయిర్‌మీద ఎంక్వయిరీ చేయిస్తారా ?

శ్రీ జె. వి. నరసింగరావు:—పి.డబ్ల్యు.డి. వరకు వర్క్సుపైన 62,234 రు.లు నాగార్జునసాగర్‌కు సంబంధించిన వర్క్సుపైన 55 వేల రు.లు. వారినుండి రావలసివుంది. వీటినిగురించి ఏమి చర్యలు తీసుకోవలన్నది మేము ఆలోచిస్తున్నాము. టి. టి. డి వారికి సంబంధించి వారు యే చర్యలైనా తీసుకోవచ్చును.

శ్రీ పి. జంగారెడ్డి (పర్కాల):— భారతసేవక్ సమాజ్ ఎప్పటినుండి బాకీ ఉన్నారు ? వారు 55 వేల రు.ల పని చేశారన్నారు. స్పాటులో చేసిన పని యేదైనాఉందా? లేక బుక్‌లో 55 వేల రు.ల పని జరినట్లు ఉన్నదా ?

శ్రీ జె. వి. నరసింగరావు:— పని సక్రమంగా చేశారు. ఎస్టిమేట్సుప్రకారం మేముచూసి చెబుతున్నాము.

శ్రీ పి. జంగారెడ్డి:— బాకీ ఎప్పటినుండి ఉన్నారు ? అది రాబట్టటానికి యేమి ప్రయత్నం చేస్తున్నారు ?

శ్రీ జె. వి. నరసింగరావు:— వారికి అడ్వాన్సు ఇచ్చింది, ఏప్రియల్ 65 లో. ఆ వర్కు తీసుకొన్నారు. 67లో వారు వర్కు చేయకుండా వదలివేశారు. తర్వాత లెక్కలు చూసుకొని ఆ వర్కు పునర్ నిర్మాణానికి ప్రయత్నం చేస్తున్నాము. మిగిలిన డబ్బు వారినుండి రాబట్టడానికి ప్రయత్నం చేస్తాము.

## THALLAPALEM BRIDGE

143—

*886 (1449 U) Q.—Sri Ch. Buchi Krishnam Raju (Cheyyeru):- (Put by Sri K. Prabhakara Rao) :— Will hon. the Deputy Chief Minister be pleased to state :

(a) when the construction of Thallapalem bridge 18/5 at Narsipatnam will be completed ;

(b) whether the contract has been taken up by Bharat Sevak Samaj and was later given up ;

(c) if so, the reasons therefor and whether it has been put in abeyance after the tenders have been called ; and

(d) whether steps will be taken to complete the work of the said bridge expeditiously ?

Sri J. V. Narsinga Rao :—

(a) (b) (c) & (d) M/s. Bharat Sevak Samaj was ensrusted with the construction of Thallapalem bridge. But, it could not proceed further after executing a part of the work and abandoned it, as a result of which, the contract was terminated and re-tenders were called for. Meanwhile, some portion of the work has been carried out departmentally. The work is expected to be completed by the end of June, 1971.

Sri D. Venkatesam:— What is the estimated cost for the construction of the bridge ? When was the work entrusted to the Bharat Sevak Samaj ? Is it possible for such social orgenisations to take up contracts for such works ? Does the Government expect them to fulfil their obligations in such contract works ?

Sri J. V. Narasing Rao :— The work was estimated to cost Rs. 2.23 lakhs. In April 1965 it was entrusted to them ; they have abandoned the work in 1967 ; now we are reconstructing it. The Revised Estimate has gone up to Rs. 4.60 lakhs instead of Rs. 2.23 lakhs.

Sri M. Manick Rao (Tandur) :— Is it the practice of Government to give advances to such social organisations ? Or is it because some of the Central Ministers are interested in the Bharat Sevak Samaj the Government has given advance ? Is it the practice of the Government to give advances to similar organisations ?

Sri J. V. Narasing Rao :— It is only for the Bharat Sevak Samaj. The Government of India also have taken a decision and our Covernment also have accepted to give advances to them at 6 per cent interest ; one-third of the estimated cost is to be given as advance which will be recovered subsequently.

శ్రీ బి. రత్నసభాపతి (రాజంపేట):— ఇట్లాంటి కన్‌సెషన్స్ లేబర్ కంట్రాక్టు సొసైటీలకు కూడా ఇస్తున్నారా ? ఇస్తే ఎన్నింటికి ఇస్తున్నారు ?

శ్రీ జె. వి. నరసింగరావు:— లేబర్ కాంట్రాక్టు సొసైటీలకు కొన్ని కన్‌సెషన్స్

ఉన్నవి. ఆ వివరాలు ప్రస్తుతం నా దగ్గర లేవు. ప్రత్యేక ప్రశ్నవేస్తే ఆవివరాలు మీ ముందు పెడతాను.

శ్రీ కె. మునుస్వామి:— భారతసేవక్ సమాజ్‌కు ఇస్తున్నటువంటి కంట్రాక్టు గవర్నమెంటుకు భారతసేవక్ సమాజుకు మధ్య ఏమీ ఎగ్రిమెంటు లేకుండానే ఇస్తున్నారు. అందువల్లనే గవర్నమెంటు వారినుండి డబ్బు రికవర్ చేయలేకుండా పోతున్నది. అసలు అట్లాటి సమాజానికి ఇవ్వకుండా ఉండటానికి ప్రయత్నం చేస్తారా ?

Sri J. V. Narasinga Rao :— We alway enter into an agreement కాని యీ అనుభవము చాలు. ఇకముందు వారికి ఇవ్వతలచుకోలేదు. ఇట్లాంటి సంస్థలకు ఇవ్వటానికి మనసు ఒప్పడంలేదు.

## SCHEDULE OF RATES IN ELURU AND CUDDAPAH CIRCLES

144—

*920 (1454 D.) Q.— R. Mahnanda :— Will the hon. Minister for Panchayat Raj be pleased to state:

(a) whether it is a fact that the schedule of rates are different in Eluru and Cuddapah circles;

(b) If so, what are the reasons;

(c) Are there reports from Nellore District that the contractors are not coming forward to take up works at the present rates, which are far below the rates in the neighbouring villages of Vinukonda Taluk, Guntur District; and

(d) If so, the action taken thereon ?

The Minister for Panchayat Raj (Sri T. Ramaswamy) :—

(a) Yes Sir.

(b) The schedule of rates varies from one circle to another depending upon the local enquiries, availability of materials and availability of labour, etc.

(c) No, Sir.

(d) Does not arise.

శ్రీ ఆర్. మహానంద:— అధ్యక్షా, మంత్రిగారు సి-కి జవాబు చెబుతూ నో— అన్నారు. నేను పంపించాను. ఈ రేట్స్‌లో వ్యత్యాసం ఉందని వ్రాశాను. కడపకు, ఏలూరుకు లోకల్ కండిషన్సు బట్టి చూసినప్పటికి—ఇక్కడకు అక్కడకు చాలా వ్యత్యాసం ఉంది. ఒక మైలుదూరంలో ఉన్న వినుకొండలో ఒకరేటు యిస్తున్నారు; కుడిచేరులో ఒకరేటు యిస్తున్నారు. దానివలన వర్క్సు ఆగిపోతున్నాయి. పోయినసారి 1 లక్ష రూపాయలు ఫామిన్ గ్రాంట్ యిస్తే ఆ వర్క్ ఆగిపోయి, ఆ గ్రాంట్ లాప్స్ అయినది. కాస్టు ఆఫ్ లివింగ్ పెరిగిందికదా. అదే ఏరియాలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు వర్క్సు జరుగుతున్నప్పుడు అక్కడ యెక్కువ రేట్స్ యిస్తున్నారు. అవన్నీ దృష్టిలో పెట్టుకొని ఆ రేట్స్ మార్పించటానికి ప్రయత్నిస్తారా ?

శ్రీ టి. రామస్వామి:— పనులు ఆగినట్లు మాదగ్గర రిపోర్టు లేదు. ఈ షెడ్యూల్ ఆఫ్ రేట్స్‌వలన పనులు యెవరు టేకప్‌చేయకుండా పోవటంలేదని చెప్పినారు. సూపరింటిండింగ్ ఇంజనీరు అధ్యక్షతక్రింద ఒక కమిటీ నిర్ణయిస్తుంది. ఏ సర్కిల్‌కు ఆ సర్కిల్‌కు ఒక కమిటీ నిర్ణయిస్తుంది. ఈ వేరియస్ ఫేక్టర్సు దృష్టిలో పెట్టుకొని యివి చేస్తారు. దీనివలన డిఫికల్‌టీ లేదని మనవిచేస్తున్నాను.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు (నర్సపూర్):- ఒక సర్కిల్‌కు మరొక సర్కిల్‌కు మధ్య షెడ్యూలు ఆఫ్ రేట్స్ వేరుగా ఉంటేఉండవచ్చునుగాని—ఒకటే సర్కిల్‌లో ఒకటే వస్తువును పంచాయితీరాజ్‌లో ఒక షెడ్యూలు ఆఫ్ రేట్స్, పి. డబ్ల్యు.డి.లో అర్ అండ్ బి—కి ఒకరేటు, ఇరిగేషన్ డిపార్టుమెంటులో ఒక రేటు ఉన్నది. అట్లా కాకుండా అన్ని డిపార్టుమెంట్సుకు ఒకటే పాలసీ—మొత్తం స్టేట్‌వైడ్‌గా షెడ్యూల్ ఆఫ్ రేట్స్ సవరించే ప్రతిపాదన ఉన్నదా? ఆ షెడ్యూల్ ఆఫ్ రేట్స్ తక్కువ ఉండడం వలన కంట్రాక్టర్స్ ముందుకు రావటంలేదు. వర్క్స్ సాగాలంటే—రేట్స్ పెంచాలనే డిమాండు ఉంది. అది ఆలోచిస్తారా ?

శ్రీ టి. రామస్వామి:— ఒక డిపార్టుమెంటుకు ఇంకో డిపార్టుమెంటుకు భేదం లేదు. ఆ సర్కిల్‌లో అన్ని డిపార్టుమెంట్లు యొక్క షెడ్యూల్ ఆఫ్ రేట్స్ ఒకటే. సర్కిల్ టు సర్కిల్ వేరే ఉండవచ్చునుగాని ఆ సర్కిల్‌లో ఆ కమిటీ ఫిక్స్‌చేసినరేట్స్ అన్ని డిపార్టుమెంట్సు ఎడాప్టు చేయవలసివుంది.

శ్రీ ఎస్. వేమయ్య:— ఏవి సర్కిల్స్‌లో ఏవి రేట్సు యిపుడు ప్రివైలింగుగా ఉన్నవి? ఒకదానికి ఒకదానికి ఎంత డిఫరెన్సు ఉంది? ఇవన్నీ ఒకటే యూనిఫారంగా తీసుకురావటానికి మీరు యేమి చర్యలు తీసుకొన్నారు ?

శ్రీ టి. రామస్వామి:— తీసుకోవలసిన ఆగత్యం లేదు. ఎవైలబిలిటీ ఆఫ్ లేబర్, ఎవైలబిలిటీ ఆఫ్ మెటీరియల్, లోకల్ కండిషన్సు—ఇవన్నీ కమిటీచూసి, గత 12 మాసాలలో టెండర్స్ యెట్లా పెట్టారో అవన్నీ ఎగ్జామిన్‌చేసి రేట్సు పెడతారు. ఏమి డిఫికల్‌టీ రావటంలేదు.

శ్రీ బి. రత్నసభాపతి:— రాయలసీమ ఏరియాకు సంబంధించి యీ సంవత్సరం ఒక్కొక్క జిల్లాకు ఒక కోటి రూపాయలు డెవలప్‌మెంటు యాక్టివిటీస్‌కొరకు ఇచ్చారు. రూరల్ డెవలప్‌మెంటుకు సెంట్రల్ గవర్నమెంటు 50 లక్షలు ఇచ్చారు. మాకు వచ్చిన ఇన్‌ఫర్మేషను బట్టి జిల్లా పరిషత్‌లో జరిగిన చర్చలను బట్టి ఆ వర్క్స్ చాలామంది కంట్రాక్టర్స్ తీసుకొనటానికి వెనుకాడుతున్నారు. షెడ్యూల్ ఆఫ్ రేట్సు తక్కువ ఉండటమే కారణం. రాయలసీమ డెవలప్‌మెంటు బోర్డు యిచ్చిన డబ్బు ఖర్చుపెట్టాలంటే—31 మార్చికి పూర్తిచేయాలి. లేకపోతే లాప్స్ అయ్యే అమౌంట్ అది. ఆ డబ్బు ఖర్చుపెట్టి—ఆ డెవలప్‌మెంట్ కావాలంటే యీ షెడ్యూల్ ఆఫ్ రేట్స్‌లో మార్పుకావాలని కలెక్టరు కూడ గవర్నమెంటుకు రిపోర్టు చేశారు. మాకు జిల్లా పరిషత్‌లో తెలియజేశారు. ఈ డబ్బు ఖర్చుపెట్టటానికి, ఆ డెవలప్‌మెంటు కొనసాగటానికి—ఆ దృష్ట్యా అయినా గవర్నమెంటువారు యీ షెడ్యూల్ ఆఫ్ రేట్స్ రెట్రాస్పెక్టివ్‌గా ఉండటానికి చాలా త్వరలో మార్పుచేస్తారా ?

శ్రీ టి. రామస్వామి:— ఇంజనీర్స్ కమిటి కూడ కూర్చున్నారు. మార్చవలసిన అగత్యం లేదని వారు డిసైడ్ చేసినారు. గవర్నమెంటు కూడ అదే డెసిషన్‌కు వచ్చినారు. తేడా ఉంటే గిట్టకపోతే కొంచెం ఎక్సెస్ పెట్టుకుంటారు.

శ్రీ బి. రత్నసభాపతి:— డివిజనల్ యింజనీర్సుకు యెవరికి అధికారం లేదు. అందువల్లనే వర్క్సు స్టాప్ అయిపోయినాయి. కంట్రాక్టర్సు తీసుకోకుండా వర్క్సు అట్లనే ఉండిపోయినాయి. రాయలసీమ డిస్ట్రిక్ట్సుకు అలాట్ చేసిన డబ్బులో యేమాత్రం కంట్రాక్టర్స్‌కు యిచ్చినారు. ఎన్ని వర్క్సు కంట్రాక్టుకు యిచ్చారు. కంట్రాక్టుకు యివ్వకుండా పోయినట్లయితే యే కారణాలవలన యివ్వలేదు? షెడ్యూల్ రేట్సు తక్కువగా ఉండడంవలననే అనే రిపోర్టు యేమయినా కలెక్టర్సుదగ్గరనుంచి తెప్పించి ఆలోచన చేయ దానికి ప్రభుత్వం చేస్తారా ?

శ్రీ టి. రామస్వామి:— అవన్నీ తెప్పించినారు. చీఫ్ యింజనీర్సు యివన్నీ ఎగ్జామిన్ చేసిన తరువాతనే 1-4-69 రేట్స్ మళ్ళీ కంటిన్యూ అవాలని కూడా డెసిషన్ తీసుకోవడం జరిగింది. The rates are too low. The contractors can quote higher rates, but over and above 5% of the estimated rates, again it has to go to the Government for approval, and by the time the approval of the Government is received, the time would have lapsed.

శ్రీ బి. రత్నసభాపతి:— వారిదగ్గర ఉండేది లేటెస్టు రిపోర్టు కాదేమోనని అనుమానం వస్తున్నది. మొన్ననే వచ్చినాము మేము.

శ్రీ టి. రామస్వామి:— 5 పర్సెంట్‌వరకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుకు అధికారం ఉంది. ఎక్కువ అయితే హైయ్యర్ అథారిటీస్‌కు పంపాలి. వారు మాకు తెలియపరచినది యేమంటే—యేమి పెద్ద యిబ్బందిలేదు. లాస్టు యియర్ యేమి ఆ యిబ్బంది కలుగలేదు. కలిగినప్పుడు చూద్దాము. But the departments themselves should have recommended.

శ్రీ బి. రత్నసభాపతి:— నెక్స్టు యియర్ అంటున్నారు. ఈ యివర్ ఒక్కొక్క జిల్లాకు 50 లక్షలు గవర్నమెంటు ఆఫ్ ఇండియావారు యిచ్చినవాటిలో దాదాపు 20, 25 లక్షల రూపాయల వర్క్సు ఈరోజు కంట్రాక్ట్సు యివ్వడానికి వీలులేనటువంటి పరిస్థితిలో యున్నది. దానికి కారణం షెడ్యూల్ రేట్సు చాల తక్కువగా ఉండడమే. కలెక్టరుగారు జిల్లా పరిషత్ మీటింగులో మాకు చెప్పారు. మీ దగ్గరకు ఆ లేటెస్టు రిపోర్టు వచ్చినదా అని మాకు అనుమానం వస్తున్నది. కనుక తమరు మళ్ళీ కలెక్టర్సుకు వ్రాసి యెంత వర్క్సు కంట్రాక్ట్సు లేకుండా నిలిచిపోయినాయో తెలియజేయాలి.

మిస్టర్ స్పీకరు:— రెండు కోట్లో మూడు కోట్లో మార్చి 3వ తారీఖులోగా ఖర్చు పెట్టవలసి యున్నది. ఇంతవరకు టెండర్సు పిలిచి డిస్‌పోజ్ ఆఫ్ చేయలేదు. When are they to call for the tenders and spend this money? Otherwise the whole amount will lapse.

శ్రీ టి. రామస్వామి:— ఇదంతా 6-5-1970న ఎగ్జామినేషన్ చేసినారు. మళ్ళీ

ఎగ్జామిన్ చేయమని వ్రాస్తాము, చీఫ్ ఇంజనీర్సు అందరు కూర్చొని యెగ్జామిన్ చేయమని చెపుతాము.

శ్రీ ఎం. మానిక్‌రావు:— పి. డబ్ల్యు. డి. రేట్సు వేరు, ఇరిగేషన్, సెంట్రల్ పి. డబ్ల్యు. జి. రేట్సు వేరు. పి. డబ్ల్యు. డి. రెగ్యులర్ డిపార్టుమెంటు చేసేవి 10 సంవత్సరాలు ఉంటున్నాయి. పంచాయితీరాజ్ చేసినవి మూడు సంవత్సరాలు ఉంటున్నాయి. రేట్సు కాంపిటిషన్ వల్ల, స్టాండర్డు ఆఫ్ వర్కు మంచిగా అవడంలేదు. They are spending lakhs and crores of rupees. The standard of work is going worse. ఫారెస్టు ఏరియా అయిఉండి, లోకల్ మెటీరియల్ ఉంటే—if the local material is available in that area, the rate has to be cheap. That is the main thing.

శ్రీ టి. రామస్వామి:— డిఫికల్టీస్ ఉంటే కన్‌సిడర్ చేస్తాము. ఇప్పటివరకు మాధగ్గర డిఫికల్టీస్ యేమీ రాలేదని మనవిచేశాను.

శ్రీ ఎస్, పి. నాగిరెడ్డి (మైదుకూరు):— షెడ్యూల్ ఆఫ్ రేట్ చాల తక్కువ ఉన్నట్లు తెలుస్తున్నది. మా జిల్లాలో కూడ మూడునాలుగు తూరులు టెండర్స్ పిలిచినా కూడ కంట్రాక్టర్స్ రావడంలేదు. మైనర్ ఇరిగేషన్, పి.డబ్ల్యు.డి., హైవేస్‌లో కూడ యీ ప్రాబ్లెమ్ ఉన్నది. 20, 30 పర్సంట్ యెక్కువ పెట్టుకోండి. మేము గవర్నమెంటుకు రికమెండ్ చేస్తాము అని చెప్పి అక్కడనుంచి రికమెండ్‌చేస్తే 6 నెలలు సంవత్సరానికీ కూడ అప్రూవ్‌చేసి పంపించేది లేదు. మైమారు ప్రభుత్వంలో ఉండే రేట్సుకు, మన ఆంధ్రప్రదేశ్‌లో ఉండే రేట్సుకు 50% తేడా ఉండినది. వీలయినంతవరకు షెడ్యూల్ ఆఫ్ రేట్సు యెక్కించకపోతే వర్క్సు అంతా నిలిచిపోతాయి. డబ్బు అంత లాప్స్ అయిపోయింది. చాల ఆందోళనగా ఉన్నది యీ విషయం.

శ్రీ టి. రామస్వామి:— అది అర్జంటుగా కన్‌సిడర్ చేస్తున్నామని చెప్పాము. ఒక చోటికి ఒక చోటికి రేట్సు తేడా ఉంటాయి. రెండేసి జిల్లాలకు ఒక రేటు ఫిక్స్ చేసినప్పుడు తేడాలు ఉంటాయని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. సుబ్బయ్య:— మంత్రిగారికి ఎంత చెప్పినా ఆలోచన వచ్చినట్లు లేదు. ఈ రేట్సు యివ్వకపోతే పనులు జరుగవు. ఇది ప్రజలకు ఉపయోగమైనటువంటి వ్యవహారము. కాబట్టి దానిని ఆలోచన చేసి రేట్సు సవరిస్తామని మంత్రిగారు చెప్పరే? అది చేయకపోతే యిచ్చినటువంటి డబ్బు నిరుపయోగంగా ఉండిపోతుంది. వెంటనే మంత్రిగారు ఆలోచన చేసి రేట్సు పెంచే విషయం చూస్తారా ?

శ్రీ టి. రామస్వామి:— నేను తిరిగి ఆలోచన చేస్తానని మనవి చేస్తున్నాను. రేట్సు పెంచడం, తగ్గించడం గురించి ఏమి చెప్పలేనని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. ఘుమ్మస్వామి:— ఇలాంటి తర్జనభర్జనలతో ముహూర్తకాలం అయిపోతుంది. లాప్సింగ్ షేట్ మార్చి అనకుండా డెవలప్‌మెంటు వర్క్సుకు అలాట్ చేసిన డబ్బు రెండు సంవత్సరాలకు అయినా లైఫ్ ఉండేటట్లు రికమెండు చేస్తారా ?

శ్రీ టి. రామస్వామి:— లాప్స్ కాకుండా చూడాలి. మనమందరము కూడ ప్రయత్నం చేయాలి. ఇంజనీర్సు కూడ చూడాలి.

శ్రీ కె. ప్రభాకరరావు:— రాయలసీమకు సంబంధించిన మెంబర్సు అందరు సరియైన షెడ్యూలు ఆఫ్ రేట్సు లేనికారణం చేత పని జరగదు. మీరు రెండు కోట్లు యిచ్చినా, నాలుగు కోట్లు యిచ్చినా లాభం లేదు అంటున్నారు. వారు పట్టు పట్టుకు కూర్చున్నారు. అంటే ప్రభుత్వం పేపర్ పబ్లిసిటి కోసం రెండు కోట్లు యిచ్చాము. నాలుగు కోట్లు యిచ్చాము అని చెప్పడమేనా? దానిని ఖర్చు పెట్టడానికి సరైనటువంటి మార్గాలు చూస్తారా ?

శ్రీ టి. రామస్వామి:— ఖర్చుపెట్టడానికి మార్గాలు తప్పకుండా చూస్తాము. అవసరం అయితే షెడ్యూలు ఆఫ్ రేట్సు కూడ మార్చడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ ఎస్. రాములు:— రైల్వేవారి షెడ్యూలు రేట్సుకు, మన గవర్నమెంటు షెడ్యూలు రేట్సుకు చాల తేడా యున్నది. అందుగురించి అక్కడ పనులు జరిగే అవకాశాలు లేవు. కాబట్టి రైల్వేవారి షెడ్యూలు రేట్సుతో సరిసమానంగా ఎన్‌హాన్స్ చేయడానికి అలోచిస్తారా ?

శ్రీ టి. రామస్వామి:— రైల్వే రేట్సు నాకు తెలియదు. మన గవర్నమెంటులో మాత్రం అన్ని డిపార్టుమెంట్సుకు ఫిక్సెడు రేట్సు ఉంటాయి ఒక సర్కిల్‌లో.

శ్రీ రహంతుల్లాసాహెబ్:— షెడ్యూలురేట్సు ప్రిపేర్ చేస్తున్నారు. కూలి మేల్సుకు ఎంత యిస్తున్నారు, ఫిమేల్సుకు ఎంత యిస్తూన్నారు ?

శ్రీ టి. రామస్వామి:— మాన్ కూలి రు. 2-25 పై. ఫిమేల్ కూలి రు. 1-75 పైసలు కడప సర్కిల్‌లో.

శ్రీ ఆర్. మహానంద:— కలెక్టర్సు కూడ వ్రాస్తున్నారు. రేట్సు పెంచకపోతే కూలీలకు గిట్టుబాటు కాదు. పనులు జరుగవు. 5 పర్సెంటు, 10 పర్సెంటు పెంచుతాము అన్నారు. అది ఫేవరిటిజం క్రిందకి వస్తుంది. కంట్రాక్టరు బాగుపడతాడు గాని పని జరగదు అందువల్ల రేట్సు పెంచే విషయం ఆలోచిస్తారా ?

శ్రీ టి. రామస్వామి:— మనవి చేశాను. ఈ విషయం కూడ దృష్టిలో పెట్టుకొని ఆలోచించమని చీఫ్ యింజనీరుకు వ్రాస్తాము,

శ్రీ వి. సి. కేశవరావు:— రేట్సు ఎట్లా యున్నప్పటికి పనులు లోకల్ కాంట్రక్టర్సు యింప్లాయన్స్ వల్లనే జరుగుతాయనే వదంతి యున్నది. లోకల్ కంట్రాక్టర్సు యింప్లాయన్స్ ఉంటే రేట్సు యింజనీర్సు పెంచడం, లేకపోతే వారికి కావలసిన ఎం. యల్. ఎ. లు గాని మంత్రులుగాని రేట్సు పెంచమని అడగడం జరుగుతున్నది. అది ప్రభుత్వ దృష్టికి వచ్చినదా ?

శ్రీ టి. రామస్వామి:— అది మా దృష్టికి రాలేదు. అదీ గాక ఏన్నో డిపార్ట్‌మెంట్సు తాలూకు యింజనీర్సు కూర్చొని ఈ రేట్సు ఫిక్స్ చేస్తారు. అందుచేత అది కాదని మనవి చేస్తున్నాను.

శ్రీ సి. జంగారెడ్డి:— రేట్సు తక్కువలేవు అంటున్నారు. రేట్సు తక్కువ తేని పరిస్థితిలో డబ్బు లాప్సుకాని పరిస్థితిలో ప్రభుత్వం తీసుకొని ఆ పనిని చేపడుతుందా?

శ్రీ టి. రామస్వామి:— ఇప్పటికి ఏమి లాప్స్ అవలేదు. వారు చెప్పినటువంటి విషయం కూడ దృష్టిలో పెట్టుకుంటామని మనవి చేస్తున్నాము.

Sri G. Siviah (Puttur) :— We are at the fag end of 1970 and we have got hardly two months more to complete all the works. Contractors are refusing to come forward, for their own reasons, which are known to everyone of us. Will the Government take the responsibility to spend the entire amount on the works by the end of the financial year in Rayalaseema area, Sir ?

శ్రీ టి. రామస్వామి:— తప్పకుండా ఖర్చుపెట్టడానికి ప్రయత్నం చేస్తాము.

Mr. Speaker :— He wants an assurance.

శ్రీ టి. రామస్వామి:— అక్కడ వర్క్స్ గురించి నేను యేమి ఎస్యూరెన్స్ యిస్తాను.

Sri G. Siviah :— Some funds are granted to develop the under-developed areas or backward areas. We got them with great difficulty. Will the Government spend that amount at least by the end of the year or will he persist in not spending the amount and making it lapse or some how save Government funds ?

Sri T. Ramaswamy :— We will do our best to spend the amount.

శ్రీ జి. రాజారాం(బాల్కొండ):— షెడ్యూల్ రేట్సు ఫిక్స్ చేయడంయొక్క ఉద్దేశ్యం—కంట్రాక్టర్సులో కాంపిటీషన్ ఉండకూడదు. ఎవరూ ముందుకు రాకూడదు. అవి ఎట్రాక్టివ్‌గా ఉండకూడదనే ఉద్దేశ్యం. చివరకు ఎవరూ రాకుండా తన యిష్టంవచ్చిన మనిషిని నెగోషియేటెడ్ రేట్స్ యిచ్చి పనిచేయించడానికేనా యీ రేట్స్ ?

శ్రీ టి. రామస్వామి:- అటువంటి పరిస్థితి యిప్పటికి రాలేదని మనవిచేస్తున్నాను. లాస్టు యియర్ పనులన్నీ చేసినారు. లాస్టు యియర్ అప్లయి చేసేటటువంటి విషయాలు యివన్నీ చూసుకొనే రేట్స్ ఫిక్స్‌చేస్తున్నారు. ఇప్పుడు తమరు చెప్పినటువంటి స్పెషల్ కండిషన్సు డబ్బు వారికి యివ్వడంవలన యిది రాలేదేమో చూడమని చీఫ్ యింజనీరుకు యిన్‌స్ట్రక్షన్స్ యిస్తాము.

శ్రీ జి. రాజారాం:— నూటికి 70, గవర్నమెంటు వర్క్స్ పంచాయితీరాజ్ క్రింద జరుగుతున్నవి. ఇవన్ని నెగోషియేటెడ్ బేసిస్‌పైనే జరుగుతున్నవి. మంత్రి గారికి యీ విషయం తెలుసా ?

శ్రీ తోట రామస్వామి:— ఏ డిస్ట్రిక్టులో ఆ విధంగా జరుగుతున్నదో నాకు తెలియదు.

## CAUSEWAY OVER MUNERU RIVER AT NANDIGAMA

145—

*46 (1856) Q.— Sarvasri A. Suryanarayana Rao, (Nandigama) and R. Buchi Rama seshayya Sresty (Jaggayyapet) :— Will the hon- Minister for Panchayati Raj be pleased to state :

(a) whether estimate has been prepared for the construction, of a cuaseway over Muneru river at Nandigama in Nandigama Taluk Krishna Dist ;

(b) if so, the estimated amount therefor ; and

(c) when the work will be taken up ?

Sri T. Ramaswamy :—

(a) No, Sir.

(b) Does not arise.

(c) Does not arise.

శ్రీ ఆర్. బుచ్చిరామశేషయ్య శ్రేష్ఠి:— ఈ మునేరు - వైరా నదుల మధ్య దాదాపు 30 వేల జనాభా గలిగిన 30 గ్రామాలవరకూ వున్నాయి. ఆ ప్రాంతం అంతా తక్కిన ప్రపంచంతో సంబంధంలేక ఆ ప్రజానీకమంతా కుమిలి పోతున్నారు. చాలా యిబ్బందులు పడుతున్నారు. తాలూకా కేంద్రానికి వెళ్ళడానికి, పంటను మార్కెటుకు తీసుకురావడానికి రోడ్డులేదు, వైద్యశాలలు లేవు, హైస్కూల్సు లేవు, టెలిఫోన్సు లేవు. ప్రమాదవశాత్తూ అగ్ని ప్రమాదమే గనుక సంభవించినట్లయితే ఆ ప్రమాదాన్ని నివారించడానికి అగ్నిమాపకదళాలు కూడా లేవు. ఇటువంటివి నివారించడానికి, పంచాయితీ సమితి నుంచి ప్రభుత్వానికి నివేదించడం జరిగింది. ఆ నివేదికపై ఏమి చర్య తీసుకున్నారు ?

శ్రీ టి. రామస్వామి:— ఇది జిల్లా పరిషత్తుల క్రింద వుంది. దానిపై రోడ్ డామ్ కట్టాలి. 40 లక్షల రూపాయలకు రఫ్ ఎస్టిమేషన్ వేశారు. అది 35 కావచ్చు, 40 కావచ్చు. 45 లక్షలు కావచ్చు. ఇది జిల్లా పరిషత్తు చేయాలంటే కష్టం. ఎప్పుడయినా మనవద్ద ఫండ్సువుంటే గవర్నమెంటే చేయడానికి ప్రయత్నించాలి. ప్రస్తుతం సాధ్యం కాదని మనవిజేస్తున్నాను.

శ్రీ ఆర్. బుచ్చిరామశేషయ్య శ్రేష్ఠి:— తిరిగి ప్రయత్నం చేయడానికి ఆలోచిస్తారా ?

శ్రీ టి. రామస్వామి:— ప్రయత్నం చేస్తాం. ప్రయత్నానికి లోటువుండదు.

## GRANTS TO THE REGIONAL ENGINEERING COLLEGE, WARANGAL

146—

*589 (947) Q.— Sri Vavilala Gopalakrishnayya :— Will the hon. Minister for Education be pleased to state :

. (a) the amounts so far givion this year to the Regional Engineering College, Warangal, by the State Government, U.G.G. and UNESCO ;

(b) the purpose for which the amounts were given and the amount spent so far ;

(c) what are the other facilities the State Government are providing ; and

(d) who are the members of the Governing Body and when the Minister for Education was made the Chairman of the Governing Body ?

The minister for Information deputised the minister for Educa-tion and answered question.

Sri A. Vasudeva Rao :—

(a) & (b) A statement showing the details of the grants given by State Government, Central Government U.G.C. and UNSECO to the Regional Engineering College, Warangal up to the end of March, 1970 and the purpose for which the grants were released is placed on the table of the House. The State Government have also incurred an expenditure of Rs. 3,60,000/- during 1969 in connection with the payment of enhanced compensation ordered by the Court towards the cost of land acquired by the State Government for the College.

(c) According to the agreement entered into by the State Goʌernment with the Government of India at the time of starting the Regional Engineering College, Warangal, it is the responsibility of the State Government to provide about 250 acres of land for the College and also to meet the development charges thereon and 50% of the expenditure on the vehicles. The land has already been acquired and given possession of to the college and a major portion of the expenditure on vehicles and land development charges have already been met.

(d) A list of the members of the Board of Governors of the College is placed on the Table of the House. Sri P. V. G. Raju, former Education Minister, served as Chairman of the Board of Governers from 25-3-64 to 15-7-64.

III. UNESCO AID PROGRAMME :

The Teacher Training Project was started at this college in 1964-65 under the UNESCO Aid Programme. As per this programme the UNESCO was to give financial assistance in kind i.e., equipment for laboratories in providing services of Foreign Experts and giving training facilities to members of staff of college at higher technical institutions abroad, the details of which are mentioned below :

| Sl. No. | Item | Cost of equipment to be released | Equipment released upto 31-3-1970 | Equipment to be released |
|---|---|---|---|---|
| 1. | Equipment (cost in U.S. Dollars) | $ 5,35,000 | $ 4,44,162 | $ 90,838 |
| 2. | UNESCO Experts | 24 Foreign Experts were deputed to the college so far, during different periods. The salaries etc. of the Experts were paid by the UNESCO direct to them. | | |
| 3. | UNESCO Fellowship | So far (11) employees of the college were sent for higher studies abroad under this scheme. (10) for U.K. and one for U.S.A. The members of staff who are in U. K. are paid a fellowship of £ 90 per month and in U.S.A. $ 300 per month. | | |

IV. UNIVERSITY GRANTS COMMISSION :

| | Amount released upto 1969-'70 | Expenditure incurred upto 1969-'70 | Balance as on 1-4-1970 |
|---|---|---|---|
| 1. **Shooting** range for N.C.C. **Students** | 2,400 | 2,400 | — |

## STATEMENT II PLACED ON THE TABLE OF THE ASSEMBLY

(Vide Answer to item (d) of L.A.Q. No. 947 (Satarred) [*146] by Sri Vavilala Gopalakrishnayya, M.L.A.)

(Names and other particulars of members of the Board of Governors of Regional Engineering College Warangal).

| | | | |
|---|---|---|---|
| 1. | Dr. D. S. Reddy, Former Vice-Chancellor Osmania University House No. 2-2-18/49 Near Engineering College, Osmania University Campus Hyderabad-7. | Chairman | Nominaated jointly by Central and Andhra Pradesh State Govts. |
| 2. | Sri Mir Sajjad Ali, H.C.S. Joint Secretary, Finance Department, Govt. of Andhra Pradesh, Hyderabad. | Member | Representative of A. P. State Govt., Finance Deparment. |
| 3. | Sri T. R. Doss Director of Technical Education, Andhra Pradesh, Hyderabad. | Member | Representative of A. P. State Govt. Technical Education Department. |
| 4. | Sri M. S. Srinivasan, Asst. Education Adviser(T) Govt. of India, "Shastri Bhavan" Southern Regional Office 35, Maddows Road, Nungambakam, Madras-6. | Member | Representative of Central Government. |
| 5. | Sri B. V. Baliga, 250, Upper Palace Orchards, Sadasivanagar, Bangalore. | Member | Representative of AICTE |
| 6. | Prof. R. G. Narayana Murthi. Head & Professor of Mechanical Engineering, Indian Institute of Technology, Madras-36. | Member | Representative of AICTE |

| | | | |
|---|---|---|---|
| 7. | Prof. K. K. Nair, Professor of Telecommunication Engineering College of Engineering, Osmania University Hyderabad–7. | Member | Representative of Osmania University. |
| 8. | Sri Bakar Ali Mirza, M.P. No. 2, Rajendraprasad Road, New-Delhi. | Member | Non-Official Representative of Andhra Pradesh State. |
| 9. | Dr. V. V. Teggimani, Chairman, K. L. E. Society, Hubli (Mysore State) | Member | Non-Official Representative of Mysore State |
| 10. | Sri B. V. D. Menon Managing Director, Alluminium Industries Ltd. Bhakthi Vilas, P. O. Kalamasseri, via. Alwaye (Kerala) | Member | Non-Official Representative of Kerala State. |
| 11. | Sri V. P. Appadurai, Former Chairman, Madras State Electricity Board, C/o South India Viscose Ltd., "Shanmuga Manram" Race Course, Coimbatore–18. | Member | Non-Official Representative of Tamilnadu State. |
| 12. | Group Captain M. J. Kirpalani, Principal, Regional Engineering College, Warangal–4. | Member/ Secretary. | Principal. |

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— చివరిదానికి కూడా సమాధానం చెప్పండి.

శ్రీ ఎ. వాసుదేవరావు:- ఈ బోర్డు ఆఫ్ గవర్నర్సు యొక్క టెర్మ్ 27-9-70లో ఎక్స్పైర్ అయిపోయింది. ఇప్పుడు కొత్త బాడీని ఏర్పాటు చేయబోతున్నారు. బహుశా త్వరలోనే గవర్నమెంటు ఆర్డర్సు యిష్యూ చేస్తుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:- దీంట్లో రెండు ప్రశ్నలు వున్నాయి. మంత్రి గారు ప్రెసిడెంటుగా లేనందువల్ల స్టేటు గవర్నమెంటు నుండి వచ్చే ఇమిడియేట్ హెల్ప్ రాకుండా పోతున్నదని అక్కడ వారు ఫీల్ అవుతున్నారు. అడ్మినిస్ట్రేటివ్‌గా కూడా ఫీల్ కావడం జరుగుతున్నది. ఇదివరకు వైస్‌చాన్సిలర్ వుండేవారు. ఇప్పుడు వారు లేరు. అంతేగాక, వారు ప్రామిస్ చేసిన మొత్తానికి రిలీజు చేసిన మొత్తానికి చాలా తేడా

వున్నది. అది ఏంతవుంది? ఎందువలన ఆ తేడా వచ్చింది? అలాగే 250 ఎకరాలు కూడా యిచ్చారా ?

శ్రీ ఎ. వాసుదేవరావు:— 250 ఎకరాలు యివ్వడం జరిగింది.

డాక్టర్ టి. యస్. మూర్తి (వరంగల్):— దీనిలో సెంట్రల్ గవర్నమెంటు యిచ్చే దానిలో ప్రామిస్‌కు పర్‌ఫార్మెన్స్‌కు చాలా తేడావుంది. నాన్ రికరింగు 53 లక్షలు యిస్తామన్నారు. రిలీజుచేసినది 49 లక్షలలో, ఎంతో, ముఖ్యంగా, పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సుకు సంబంధించి, ఎక్విప్‌మెంట్ లేదు. 16 లక్షలు అని చెప్ప 80 వేలు యిచ్చారు. ఎక్విప్‌మెంటు లేకపోతే అవి ఎట్లా నడుస్తాయి ? 16 లక్షలకు 80 వేలు యిస్తే నడిచేది ఎట్లా ? యునెస్కో‌నుంచి వారికి ఎక్విప్‌మెంటు వచ్చింది, అది పెట్టుకోటానికి స్థలంలేదు. బిల్డింగు గ్రాంటు ఆరు లక్షలు, ఎనిమిది లక్షలు యిస్తామని ఆశచూపుతున్నారే తప్ప ఏమీ జరగడంలేదు, అందువలన కేంద్ర-ప్రభుత్వంపై యీ విషయంలో గట్టి వత్తిడి తీసుకు రావడానికి ఏమి ప్రయత్నం చేస్తున్నారు ?

శ్రీ ఎ. వాసుదేవరావు:— సెంట్రల్ గవర్నమెంటుకి గట్టిగా వ్రాయడం, వారిని అడగడం జరుగుతున్నది. స్టేటు గవర్నమెంటు సాధ్యమైనంత గట్టిగానే ప్రయత్నించడం జరుగుతున్నది.

డాక్టర్ టి. యస్. మూర్తి:— ప్రయత్నిస్తున్నాం అని చెప్పడం కాకుండా, పర్సనల్‌గా అక్కడకు వెళ్లి యీ పని చేయించడానికి ఆలోచిస్తారా ?

శ్రీ ఎ. వాసుదేవరావు:- ఈ సూచన గట్టిగా కన్సిడర్ చేయబడినది. కన్‌సర్నిడ్ మినిస్టరుగారికి తెలియచేస్తాను.

## GRANTS GIVEN TO DEAF STUDENTS AT MALAKPET

147—

*591 (1038) Q.— Sarvasri N. Raghava Reddy (Nakrekal) and B. Narasimha Reddy (Kollapur) :— Will the hon. Minister for Education be pleased to state :

(a) the number of students in the school for the Deaf at Malakpet in Hyderabad ;

(b) the reason why grants have been given to only 70 students this year so far, whereas there are 110 students in the hostel under the said institution ;

(c) the reason why adequate teaching staff has not been appointed in the said institution ;

(d) the number of trained and untrained in the existing staff;

(e) whether steps will be taken to appoint all the trained staff required for the teaching purpose ; and

(f) whether steps will also be taken to increase the number of seats in the said institution ;

Sri A. Vasudeva Rao :—

(a) 201.

(b) The number of Boarders in the Hostel is 97 and the amount required for boarding charges for them has been alloted in the Budget for 1969–70.

(c) Due to the difficult financial position of the Government the proposal for additional staff to this institution is not considered for the present.

(d) Trained–5.
Untrained–4.

(e) Yes, Sir. Subject to availability of funds.

(f) This will be considered depending on the accommodation available.

శ్రీ బి. నరసింహారెడ్డి:- 110 మంది స్టూడెంట్సు వుంటే 70 మందికి మాత్రమే గ్రాంటు యిస్తున్నారు. దానికి కారణమేమిటి ?

శ్రీ ఎ. వాసుదేవరావు:— ఇప్పుడు యీ స్కూలును చాలా ఇంప్రూవ్ చేయవలసిన అవసరమున్నది. అందులో భేదాభిప్రాయ మేమీలేదు. ప్రభుత్వంయొక్క ఆర్థిక పరిస్థితి ఏమాత్రం పర్మిట్ చేసినా తగిన చర్యలు వెంటనే తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— అన్ని హాస్టెల్సులోనూ 30 రూపాయిల చొప్పున యిస్తుంటే వీరు చెవిటివారు, గ్రుడ్డివారనా 20 రూపాయిలే యిస్తున్నారు. ఎందువలన యిక్కడ 20 రూ.లు యిస్తున్నారు ? రెండవది. వీరు చెవిటివారు. గ్రుడ్డివారు కావడంవలన. కనబడదు, వినబడదు, కాబట్టి, అందులోనుండి కూడా కాజేసేవారు ఎక్కువగా వుంటారు. ఆ పరిస్థితిని బాగుచేసి, ఆ గ్రాంటును ఎక్కువ చేయడానికి వెంటనే ప్రయత్నిస్తారా ?

శ్రీ ఎ. వాసుదేవరావు:— ఈ సమాచారం కన్సర్న్డ్ మినిస్టరు గారికి అందజేస్తాను. ఈ విషయం ఆలోచించడం జరుగుతుంది.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు (నర్సాపూర్):—20 మంది విద్యార్థులు అన్నారు. దరఖాస్తు చేసినవారే ఇరవై మందా, లేక యింకా ఎక్కువ దరఖాస్తులు వస్తే త్రోసివేశారా?

శ్రీ ఎ. వాసుదేవరావు:— ఇప్పుడు యీ స్కూలులో చదివేవారు 201 మంది. ఇందులో 90 మంది రెసిడెన్షియల్ స్కాలర్స్ ఉన్నారు.

శ్రీ బి. నరసింహరెడ్డి:— ఇక్కడ, హాస్టెల్‌లో 101 మంది వుంటే, 70 మందికే గ్రాంటు యిస్తున్నారేమిటని అడిగితే దానికి స్పష్టంగా సమాధానం రాలేదు.

శ్రీ ఎ. వాసుదేవరావు:— 70 మందికే యివ్వడం జరిగింది. ఉన్న పొజిషన్ అది. ఇవ్వలేకపోతే, డబ్బు లేకపోవడమే అందుకు కారణమవుతుంది.

శ్రీ పి.వి.కె. రావు:— ఇది డెఫ్ అండ్ డంబ్ స్కూలా? లేక డెఫ్ స్కూలా?

అలాగే, యీ స్కూలులో గ్రాడ్యుయేట్ అయిన మన మంత్రులు ఎంతమందో చెప్ప గలరా ?

(నొ ఆన్సర్)

శ్రీ వి. సి. కేశవరావు:— ఈ స్కూలులో ఏమైనా చేతి వృత్తులు నేర్పు తున్నారా? నేర్పుతుంటే అవి ఏమిటి ?

శ్రీ ఎ. వాసుదేవరావు:- వానికి సంబంధించిన నావద్ద ప్రస్తుతం ఇన్‌ఫర్మేషన్ లేదు.

శ్రీ కె. మునుస్వామి:— ఈ డెఫ్ అండ్ డంబ్ స్కూలో ఉత్తీర్ణులైనవారు, ఉద్యోగార్హత గలిగినవారు చాలా మంది వున్నారు. వారికి ఉద్యోగాలు దొరకక యం.ఎల్. ఎస్. క్వార్టర్సుచుట్టూ తిరుగుతున్నారు. డైరెక్టరు మినిస్టరు రెకమెండు చేసినా, అక్కడ డి. ఇ. ఒస్. అండ్ అదర్సు ఒప్పుకోవడం లేదు. అందువలన వీరికి ప్రిఫరెన్స్ యివ్వ వలసినదిగా ఇన్‌స్ట్రక్షన్స్ యిస్తారా ?

శ్రీ ఎ. వాసుదేవరావు:— ప్రత్యేక ప్రశ్న వేయండి.

శ్రీ యస్. వేమయ్య:— ఈ ఇన్‌స్టిట్యూషన్‌లో ఒక్కొక్క బోర్డరుకు ఏ రేటు ప్రకారంగా యివ్వడము జరుగుతున్నది. ప్రక్కనే వున్న సోషల్ వెల్‌ఫేర్ ఇన్‌స్టి ట్యూషన్‌కు, ఈ ఇన్‌స్టిట్యూషన్‌లో యిచ్చేదానికి డిఫరెన్స్ వుందా? ఉంటే, యెంత? ఈ గ్రాంటు యివ్వడం కూడా, కంట్రాక్టర్సుకు యివ్వడం, టెండర్సును కాల్‌ఫర్ చేయడం, యీ విధానంవలన విద్యార్థులకు నష్టంగదా ; కాంట్రాక్టర్సుకు యిచ్చే విధానానికి స్వస్తి చెప్పడానికి ప్రయత్నిస్తారా ?

శ్రీ ఎ. వాసుదేవరావు:— ఇక్కడ సమాచారం లేదు. కాని వారి అభిప్రాయాలు దీనికి సంబంధించిన మంత్రిగారికి తెలియజేస్తాను.

శ్రీ ఎం. వీరరాఘవరావు (ప్రత్తిపాడు):-ఈ స్కూలులో చదువుకొనే 110 మంది విద్యార్థులలోనూ 70 మందికే గ్రాంటు యిచ్చామంటున్నారు. మిగత విద్యార్థులగతి ఏమిటి ?

శ్రీ ఎ. వాసుదేవరావు:— వారు వారి వసతులు యేర్పాటుచేసుకొని చదువు కుంటారు. రెసిడెన్షియల్ స్టూడెంట్సు 97 మంది వున్నారు. అందులో 70 మందికి స్కాలర్‌షిప్ యివ్వడం జరుగులోంది.

## SUPPLY OF MILK ON SUBSIDY BASIS

148—

*680 (2017) Q.— Sri R. Mahananda :— Will the hon. Msnister for Agriculture be pleased to state :

(a) whether there is any proposal with the Government to supply milk on subsidy basis to the people of low income group in he existing milk supply centres in the State ;

(b) whether it is intreduced to children in some of the slum areas in Municipalities ; and

(c) if so, what are those arhas in which the scheme was introduced and the rate at which it is sold per litre to them ?

The Minister for Agriculture (Sri K. Venkata Ratnam) :—

(a), (b) & (c) :— Double toned milk is being sold at a subsidised rate of 65 Paise per litre at present in selected areas of Hyderabad and Secunderabad where sufficient number of low income group families reside. This will be extended to other places in the State where the UNICEF aided Dairies are functioning, in due course.

ఎ. బి. సి. ఈ హైదరాబాదు, సికిందబాదులలో చాలావరకు తక్కువ ఆదాయం గల కుటుంబాలు నివసించే కొన్ని యెన్నిక చేసిన ప్రాంతాలలో డబుల్ టోన్డ్ మిల్క్ ఒక లీటరుకు 65 పైసలు చొప్పున సబ్సిడీ రేటుకు ఇవ్వడం జరుగుతున్నది. రాష్ట్రంలో యూనిసెఫ్ సహాయంతో నడిచే యితర డెయిరీలున్న ప్రాంతాలకు కూడ ముందు యిది విస్తృతం చేయబడుతుంది.

శ్రీ ఆర్. మహానంద:— ఇప్పుడు హైదరాబాదులో యిస్తున్నామంటున్నారు. మిగతా మునిసిపాలిటీల్లలో కూడా యీ స్కీము అమలుచేయడానికి ప్రతిపాదన ఉన్నదా? అయితే ఏయే మునిసిపాలిటీలలో చేయబోతున్నారు ?

శ్రీ కాకాని వెంకటరత్నం:— ఇది మునిసిపాలిటీలని కాదు. యూనిసెఫ్‌వారు పది సంవత్సరాలలోపు పిల్లలకు—వారిచ్చిన డబ్బుతో యీ టోన్‌డ్ మిల్క్ సప్లయి చేస్తామని ఒక ఒడంబడిక ఉన్నది. ఆ ఒడంబడిక ప్రకారంగా సికిందరాబాదు, హైదరాబాదు, మరియు విజయవాడ, గుంటూరు జిల్లాలకు మాత్రం యిదివున్నది. ఇప్పుడు సికిందరాబాదు, హైదరాబాదులలో మాత్రం చేస్తున్నాము.

శ్రీ ఎం. మానిక్‌రావు:— మంత్రిగారు యూనిసెఫ్‌వారి సహాయంవలన వచ్చిన దానిని బట్టి 65 పైసలకు యిస్తామంటున్నారు. ఇటువంటివి హైదరాబాదు, సికిందరాబాదులో యెన్ని బూత్స్ ఉన్నాయి. Where they are giving special concession, some persons are buying the milk at concessional rates and they are selling the milk at higher rate. The milk is not going to the children. In the name of concession this is going on. There is no proper check-up. పిల్లల పేరుతో అక్కడివారు యీ పాలు తీసుకొని యెక్కువ రేటుకు బయట అమ్ముతున్నారు. మిల్క్ బూత్ అధికారులు—వారు పాలు త్రాగి పండుకొంటున్నారు. ఏమి చెక్‌చేయడం లేదు. దీనిని గురించి మంత్రిగారు యేమి చెబుతారు ?

శ్రీ కాకాని వెంకటరత్నం:— నెలకు 200 రూపాయలలోపు ఆదాయం వచ్చేవారి పిల్లలకోసం యిస్తున్నారని ఉన్నది. ఇప్పుడు 27 చోట్ల ఉన్నాయి ఇవి. పిల్లలు త్రాగడానికని యిస్తున్నారు. వారు అమ్ముకోడానికి అవకాశం లేదు.

శ్రీ ఎం. మానిక్‌రావు:— ఈ సిటీలో యీ పాలు ఇవ్వడానికి కార్డుసిస్టం లేదు. కొంతమందికి కార్డులున్నాయి. కొంతమందికి లేవు. 200 రూపాయల లోపు ఆదాయం

గలవారికి యిస్తామనేది నిజమే. మిల్క్‌బూత్‌నుంచి పాలుతెచ్చి యివ్వడం కూడా నిజం. కానీ, అక్కడ యెవరున్నారో యెవరు లేరో యెవ్వరికీ తెలియదు. పాలు యివ్వవలసిన రివాలిస్టులు లేవు, మెషినరీ లేదు. వారే ఆ పాలు బయటకు తీసుకువెళ్ళి 70-75 పైసలకు అమ్ముకుంటున్నారు. ప్రభుత్వంవారు కావాలంటే ఒక ఆఫీసరును నియమించమనండి. నేను యీవేళ సాయంకాలమే వారిని తీసుకువెళ్ళి చూపించగలను.

శ్రీ కాకాని వెంకటరత్నం:— వారు చెప్పినదానిని యెంక్వయిరీ చేయిస్తాను.

శ్రీ ఎం. మానిక్‌రావు:— వారు 65 పైసలకు పాలు యివ్వడం నిజమే. యూనిసెఫ్‌వారు యిచ్చినదానితో యీకన్సెషను యివ్వడములో ప్రభుత్వ డిపార్టుమెంటువారు ఆ ప్రక్కనే చిన్న కాంట్రాక్టు పెట్టుకొని — పదిగజాల దూరం అవతల 70 పైసలకు అమ్ముకోవడం యీ హైదరాబాదు, సికిందబాదులలో జరుగుతున్నది. దానిని గురించి మంత్రిగారు యేమి చెబుతారు ?

శ్రీ కాకాని వెంకటరత్నం:— డిపార్టుమెంటువారే అమ్ముతున్నారని గౌరవ సభ్యులు చెబుతున్నారు. దానిని గురించి యెంక్వయిరీ చేసి, అటువంటి వ్యవహారం చేస్తుంటే వారిమీద తప్పకుండా యాక్షను తీసుకొంటాము.

శ్రీ టి. ఎస్. మూర్తి:— ఈ పాలలో కల్తీ గురించి అందరికీ తెలిసినదే. వాటిని తీసుకువచ్చే డ్రైవర్సు, అమ్మేవారూ కలిసి చేస్తుంటారు. వారిమీద యెవరయినా ఆఫీసర్సు కంప్లయింటు చేసి యేమయినా చేయదలచుకుంటే వారిని వీరు తన్నుతున్నారు. ఈమధ్య ఒక కాంపౌండరును తన్నారు. కంప్లయింటు వచ్చింది. ఇటువంటిదానిని అరికట్టకపోతే మానిక్‌రావుగారు చెప్పినది యెప్పటికీ జరుగుతూనే వుంటుంది. డెయిరీ ఫారములోనే ఒక సూపరెంటెండెంటును కొట్టారు. అది ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?

శ్రీ కాకాని వెంకటరత్నం:— అటువంటి కంప్లయింటు వుంటే యాక్షను తీసుకుంటామని హామీ యివ్వగలను.

## SUBSIDY FOR PURCHASING POWER SPRAYERS

149—

*624 (1593) Q.— Sri R. Mahahanda ;— Will the hon. Minister for Agriculture be pleased to state :

(a) whether the Government provided any amount for sanction as subsidy for purchase of power sprayers by the ryots this year, 1970–71 ;

(b) if so, what is the budget allotment for each district ;

(c) whether orders have been placed by the Government for purchasing of power sprayers for the purpose ; and

(d) if so, when they will be made available ?

Sri K. Venkata Ratnam :—

(a) Yes, Sir. An amount of Rs. 2.97 lakhs has been provided in the current year's budget for the purpose.

(b), (c) & (d) The details are being worked out.

ఎ. ఔను. ఇందుకుగాను ప్రస్తుత సంవత్సరం బడ్జట్‌లో 2 లక్షల 97 వేల రూపాయల మొత్తమునకు యేర్పాటయినది.

బి. సి. డి. వివరాలు తయారుచేయబడుతున్నాయి.

శ్రీ ఆర్. మహానంద:— బడ్జట్‌లో 2 లక్షల 97 వేలు అంటున్నారు. కాని ఏయే జిల్లాలకు యెంతెంత ఏర్పాటు చేశారు ?

శ్రీ కాకాని వెంకటరత్నం:— దీనికి సంబంధించిన లెక్కలు—ఏయే జిల్లాలకు ఎంతెంత యివ్వాలనేది తయారుచేస్తున్నారు.

శ్రీ టి. సి. రాజన్:- చిత్తూరు జిల్లాలో ప్రతి పంచాయతీచేత పవరు స్ప్రేయర్సు నిర్బంధంగా కొనిపించారు. ఆ అగ్రిమెంటులో స్పేర్‌పార్ట్సు ఏమయినా చెడిపోతే మరమ్మత్తు కంపెనీవారు చేస్తారని వున్నది. అటువంటి రిపేర్సు ఏమీ చేయలేదు, దాదాపు 500 స్ప్రేయర్సు మూలపడి ఉన్నాయి. దానిని గురించి ప్రభుత్వం చర్యతీసుకుంటుందా?

శ్రీ కాకాని వెంకటరత్నం:— పవరు స్ప్రేయర్సు వేరూ, హేండు స్ప్రేయర్సు వేరూను; పవరు స్ప్రేయర్సు యెక్కడా మూలపడిలేవు.

శ్రీ టి. సి. రాజన్:— చిత్తూరు జిల్లాలో పవరు స్ప్రేయర్సు మూలపడి ఉన్నాయని నేను చెబుతున్నాను.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల):— పవరు స్ప్రేయర్సుకు సబ్సిడీ యిస్తామన్నారు. ఒక్కొక్క స్ప్రేయరుకు యెంత సబ్సిడీ యిస్తారు? ఏ రైతులకు వీటిని సబ్సిడీపయిన యిస్తారు ?

శ్రీ కాకాని వెంకటరత్నం:— ఒక క్రొత్త పద్ధతి ప్రకారం యీ పవరు స్ప్రేయర్సును ప్రారంభించాము. ఎవరయినా కష్టపడి దీనిని వృత్తిగా పెట్టుకొని వ్యవహరించే వారికి సగం ఖరీదుకు యిస్తామని ఒక సర్క్యులర్ కూడా పంపించాము. సగం వారు పెట్టుకుంటే సగం ప్రభుత్వం భరించి యిస్తుంది. ఒక్కొక్క జిల్లాలో ఒకటి, రెండు సెంటర్సు కూడా పెట్టి మరి ఉపదేశించడం, బిగించడం, చెడిపోతే బాగుచేసుకోడానికి నేర్పడం జరుగుతుంది. తరువాత వారు వృత్తిప్రకారం చేసే షరతుకూడ ఉన్నది.

శ్రీ ఆర్. భూంరావు (బోధన్):— ఇంతకుముందు హేండ్ స్ప్రేయర్సు సబ్సిడీ మీద యిచ్చేవారు పంచాయతీ సమితినుండి. ఇప్పుడు దానిని ఆపివేసారు. ఇప్పుడు మరల ఆ విధంగా యివ్వడానికి ఆలోచిస్తారా ? వృత్తిగా పెట్టుకొని చేసుకునేవారికి యిస్తాము అంటున్నారు. అది బాగుండదు. మధ్యసరగతి రైతులకు, చిన్నతరగతి రైతులకు వేరే ఇచ్చే యత్నం చేస్తారా? స్ప్రేయర్సు కొనుగోలు విషయంలో ఇంటరెస్టువున్న వ్యక్తులు తప్పుడు కంపెనీలకు కంట్రాక్టు యిచ్చి కొనాలని నిర్బంధం చేస్తున్నారు. అవి సరిగా పనిచేయడంలేదు. సక్రమమైన కంపెనీలకు ఇప్పిస్తారా ?

శ్రీ కాకాని వెంకటరత్నం:— సగం రేటుకే ఇస్తున్నాము.

## BUS ROUTE FROM THIRUPATHI TO AHOBILAM

150—

*49 (1936) Q.— Sri G. Thimma Reddy (Allagadda) :— Will the hon. Minister for Transport be pleased to state :

(a) whether there is any proposal to introduce a bus route from Thirupathi to Ahobilam either by the Road Transport Corporation or any private operators, if so, when ; and

(b) whether it is proposed to ply a bus from Srisailam to Ahobilam either by the Road Transport Corporation or by any private operators ; if so, when ?

The Minister for Transport (Dr. M. N. Lakshmiuarasaiah) :

(a) & (b) No, Sir.

శ్రీ జి. తిమ్మారెడ్డి:— ఈ రోడ్డు యాత్రికులకు చాలా ముఖ్యమైనది. ఎందుకు ఆర్.టి.సి. కాని ప్రైవేటువారు కాని బస్సు రన్‌చేయడానికి ప్రయత్నం చేయడంలేదు? కనీసం మహానందిలో ఆగే బస్సునయినా ఎక్స్‌టెండ్ చేయడానికి ప్రయత్నం చేస్తారా?

డాక్టర్. ఎమ్. ఎన్. లక్ష్మీనరసయ్య:— శ్రీశైలంనుంచి అహోబిలంకు ఒక సర్క్యూటస్ రూట్ ప్రపోజ్ చేసారు. దానివలన డైరెక్టు పాసింజర్స్‌కు లాభంలేదని ఆ ప్రపోజలును త్రిప్పి పంపి మరొక ప్రపోజలును పంపాలని అన్నాం. They have proposed Srisailam to Ahobilam via Dornal, Tokapalli, Markapur, Kumbam, Bestawaripeta, Giddalur, Mahanandi, Nandyal & Allagadda. This comes to 190 miles. దానివలన డైరెక్టు పాసింజర్స్‌కు లాభం ఉండదు. దీనిని మార్చి శ్రీశైలంనుంచి అహోబిలం వయా నంధ్యాల, ఆత్మకూరు, దోర్నాల పెడితే 125 మైళ్లు అవుతుంది. దానికి మార్చుకోవాలని అన్నాం.

శ్రీ కె. అంజనరెడ్డి (హిందూపూర్):— పుణ్యస్థలాలకు పోయే యాత్రికులకు సంబంధించి రవాణా సౌకర్యాలు చాలా ఇబ్బందిగా ఉన్నాయి. ఇటువంటి సందర్భాలలో పర్మిట్లు యివ్వడంలో లిబరల్‌గా ఉండడానికి ఆలోచిస్తారా?

డాక్టర్ ఎమ్. ఎన్. లక్ష్మీనరసయ్య:— చాలా అనుకూలాలు ఉన్నాయి. అక్కడ ఆర్.టి.వో. లు యివ్వవచ్చును.

## QUARTERS FOR T. T. D. OFFICERS

151—

*928 (1455-E) Q.— Sarvasri A. Madhava Rao and V. Rama Rao (Vijayanagarum) :— Will the hon. Minister for Endowments be pleased to state :

(a) the number of quarters for Officers of T.T.D. (Devasthanam) built or being built in T.T.D. ;

(b) what is the estimated cost of each ; and

(c) what is the necessity for the quarters when already momaccodation is provided to them, more so, when four houses

belonging to T. T, D. (Devasthanam) are found vacant near, Ruia Hospital ?

The Minister for Handlooms deputised the Minister for Endowments (Sri A. Bhagavantha Rao) :—

(a) & (b) The required information is placed on the Table of the House.

(c) There is need for more quarters for about 200 staff members and 450 to 500 Transport and Press Workers. The 4 quarters near Ruia Hospital were not kept vacant. They were alloted soon after completion.

PAPER PLACED ON THE TABLE OF THE HOUSE
Vide clauses (a) and (b) of L.A.Q. No. 1455-E (Starred)
by Sarvasri A. Madhava Rao and
V. Rama Rao, M.L.As. (*151)

| Description of quarters. 1 | No. of quarters 2 | Whether completed or being taken up 3 | Estimated in rupees. 4 |
|---|---|---|---|
| 1. E.O's Qrs. near S.P.W. College | 1 | Completed | 1,70,000 |
| 2. D. E. O's Qrs. in Nehru Street, Tirupathi | 1 | Completed | 40,000 |
| 3. Educational Officer's Qrs. in Nadamuni Street Tirupathi | 1 | Completed | 13,000 |
| 4. S.V.O. College Principal's Qrs. in G.N. Mada Street Tirupati | 1 | Completed | 9,000 |
| 5. S.P.W. College Principal's Quarters | 1 | Completed | 32,000 |
| 6. G.M's Qrs. T. T. D Transport | 1 | Taken up | 44,000 |
| 7. Workshop Engineer's Qrs T.T.D Transport | 1 | Taken up | 44,000 |
| 8. Press Manager's Qrs., T.T.D. Press | 1 | Taken up | 44,000 |
| 9. Officers and Lecturers Qrs. | | | |
| 'A' Type at Alipiri (6 blocks of 4 Qrs. each) | 24 | Completed | 82,000 (each block) |
| at K.T. Colony (4 blocks of 4 Qrs. each) | 16 | Completed | 43,000 (each block) |

| 1 | 2 | 3 | 4 |
|---|---|---|---|
| 'B' Type at K.T. Colony (8 blocks of 4 qrs. and 3 blocks of 5 qrs., each) | 47 | Completed | 44,000 (each block) 38,000 (each block) |
| Near II New Choultry (15 blocks of 4 qrs. each) | 60 | Completed | 65,000 (each block) |
| Behind II New Choultry (2 block of 4 qrs. each) | 8 | Taken up | 68,000 (each block) |
| Near III Choultry (2 blocks of 2 qrs. each) | 4 | Completed | 17,000 (each block) |
| Near S.V. Dairy Farm | 3 | Completed | 40,500 (in all) |
| 'C' Type at S.V. Dairy Farm | 20 | Completed | 25,000 (in all) |
| Near Alipiri (2 blocks of 12 qrs. each) | 24 | Completed | 1,38,000 (each block) |
| Near Alipiri (4 blocks of 12 qrs, each) | 48 | Taken up | 1,43,000 (each block) |
| At K.T. Colony (4 blocks of 8 qrs. each) | 32 | Completed | 40,000 (each block) |
| At III Choultry (4 blocks of 2 qrs. each) | 8 | Completed | 11,200 (each block) |
| 'D' Type Near Alipiri (5 blocks of 18 qrs. each) | 90 | Nearing completion | 1,65,000 (each block) |
| Near Alipiri (7 blocks of 18 qrs. each) | 126 | Taken up | 1,73,000 (each block) |
| 10. Purandaradoss quarters for Officers at Prakasam Road, Tirupathi (2 blocks of 5 qrs. each) | 10 | Completed | 45,000 (each block) |
| 11. Press and Transport Workers Quarters at K.T. Colony (14 blocks of 5 qrs. each) | 70 | | 41,100 (each block) |
| Total | 598 quarters | | |

## AIR CONDITIONED RESIDENTIAL QUARTER FOR T. T. D. EXECUTIVE OFFICER

152—

*42 (1825) Q.— Sarvasri D. Venkatesam and T. C. Rajan :— Will the hon. Minister for Endowments be pleased to state :

(a) whether it is a fact that the Tirumal Thirupati Devasthanams Board has passed a resolution for the construction of an Air Conditioned residential quarter to the Executive Officer ;

(b) if so, what is the estimated cost ;

(c) what is the amount spent so far ; and

(d) whether there is any proposal before the Board to construct some air conditioned rooms for the accomodation of the pilgrims ?

Sri A. Bhagavantha Rao :—

(a) No Sir. The resolution of the T. T. Devasthanams was to construct a quartor for the Executive Officer.

(b) and (c) The cost of the building is Rs. 2,24,957/-.

(d) No, Sir.

Sri M. Manik Rao :— I want to ask a point of information regarding this question. The concerned Minister is not here. I want to know whether he is in the headquarters or not.

Mr. Speaker :— My information is that the concerned Minister is not in the headquarters.

Sri M. Manik Rao :— I want to know whether he has taken permission from the Chair.

Mr. Speaker :— My information is he has obtained the permission of .the hon. Deputy Speaker previously for getting his questions answered by the hon. Minister for Handlooms, Sri A. Bhagavantha Rao.

శ్రీ ఎ. మాధవరావు:— వారు ఇన్ఫర్మేషను టేబిలుమీద పెట్టాం అంటున్నారు. ఇక్కడ కాగితాలు కన్పించడంలేదు. ఈ బిల్డింగులను క్రొత్తగా నిర్మించారా ? అవసరమైనందువల్లనే నిర్మించారా ? వాటి కాస్ట్ ఎంత ? అవి లేకపోతే పని జరగదా ?

శ్రీ ఎ. భగవంతరావు:- పర్మిష్ చేసిన సమాచారంలో యెన్ని బిల్డింగులు కట్టింది. ఎంత ఖర్చు అయినది.

శ్రీ ఎ. మాధవరావు:— బిల్డింగులు కట్టకుండా పని జరగదా ?

శ్రీ జి. శివయ్య (పుత్తూరు):— ఈ ప్రశ్నను యెప్పుడు పంపారు జవాబు ఇవ్వడానికి ?

శ్రీ ఎ. భగవంతరావు:— ఈ ఫైలులో నావద్ద సమాచారం లేదు. స్టాఫ్‌కి

క్వార్టర్సు కట్టాలనే పద్ధతిలో యాన్యుయల్ బడ్జెట్‌లో ప్రొవైడ్ చేసుకుంటూ పోతున్నారు. అందుచేత యీ కార్యక్రమం జరుగుతోంది.

శ్రీ ఎ. మాధవరావు:— ఈ బిల్డింగులను కట్టారు కదా. వీటిని యెవరికి యిచ్చారు ?

శ్రీ ఎ. భగవంతరావు:— 17-12-69 న దేవస్థానంవారికి హేండోవరు చేసారు. ఒకటి, కె. వి. రామిరెడ్డి, General Manager, T. T. Transport, Tirupati 1-2-70 న హేండోవర్ చేసారు. రెండు, టి. లక్ష్మణరావు, S. V. B. P. Hospital, Tirupati 1-1-70 న అక్యుపై చేసారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— ఆఫీసర్సుకు ఏర్ కండిషన్డ్ రూమ్స్ ఇప్పిస్తున్నారు. వెంకటేశ్వరుడు యేడుస్తాడేమో. దేవాలయాన్ని కూడా ఏర్‌కండిషన్ చేస్తారా?

శ్రీ ఎ. భగవంతరావు:— నో అని చెప్పాను.

శ్రీ డి. వెంకటేశం:— ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుయింటికి యెస్టిమేటెడ్ కాస్టు రు. 2,24,953 లు అన్నారు. అది ఏర్‌కండిషన్డ్ రూమ్స్ యేర్పాటుచేసినదాని యెస్టిమేటా' ఆర్డినరీ బిల్డింగు కట్టినదాని యెస్టిమేటా ? ప్రస్తుతం యెగ్జిక్యూటివ్ ఆఫీసరుగారు ఏర్ కండిషన్డ్ ఇంటిలోవున్న సంగతి ప్రభుత్వానికి తెలుసునా ?

శ్రీ ఎ. భగవంతరావు:— ఏర్‌కండిషన్ బిల్డింగ్ కట్టలేదు. 1-2-69న దేవస్థానం కమిటీవారు రెజల్యూషన్ పాస్‌చేసి ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుకు బిల్డింగు ఉండాలంఫే కట్టారు. Rs. 1,80,000 construction including internal and external electrification water supply.

శ్రీ టి.సి. రాటన్:—దానిని వుమన్స్ కాలేజీవద్ద కట్టారు. అది నా ఆబ్జెక్షన్— ఒక యెగ్జిక్యూటివ్ ఆఫీసరుకు ఇల్లుకట్టాలంటే Socialistic Pattern of Society అంటారుగదా—రెండు లక్షలు ఖర్చులు అయింది. చాలా విచిత్రంగా వుంది. వుమన్సు కాలేజీలో కట్టడం మరొక విచిత్రం—దీని గురించి మంత్రిగారు......

శ్రీ ఎ. భగవంతరావు:— వుమన్స్ కాలేజీ ఆవరణలో కట్టినట్లు ఇన్‌ఫర్మేషన్ ఉంది. కటకూడదని ఆక్షేపణ వచ్చినట్లు కనబడడంలేదు. బహుశః సైట్ మంచితనం చూసి కట్టిఉంటారు.

## PASSAGE FOR PERUBHOTLAPALEM ON N. S. CANAL

153—

*880 (1448-Y) Q.— Sri R. Mahananda :— Will the hon. Minister for Irrigation be pleased to state :

(a) whether it is a fact that excavation of Nagarjunasagar Canal work at Mile 121 and 124 has been commenced ;

(b) if so, whether any passage or bridge is arranged for the use of Perubatlapalem, Katamvaripalli villagers ; and

(c) whether any provision of temporary passage is arranged for the Perubhotlapalem villagers for crossing the Canal at this place ?

The Minister for Medium Irrigation (Sri R. (NaraRa peddy) :—

(a) Excavation has been taken up in the reach M. 121/7+530 to M. 124/0+190.

(b) and (c) No, Sir. The cart track leading from Erubhotlapalem to Katamvaripalem crosses the canal at M. 124/3+380 where excavation work has not been taken up so far.

శ్రీ ఆర్. మహానంద:— అక్కడ డీప్‌గా 127 అడుగుల లోతుకు దిగాలి. 47 అడుగులు త్రవ్వారు. ప్రక్కనే ఉంది పేరుభొట్లపాలెం గ్రామం. వారి భూములు అక్కడ ఉన్నాయి. అటురావడానికి ఒక కాజ్‌వేని యేర్పాటుచేయాలని రిప్రెజెంట్ చేసారు. దానికి తాత్కాలికంగానయినా యెస్టిమేటు చేయించి బ్రిడ్జిని కట్టించే ఏర్పాటు చేయిస్తారా?

శ్రీ ఆర్. నారపరెడ్డి:— ప్రస్తుతం ఈ త్రవ్వకంపని వారు చెప్పినట్లుగా జరగడం లేదు. ఆ పని మొదలుపెట్టినప్పుడు యీ గ్రామాలకు సంబంధించి అసౌకర్యాలు లేకుండా ఏర్పాటు చేస్తారు.

శ్రీ ఆర్. మహానంద:— నూరుగజాల లోపు జరుగుతుంది. నా ఊరుదగ్గర ప్రత్యక్షంగా కోటి 17 లక్షల రూపాయలపని జరుగుతూంటే జరగడం లేదంటారేమిటి?

శ్రీ ఆర్. నారపరెడ్డి:— పని జరిగినప్పటికీ కూడా అసౌకర్యం లేకుండా జరుగుతున్నది. ఆ ప్రాంతానికి రహదారి సౌకర్యానికి ఏమి యిబ్బంది జరగడంలేదు.

## NON-SUPPLY OF WATER TO BOYAGUDEM AND RAJARAM VILLAGES

154—

*233 (1412) Q.— Sri Nimmala Ramulu (Chalakurthi) :— Will the hon. Minister for Itrigation be pleased to state :

(a) Whether it has been brought to the notice of the Government that water is not being supplied to an extent of nearly 1500 acres in Boyagudem and Rajaram villages under Rajaram Major, first block of the Nagargunasagar left canal ;

(b) the reason for the non-supply of water :

(c) whether any steps are being taken to supply water ; and

(d) whether the Government are contemplating to localise for the second crop, the lands irrigable under Nagarjunasagar Left Canal ?

Sri R. Narapa Reddy :—

(a) Yes, Sir.

There was shortage of supply of water during the Kharifd season of 1969 only for about 670 acres of localised ayacut and not for 1500 acres.

(b) The tail-end lands of those villages are not receiving water from the Rajawaram Major due to unauthorised cultivation and illegal tapping of water in the upper reaches.

(c) Yes, Sir.

(d) No, Sir. However water is being supplied for second crop in the area where irrigation potential had been created, since the localised ayacut has not been fully developed and water is available at present.

## REDUCTION OF RETURN FOR SCHEMES FOR RURAL ELECTRIFICATION IN RAYALASEEMA

155—

*301 (1799—A) Sarvasri T.C. Rajan, D. Venkatesham and M.Ch. Nagaiah (Prathipadu) :— Will the hon. Minister for power be pleased to state :

(a) whether it is a fact that a resolution was unanimously passed by Rayalaseema Planning and Development Board requesting the Electricity Board to reduce the return from 12–5 to 8–00 ; and

(b) if so, the reasons for the same ?

The Minister for Power (Sri V. Krishnamurthy Naidu) :—

(a) & (b) Yes, Sir. The Executive Committee of the Planning and Development Board for Rayalaseema held on 17th and 18th of December, 1969 passed a resolution among other things, to request the Government to reconsider the question of reducing the minsmum rate of remuneration from 12½% to 8% in respect of Rural electrification in Rayalaseema area in view of the backward economic condition and continuous drought conditions in the area during the last several years.

శ్రీ టి. సి. రాజన్:— ప్రశ్న అడిగినదానిలో రిజల్యూషను పాసుచేసినారా అంటే పాసుచేసినారని చెప్పినారు గాని ప్రభుత్వంయొక్క అభిప్రాయం చెప్పలేదు.

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు:— ప్రశ్న యీ విధముగా ఉంది.

"whether it is a fact that a resolution was unanimously passed by the Rayalaseema Development Board"

శ్రీ టి. సి. రాజన్:— అది పొరపాటు. ప్రభుత్వం ఏమి చర్య తీసుకున్నారు. ఆ విజ్ఞప్తిని పాటించారా ?

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు:— వర్కింగు యెక్స్పెండిచర్ క్రింద 5 సంవత్సరాల క్రితం 12.2 శాతం ఉండేది. ఇప్పుడు 21.5 శాతం కి వచ్చింది. అందుచేత సదరన్ రీజియనల్ బోర్డు 18 శాతము యెకనామికల్ కాదని చెప్పినప్పటికీ ధైర్యంగా 12.50 శాతము చేస్తున్నాము. అంతకంటె తక్కువ చేయడానికి అవకాశం లేదు.

శ్రీ పి. సుబ్బయ్య:— వెనుకబడిన ప్రాంతంలో సాధారణంగా గ్రామానికి గ్రామానికి దూరం యెక్కువగా ఉంటుంది. అందుచేత ఖర్చు యెక్కువ కావడంవలన రిటర్న్ రావడమునకు అవకాశం లేదు. అందుచేత దానిని 8 శాతమునకు తగ్గించి అన్ని గ్రామాలకు ఎలక్ట్రిసిటీ వచ్చేటట్లు చేస్తేతప్ప రాదు. ఆ విధముగా చేయడానికి ఆలోచిస్తారా ?

Sri V. Krishnamurthi Naidu :— Due to paucity of funds it is not possible.

శ్రీ టి. లక్ష్మారెడ్డి (ఘనపూర్):— తెలంగాణా డెవలప్మెంటు విషయంలో ఈ సంవత్సరం 60 ఊర్లు తీసుకున్నారు. 12. 5 శాతము రిటర్న్ రావాలంటే వరంగల్లులో ఈ స్కీము అమలు కాదు. కాబట్టి దానిని తగ్గించడానికి ఆలోచిస్తారా ?

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు:— ఏదో ఒక క్రయిటేరియన్ తీసుకోవాలి కదా 7,700 గ్రామాలకు విద్యుద్దీకరణ జరిగింది. ఇంకా 20 గ్రామాలకు జరగవలసి ఉంది. ఇప్పటి క్రయిటేరియన్ ప్రకారం జరగాలి.

శ్రీ కె. సి. శ్రీరంగయ్యశెట్టి :— ప్రభుత్వం వారు పెట్టిన క్రయిటేరియన్ అనగా 12. 50 శాతము రెమ్యూనరేషన్ అంటే రాయలసీమలో ఒక గ్రామం కూడా ఎలక్ట్రిఫై కావడానికి అవకాశం ఉండదు. కాబట్టి రాయలసీమను స్పెషల్‌గా ట్రీట్ చేసి రాయలసీమ బాగుపడడానికి ప్రభుత్వం చర్య తీసుకుంటుందా ?

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :— కన్సెషను యివ్వడం సాధ్యంకాదు.

శ్రీ కె. అంజనరెడ్డి :— ఇంతవరకు అప్‌లాండ్ ఏరియాస్‌లో 3 హార్స్ పవర్ అవసరం అయితే అయిదారు హార్స్ పవరు వరకు వేసుకున్నారు. ఆ రకంగా మినిమం గారంటీ వస్తుంది. 3 హార్సు పవర్ వేసుకుని ఎస్టిమేట్సు వేయండి అంటున్నారు. ఆ రకంగా చేస్తే రెమ్యూనరేషను పద్ధతిలో రాకుండా పోతాయి. అందువల్ల ఎక్కువ వేసుకొనడానికి పర్మిషను యిస్తారా ?

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :— రెమ్యూనరేటివు కావడం కోసం 3 హార్సు పవరు బదులు 10 హార్సు పవరుకు అగ్రిమెంటు యివ్వడం జరుగుతున్నది. అన్‌కనెక్టడు మినిమం చార్జెస్ కాంట్రాక్టెడు లోడుకు తగ్గించాలని కోరడం జరిగింది.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— 12. 50 శాతము రిమ్యూనరేషన్ రావడం కష్టం. 5 హార్సు పవరు 7 హార్సుపవరు అంటే యిబ్బంది వస్తుంది. సాధ్యం కాదు. ఇన్ని చిక్కులు పెట్టుకుంటే రూరల్ ఎలక్ట్రిఫికేషను క్రింద ప్రభుత్వానికి డబ్బు ఖర్చు పెట్టడానికి సాధ్యం కాదు. గ్రామాలకు విద్యుచ్ఛక్తి యివ్వలేకుండా పోతుంది, 10 సంవత్సరాల బదులు 20 లేక 30 సంవత్సరాలలో చెల్లించే పద్ధతిని రూరల్ ఎలక్ట్రిసిటీ పాలసీలోనే మార్పు తీసుకువచ్చే విధానం పరిశీలన చేస్తారా ?

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :— 5-10 సంవత్సరాలు బేసిస్ పెట్టుకొని చేస్తే 12.50 శాతము వచ్చింది. 20 సంవత్సరాలు బేసిసు పెట్టుకుని చేయడం సాధ్యం కాదు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి (ఎల్లారెడ్డి) :— అధ్యక్షా, తెలంగాణాలో డిస్ట్రిక్టుకు కోటి లోను 40 లక్షల రూపాయలు ఎలక్ట్రిసిటీకి పెట్టుకుంటే దానిలో నిజామాబాదు డిస్ట్రిక్టుకు ఎంత డబ్బు వచ్చింది ? పని ఎప్పుడు తీసుకుంటారు ?

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు:— సెపరేటు క్వశ్చను వేయాలి.

శ్రీ జి. లచ్చన్న (సోంపేట) :— పర్సంటేజి బేసిసు మీద నడుస్తున్నది. 12.50 నుంచి 8 శాతముకు తగ్గించాలి. యెంత పర్సంటేజి ఉన్నప్పటికీ రాయలసీమ డెవలప్ మెంటు బోర్డు రూరల్ ఎలక్ట్రిఫికేషనుకు డబ్బు రిలీజు చేశారా ?

Sri V. Krishnamurthi Naidu:— I want notice, Sir.

శ్రీ జి. తిమ్మారెడ్డి :— అధ్యక్షా, మంత్రిగారు చెబుతూ రెమ్యూనరేషను తగ్గించడానికి వీలు లేదని అంటున్నారు. ఆ విధంగా అయితే బ్యాక్ వార్డు వెలేజెసుకు యే విధముగా ఎలక్ట్రిఫికేషను యివ్వడం జరుగుతుంది? రెండవది రాయలసీమ డెవలప్మెంటు బోర్డు క్రింద జిల్లాకు 50 లక్షలు యిచ్చినామన్నారు. నార్మలుగా గత సంవత్సరం 6-7 గ్రామాలు ఎలక్ట్రిఫికేషను జరిగింది. ఈ సంవత్సరం మూడు గ్రామాలకే యిచ్చేరు. మరి 50 లక్షల డబ్బు యెక్కడ ఖర్చు అయింది ?

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :— ఇప్పుడు స్పెషల్ డెవలప్మెంటు కాకుండా నార్మలు డెవలప్మెంటు కోటా కూడా రాయలసీమకు వచ్చింది.

శ్రీ పి. జంగారెడ్డి :— హై పవరు టెన్షను లైను ఖర్చు ట్రాన్స్‌ఫార్మరు ఖర్చు అన్నింటినీ గ్రామాలమీదనే రుద్దడంవల్ల రెమ్యూనరేటివ్‌గా కనిపించడం లేదు. అవన్నీ ప్రభుత్వమే భరించి కేవలం యల్. టి. లైను మాత్రమే గణన లోనికి తీసుకుని 12.50 శాతము చూడడానికి ప్రభుత్వానికి అభ్యంతరం ఏమిటి ?

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :— వారు అనుకొన్నది కరెక్టు కాదు అధ్యక్షా.

శ్రీ బి. నిరంజనరావు :— అధ్యక్షా, పి. యల్. 480 క్రింద జరిగే రూరల్ యెలక్ట్రిఫికేషనులో అయినా రిటరన్ తగ్గించే దానికి వీలు వుందా ?

శ్రీ పి. కృష్ణమూర్తినాయుడు :— అన్నింటికి ఒకటే ప్రిన్సిపుల్.

శ్రీ యం. వీరరాఘవరావు :— 12½ రిటరన్ రావాలని యెలక్ట్రిసిటీ శాంక్షన్ అయిన సర్కారు గ్రామాలలో కూడ 10 హెచ్. పి. తీసుకొంటేనే యిస్తామని ఆఫీసర్సు చెప్పడమువల్ల ఆతృతతో రైతులు తీసుకొంటున్నారు. కాని మినిమమ్ ఛార్జెసు కూడ కట్టలేక బాధ పడుతున్నారు. 12.5 ని 8 కి తగ్గిస్తే రైతులకు ఈ బాధ తగ్గుతుంది. ఆ విషయము ఆలోచిస్తారా?

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :— యాక్చువల్ లోడ్‌యే తీసుకొంటున్నాము.

శ్రీ జి లచ్చన :— అధ్యక్షా, ఈ యెలక్ట్రిసిటీ ప్రోబ్లెమ్ చాల సీరియస్ ప్రోబ్లెమ్. రాష్ట్ర వ్యాపితముగా వున్న సమస్య. ప్రజలలో చాల ఆందోళన వుంది. రూరల్ యెలక్ట్రిఫికేషనుకి డబ్బు లేదని రిలేజు కాలేదని మెటీరియల్ ట్రాన్స్‌ఫర్ చేశారు. రిట్రెంచ్ మెంటు, రేట్సు గురించి, మీటరు రెంటు పెంచారనే ఆందోళన వుంది. అందువల్ల దీనిపైన 2 గంటల చర్చకు అవకాశము యిస్తే బాగుంటుంది అధ్యక్షా.

Mr. Speaker:— Please raise it in the Business Advisory Committee meeting.

## SUPPLY OF BULDDOZERS IN VISAKHAPATNAM TALUK

156—

*661 (1886) Q.— Sri P. Sanyasi Rao (Visakhapatnam-2) :— Will the hon. Minister for Marketing be pleased to state :

(a) the number of ryots in Visakhapatnam taluk who had applied for Bulldozers in 1969 ; and

(b) the reason why the Government have failed to supply the Bulldozers to ryots in spite of the fact that the said ryots have applied for them and are awaiting for years together ?

The Minister for Marketing (Sri Ramachandra Rao Kalyani)

(a) Only one ryot applied for a bulldozers in Visakhapatnam Taluk during 1969.

(b) Does not arise, as the applicant was supplied r bulldozer.

శ్రీ పి. సన్యాసిరావు:— అధ్యక్షా, వారు చెప్పినది అన్సరేకాదు. నన్ను ఎక్స్‌క్యూజ్ చేయండి. 1969 సంవత్సరమునందు విశాఖపట్టణం తాలూకాలో యెందరు రైతులు బుల్‌డోజర్స్ కొరకు ధరఖాస్తు చేసినారు? సదరు రైతులు బుల్‌డోజర్లకొరకు ధరఖాస్తుచేసి సంవత్సరముల తరబడిగా యెదురుచూస్తున్నప్పటికి రైతులకు బుల్‌డోజర్లను సరఫరా చేయుటలో ప్రభుత్వ వైఫల్యమునకు కారణమేమి? అని ప్రశ్న వేశాను. అసలు యెవరికి యివ్వలేదేమో. ఇచ్చివుంటే అందరికి యిచ్చివుండాలి.

శ్రీ రామచంద్రరావు కళ్యాణి:— ఒకరు అప్లయి చేశారు. వారికి యిచ్చాము'

శ్రీ పి. సన్యాసిరావు:— ఆ ఒకరు యెవరు అధ్యక్షా.

శ్రీ రామచంద్రరావు కళ్యాణి:— ఆ పేరు లేదు.

శ్రీ పి. సన్యాసిరావు:- ఆ ఒకరిపేరు కూడ లేదా? 68 మంది అప్లికేషన్స్ పెడితే పలుకుబడిగల మంత్రిగారికి ఒక్కరికి యిచ్చారు. మిగతా సామాన్య రైతులకు యివ్వని కారణాన యీ ప్రశ్నను వేయడము జరిగింది. ఒక్కరికి యిచ్చారు అంటే మంత్రిగారికి యిచ్చివుండాలి అన్నమాట.

శ్రీ రామచంద్రరావు కళ్యాణి:— ఒకరు అప్లయి చేశారు. వారికే యిచ్చాము.

శ్రీ పి సన్యాసిరావు:— ఈ ప్రశ్నమ క్రింది అధికారులకు మరల పంపించి సరియైన జవాబు వచ్చేటట్లు చేస్తారా అధ్యక్షా?

No information will come because that one person is a Minister.

Mr. Speaker:— I will ask him to get the information.

Sri B. Ratnasabhapathi:— Let the Hon. Minister get the information in one or two days.

శ్రీ [illegible]. లచ్చన్న:— అధ్యక్షా, యీ ఇన్‌ఫర్మేషన్ హౌస్‌కి యీ సెషన్‌లో వచ్చేటట్లు చూడమని చెప్పండి అధ్యక్షా.

Mr. Speaker:— The information may be placed on the Table of the House during the Session; otherwise, what is the use?

## SUPPLY OF TRACTORS

157—

*866 (1445-M) Q.— Sri R. Satyanarayana Raju :— Will the hon. Minister for Marketing be pleased to state :

(a) The District-wise number of deposits made upto 31-1-1970 in the Andhra Predesh State Agro-Industries Corporation, Hyderabad for registering their names for the supply of various types of foreign tractors :

(b) the number of applicants to whom tractors have been supplied during 1969 and when the same is likely to be supplied to the rest of them and in what manner ;

(c) the number of the said applicants to whom State Bank and Land Mortgage Banks are willing to advance loans ; whether such persons will be supplied tractors as a special case or whether the said loans will be sanctioned and kept in abeyance till the tractors are supplied ; and

(d) whether the rules, if any pertaining to this will be furnished ?

Sri Ramachandra Rao Kalyani :—

Clauses (a), (b) and (c) Answer is placed on the Table of the House.

Clause (d) Government have not issued any rules in the matter.

## STATEMENT PLACED ON THE TABLE OF THE HOUSE

(vide answer to L. A. Q. (Starred) No. 1145-M *157)

Clauses (a) and (b) The following is the district-wise registration and distribution of tractors upto 31-1-1970 and 31-12-1969 respectively :

| Sl. No. | Name of the District | No. of deposits made upto 31-1-'70 L.H.P. | H.H.P. | Total | No. of applicants to whom tractors supplied upto 31-12'69 L.H.P. | H.H.P. | Tot a |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
| 1. | Kurnoll | 52 | 10 | 62 | 15 | 1 | 16 |
| 2. | Anantapur | 38 | 11 | 49 | 8 | Nil | 8 |
| 3. | Cuddapah | 116 | 33 | 149 | 26 | 3 | 29 |

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 1 |
|---|---|---|---|---|---|---|---|
| 4. | Chittoor | 189 | 10 | 199 | 20 | 1 | 21 |
| 5. | Nellore | 201 | 89 | 290 | 25 | 4 | 29 |
| 6. | Guntur | 398 | 359 | 757 | 31 | 37 | 68 |
| 7. | Krishna | 357 | 365 | 722 | 32 | 33 | 65 |
| 8. | East Godavri | 343 | 37 | 380 | 20 | 4 | 24 |
| 9. | West Godavari | 522 | 95 | 617 | 40 | Nil | 40 |
| 10. | Visakhapatnam | 41 | 10 | 51 | 8 | Nil | 8 |
| 11. | Srikakulam | 28 | 5 | 33 | 11 | Nil | 11 |
| 12. | Hyderabad | 187 | 38 | 225 | 28 | 15 | 43 |
| 13. | Medak | 109 | 12 | 121 | 23 | 2 | 25 |
| 14. | Nalgonda | 317 | 27 | 344 | 41 | Nil | 41 |
| 15. | Mahaboobnagar | 70 | 30 | 100 | 19 | Nil | 19 |
| 16. | Karimnagar | 69 | 20 | 89 | 14 | 2 | 16 |
| 17. | Warangal | 125 | 10 | 135 | 19 | Nil | 19 |
| 18. | Khammam | 100 | 40 | 140 | 20 | 5 | 25 |
| 19. | Nizamabad | 89 | 27 | 116 | 26 | 10 | 36 |
| 20. | Adilabad | 44 | 12 | 56 | 14 | 4 | 18 |
| | Total ... | 3,395 | 1,240 | 4,635 | 440 | 121 | 561 |

The higher horse power tractor, i.e., 50 H. P. (Rumania) was offered and delivered to agriculturists whoever came forward without observing any priority, as the tractor was new to the country and nobody came forward to purchase the came. Similarly, RS-09 (20 H. P.) G. D. R. tractor was offered to all registrants and allotted to those who gave willingness, as the tractor is new to our country.

2. As against 4,635 registrants on 31-1-1970, 561 tractors were supplied upto 31-12-1969. The Government of India have been impressed on the need for the allotment of more tractors to this State in view of the development activities in Nagarjunasagar Project and Pochampad Project areas. The possibility of supplying tractors to the remaining registrants, therefore, depends on the allotment to be made to this State, by the Government of India.

3. The supply of tractors in the State is according to the district-wise priority maintained in the Andhra Pradesh State Agro Industries Corporation on the first-come-first served basis. As per the present procedure followed by the Corporation, the number of tractors allotted by the Government of India is divided by the numbe r

of the districts in the State equally. Keeping in view the huge demand for tractors in the Nagarjunasagar Project area, the Corporation has further divided Guntur and Nalgonda district each into two districts for purpose of allotment of tractors.

4. Clause (c): Under the Bank's scheme of Agricultural Finance, it is possible for the State Bank of India to entertain loan applications from agriculturists for purchase of tractors from the Andhra Pradesh State Agro Industries Corporation and to disburse the loans sanctioned as soon as the tractors are delivered by the Corporation to the concerned borrowers. Upto the end of 31-1-1970, the State Bank of India sanctioned loans and disbursed to 26 applicants. Loans have been sanctioned to 6 but not disbursed as on that date, pending delivery of tractors by the Corporation. The Corporation, however, does not show any special preference to the persons who obtain loans from Commercial Banks.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు:— అధ్యక్షా, ఈ ఫారిన్ ట్రాక్టర్సు సంవత్సరానికి మన రాష్ట్రానికి యెన్ని వస్తున్నవి? లేక 3 మాసాల కొకసారి వస్తున్నవా? జిల్లాలు అన్నింటికి సమానముగా యిస్తున్నారా? లేక దరఖాస్తులను బట్టి పెర్సంటేజ్ బేసిస్‌పైన యిస్తున్నారా?

శ్రీ రామచంద్రరావు కళ్యాణి:— ప్రతి జిల్లాకు సమానముగానే యిస్తున్నాము. సంవత్సరానికి యెన్ని వస్తాయనే ఇన్‌ఫర్మేషన్ మాకు లేదు. ప్రతి స్టేటుకు వారే సప్లయి చేస్తున్నారు. వారు యెట్లా యిస్తే అట్లాగే మనము సప్లయి చేస్తున్నాము.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు:— అన్ని జిల్లాలకు సమానముగా యిస్తున్నామంటున్నారు. నల్గొండ, గుంటూరు జిల్లాలకు యెక్కువగా యిస్తూ, దరఖాస్తులు యెక్కువగా వున్నప్పటికి పశ్చిమ గోదావరి జిల్లాకు తక్కువ యివ్వడానికి కారణమేమి?

శ్రీ రామచంద్రరావు కళ్యాణి:— అది ప్రాజెక్టు ఏరియా కాబట్టి బరాబర్ యిస్తున్నాము, ఎక్కువ యిచ్చే విషయము యేమీలేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— అధ్యక్షా, వచ్చిన ట్రాక్టర్సు పనిచేయనందున రైతులు నష్టపడి యేమి చేయలేని పరిస్థితిలో వున్నారు. రిపేరు చేసినా అప్పుడే చెడిపోతున్నవి. సెంట్రల్ గవర్నమెంటుకు యేమి వ్రాశారు? ఎన్ని ట్రాక్టర్సు పనికి రాకుండా పోయినవి? క్రొత్త ట్రాక్టర్సు యెన్ని తెప్పించారు? రష్యన్ ట్రాక్టర్స్ యెన్ని వచ్చినవి?

శ్రీ రామచంద్రరావు కళ్యాణి:— ఆర్. యస్. 09 కి కొంత వ్యతిరేకత వుంది. డిఫెక్ట్సు ఉన్నవి. ఈస్టు జర్మనీనుంచి ఇంజనీర్సు వచ్చి రిపేర్సు చేస్తున్నారు. వేరే మెషీనర్ సప్లయి చేశారు. అది కూడా అండర్ ట్రయల్ ఉంది.

శ్రీ జి. లచ్చన్న:— ఇంజనీర్సు ఈస్టు జర్మనీనుంచి వచ్చి రిపేర్సు చేస్తున్నారంటున్నారు. ఎన్ని ట్రాక్టర్సు వచ్చిన వెంటనే రిపేరులోకి వచ్చినవి? వాటి ఖరీదు యెంత? రిపేరులో వున్నవి రిపేరు కాకపోతే దానికి డబ్బు వాపసు తెచ్చుకొనగలరా? ఎంత ఖరీదు కలిగిన ట్రాక్టర్స్ రిపేరులో పడివున్నవి?

Sri Ramachandra Rao Kalyani:—The R. S. 09 are the tractors which are under repair.

శ్రీ బి. రత్నసభాపతి:— అధ్యక్షా, ఆర్. యస్. 09 ట్రాక్టర్సు ఈస్టు జర్మనీ నుంచి తీసుకువచ్చారు. అసలు మన రాష్ట్రానికి యెన్ని వచ్చినవి? ఎంతమందికి యిచ్చారనే ఇన్‌ఫర్మేషన్ కావాలి. దేశము మొత్తముమీద గందరగోళముగా వుంది. ఈ ట్రాక్టర్సు పనిచేయలేదు కాబట్టి వాటిని గవర్నమెంటు వాపసు తీసుకొని, ఈస్ట్ జర్మనీకి యిచ్చివేసి ఏ జటాకో సప్లయిచేయాలనే కోరిక రైతులనుంచి వచ్చినదా? వస్తే గవర్నమెంటు ఏమి ఆలోచిస్తున్నారు ?

శ్రీ రామచంద్రరావు కళ్యాణి:— సెంట్రల్ గవర్నమెంటుకు వ్రాశాము. వారి నుంచి జవాబు రాలేదు. జవాబు వచ్చిన తరువాత చూస్తాము?

శ్రీ బి. రత్నసభాపతి:— ఎన్ని ట్రాక్టర్సు వచ్చినవి ? ఎన్ని రైతులకు ఇచ్చారు?

శ్రీ రామచంద్రరావు కళ్యాణి:— 166 ట్రాక్టర్సుని సప్లయి చేశాము. నాటిలో నుంచే వాపసు చేస్తున్నారు.

Sri B. Ratnasabhapathi:— Have they taken back the tractors which are out of order which are useless for the ryots now?

శ్రీ రామచంద్రరావు కళ్యాణి:— డిస్ట్రిక్టు మేనేజర్సు ఆఫీసులో తెచ్చిపెట్టారు. అవి అట్లాగే పడివున్నవి.

Sri B. Ratnasabhapathi :— What is the position? Are the ryots paid the money?

Sri K. Brahmananda Reddy :— Sir, it is still under correspondence with the Covernment of India. You know the tractors which were purchased from East Germany and supplied to the ryots have not been functioning well. Loats of repairs are required. Therefore, the Government of India also seem to have discussed this matter with those East German concerns, whoever they may be and they seem to have said that they are sending their Engineers, and other equipments etc., to repair those tractors and see that they are in order. Efforts are going on. We are also making representations to the Government of India that as these things are supplied to the farmers and they are not functioning properly. Naturally all the farmers are questioning us and asking for replacement or their money back, something like that. It is still under correspondence.

శ్రీ బి. రత్నసభాపతి:— చీఫ్ మినిస్టరుగారు చెప్పినదానిని బట్టి ఆలోచన చేస్తే దేశము మొత్తముమీద గోలగా వుంది. ఆంధ్రదేశములో చాలా ట్రాక్టర్లు సప్లయి చేశారు. Almost all the Tractors are out of order and no one is functioning. That is the information as far as my knowledge goes. I stand for correction, Sir. అందువలన యిప్పుడు రైతులకు చాలా నష్టము అవుతున్నది. డబ్బులు పెట్టినారు. ఫైనాన్షియల్ లిక్విడేషన్, ఫేస్ చేసే పరిస్థితిలో ఉన్నారు. So I request you to allow a detailed discussion on this. Le the Members have......

Mr. Speaker :— We will see, if time permits.

Sri B. Ratnasabhapathi :— If you want, I will give a notice under Rule 74.

Mr. Speaker :— I will consider.

శ్రీ యస్. జగన్నాధం (నరసన్నపేట):— డిపాజిట్ రు. 100 లు ఉండేది. రు. 1100 లు చేశామంటున్నారు. అట్లా చేయడానికి కారణం ఏమిటి ? ఆంధ్రదేశము లో సప్లయి చేయబడిన ట్రాక్టర్లు చాలావరకు బ్లాకుమార్కెట్‌లో పై రాష్ట్రాలకు పోతు న్నట్లు ప్రభుత్వ దృష్టికి వచ్చిందా ? వస్తే, దానిని అరికట్టడానికి చర్యలు తీసుకున్నారా ?

శ్రీ రామచందర్‌రావుకళ్యాణి :— రు. 1000 లకు పెంచాము భోగస్ మంది ఎన్‌రోల్ చేయరాదని చేశాము. బ్లాకుమార్కెట్ విషయం మాదృష్టికి రాలేదు.

శ్రీ జి. తిమ్మారెడ్డి:— అధ్యక్షా, సెంట్రల్ గవర్నమెంటుతో కరెస్పాండెన్స్ చేస్తు న్నామంటున్నారు. రిప్లైస్ చేయడం సంతోషం. కొంతమందికి యీ ట్రాక్టర్లు హైర్ పర్‌జేజన్ పైన యిచ్చారు, బాగాలేవు రెటురెన్ తీసుకొండి అంటే లీగల్ నోటీసు ఇస్తు న్నారు. అది స్టాప్ చేస్తారా ?

శ్రీ రామచంద్రరావుకళ్యాణి :— కంసిడరు చేస్తాము.

## AYACUT UNDER MUSI PROJECT

158—

*935 (1455-W) :- Sarvasri A. Madhava Rao, & V. Rama Rao:- Will the hon. Minister for Medium Irrigation and Flood Control be pleased to State :

(a) What is the proposed ayacut of land under Musi Project in Suryapet. Miryalaguda and Huzurnagar taluks ; and

(b) Whether the Government is aware that water is not available in several canals in the above said taluks ?

The Minister for Medium Irrigation (Sri R. Narapa Reddy) :—

| | | | |
|---|---|---|---|
| (a) | Suryapet Taluk | ... | 21,647 Acres. |
| | Miryalaguda Taluk | ... | 10,421 Acres. |
| | Huzurnagar Taluk | ... | Nil |

(b) Yes Sir. Due to interception of catchment area, and also drought conditions, the contemplated yield is not available as a result of which the tail end areas could not have adequate supply of water.

శ్రీ ఎ. మాధవరావు:— కాలువలు త్రవ్వినా కూడా ఒక్క బొట్టు నీరు లేకుండా వున్న పరిస్థితుంది. అది ప్రభుత్వానికిట్ రిప్రజెంట్ చేశారు. ఏమి చర్య తీసుకొన్నారు?

శ్రీ ఆర్. నారపరెడ్డి:— ఒక్క బొట్టు నీరు కూడా లేదనే ప్రసక్తి లేదు. కొంత ఏరియా కు సక్రమంగా నీరు అందడం లేదనేది ప్రభుత్వ దృష్టికి వచ్చింది. ఈ సంవత్స

రము కానికి సంబంధించి కార్యక్రమం చేపట్టడం జరిగింది. అందులో ముఖ్యంగా Strengthening of canals, construction of pipe culverts and 'regulating arrangements ఇవన్నీ చేయడం జరిగింది. అంతే గాకుండా, దాదాపు 8 లక్షల రూపాయల ఖర్చుతో యీ మరమ్మత్తులు అన్ని చేసి, యీ కాలువలు అన్ని సక్రమంగా చేయడానికి ఏర్పాటు చేయడం జరిగింది. రెండవ పంటకు నీరు యివ్వకుండా ఒకే పంటకునీరు యిచ్చే విధానం అమలు జరుపడంవల్ల యీ సంవత్సరం 35,400 ఎకరాలకు నీరు అందుతుంది.

శ్రీ భీమారెడ్డి నరసింహారెడ్డి (తుంగతుర్తి):-అధ్యక్షా, మొత్తం ఆయకట్టులో ఎన్ని ఎకరాలకు నీరు అందిస్తున్నది మంత్రిగారు చెప్పలేదు. మొత్తం ఆయకట్టు ఎంత? నీరు అందిస్తున్నది ఎంత? వందలు, వేల ఎకరాలలో వున్న జెయిల్ఎండు భూములకు నీరు అందించబడడం లేదు. ప్రాజెక్టు స్మాల్ కెపాసిటీ నీరుతో ఉన్నప్పటికీ అందించబడడం లేదు. ఆయకట్టు యెంత? నీరు యెంత? ఆ తేడా యెందుకువుంది?

శ్రీ ఆర్. నారపరెడ్డి:—మొత్తము ఆయకట్టు 41,500 యెకరాలు. ఈ సంవత్సరము 35,400 యెకరాలు నీరు అందించాము. మిగతా ఏరియాకు నీరు అందడంలేదు. ఆ ఏరియాకు సంబంధించి మూసీనది నీరు కాకుండా నాగార్జునసాగరు కాలువల ద్వారా లిఫ్టు ఇరిగేషన్ ద్వారా ఏర్పాటు చేయడానికి ఆలోచన జరుగుతుంది. త్వరలోనే ఆ స్కీము చేపట్టే అవకాశము వుంది.

## EXCAVATION OF CANALS FOR AKERU RIVER

159—

*896 (1450-U) Q.— Sri C. Janga Reddy :— Will the hon. Minister for Irrigation be pleased to state :

(a) whether it is a fact that canals have not been excavated after constructing Anicut over Akeru river, near Kommulavancha in Manukota taluk, Warangal District :

(b) if so, the reasons therefor ;

(c) When the said anicut has been constructed ; and

(d) the amount of expenditure incurred towards the construction of the said anicut ?

The Minister for Minor Irrigation (Sri V. Purushotham Reddy) :

(a) Yes, Sir.

(b) The amount provided for the excavation of canals in the original estimate has gone up from Rs. 68,600/- to Rs. 4,23,300/-. The revised estimate has been prepared and it is pending with the Superintending Engineer P.W.D, Warangal Circle.

(c) The work on the anicut was completed in June, 1969, except for small concrete work to be attended to.

(d) Rs. 7,13,013-51 N.P.

శ్రీ సి. జంగారెడ్డి:— అధ్యక్షా, ఈ డాము, జూన్ 1969 నాటికే కంప్లీటు అయిందన్నారు, జూన్ పోయింది, 70 జూన్ పోయింది. ఈ సంవత్సరం బడ్జెటులో కూడా ప్రొవైడు చేయలేదు. పైన ఏమో నీరు లేదన్నారు. ఇక్కడ అనకట్ట కట్టినారు. నీరువుంది. కాని కాలువలు లేవు. ప్రభుత్వ యంత్రాంగం యెట్లా వుందో చూడండి. కనీసం ఈ సంవత్సరం బడ్జెటులో అయినా కాలువల కొరకు ప్రొవైడు చేయడానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ వి. పురుషోత్తమరెడ్డి (వర్ధన్నపేట):— ఈ సంవత్సరము ఏప్రిల్ మాసములో కాలువల గురించి టెండర్సు పిలిచాము కంట్రాక్టర్సు యెవరు రాలేదు. రివైజుడు ఎస్టిమేట్సు జరుగుతున్నాయి అది కాగానే పిలుస్తాము.

శ్రీ సి. జంగారెడ్డి:— కంట్రాక్టర్సు రాకపోవడానికి కారణం ఏమిటి ?

శ్రీ వి. పురుషోత్తమరెడ్డి:-కంట్రాక్టర్సు రానికారణం మేము ఏమి చెప్పగలము?

శ్రీ సి. జంగారెడ్డి:-కంట్రాక్టర్సు రాకపోతే ప్రభుత్వం స్వయంగా చేపట్టవచ్చుగదా!

## AUCTION OF FISH IN CHEMBEDU PEDDACHERVU

160—

*889 (1449-Y) Q.— Sri R. Satyanarayana Raju :— Will the hon. Minister for Fisheries and Ports be pleased to state :

(a) the income derived by the Government during 1966-67, 1967-68, 1968-69 by Mahsoll auction of the Fish in Chembedu Peddachervu in Srikalahasti Taluk, Chittoor Dist.

(b) the objection for collecting the fish produce in the said tank through the department and derive more revenue thereby ; and

(c) the number of fishseed supplied by the department to the said tank during the above three years and the amount of expenditure incurred therefor ?

Minister for Fisheries (Sri S.R.A,S. Appalanaidu) :

(a) Rs. 705/- for the three years at Rs. 235/- per year.

(b) If departmental fishing is conducted, the expenditure will be very heavy when compared to the receipts realised. As such, it is not economical to conduct departmental fishing in the tank.

(c) 5000 fish seed were supplied by the Department to the said tank and its cost, including transport charges, works out to Rs. 90-75 P.

ఏ. సంవత్సరానికి రు. 235 ల చొప్పున మూడు సంవత్సరాలకు రు. 705 లు ఆదాయం లభించింది.

బి. ఈ శాఖ చేపలు సేకరించే పనిని చేపట్టినట్లయితే, వానివల్ల లభించే ఆదాయముకంటె ఖర్చు యెక్కువ కాగలదని, అందుచేత చెఱువులో చేపలు సేకరించే పనిని ఈ శాఖ చేపట్టడంలేదు.

సి. ఈ శాఖ సదరు చెఱువుకు 5000 ల చేపపిల్లలను సరఫరా చేసింది.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు:— రు. 235 లు అని చెప్పారు. చాలా తక్కువ గావుంది ఆదాయం. చేప పిల్లలను వేసి, పెంచి, సరఫరా చేయడంద్వారా అధికంగా వస్తుందిగదా ! పంచాయితికి సప్లయి చేయడము ద్వారా యెక్కువ ఇన్కం రావాలి. తక్కువ రావడానికి కారణము ఏమిటీ ?

శ్రీ యస్. ఆర్. ఏ. యస్. అప్పలనాయుడు:— అధ్యక్షా, ఎక్కడైతే ఫిషర్ మెన్ కో-ఆపరేటివు సొసైటీస్ వుంటాయో; వాటికి ఆపరేజి పద్ధతిమీద ఈ ప్రభుత్వం యొక్క చెఱువులు లీజుకు యివ్వబడుతాయి. సొసైటీస్ లేనిచోట పంచాయతీలకు కోరినట్లయితే, లీజుకు యివ్వబడుతాయి, పంచాయతీలు కూడా తీసుకొనకపోతే వీటిని ప్రభుత్వము ఆక్షన్ వేస్తుంది.

## ANNOUNCEMENT

re : Panal of Chairman.

Mr. Speaker :— I am to announce to the House that I have nominated the following Members to the panel of the Chairman for the Fifth Session.

1. Sri G. Venkata Reddy
2. Sri K. Ramanatham
3. Dr. T. S. Murthy
4. Sri Ahmed Hussain.

శ్రీ జి. లచ్చన్న:- మా స్వతంత్రపార్టీకి త్రీ హైమ్స్‌నుండి పానల్ ఆఫ్ చైర్మన్‌లో ఛాన్సు లేకుండా పోతున్నది.

మిస్టర్ స్పీకర్:— చెప్పివుంటే తీసుకొందును.

శ్రీ జి. లచ్చన్న:— తమరికి తెలియనివారు ఎవరు ఉన్నారు? త్రీ హైమ్స్ నుండి చేయడంలేదు.

మిస్టర్ స్పీకర్:— తప్పకుండా చేస్తాను.

## POINT OF INFORMATION

re : alleged atrocities of landlords of Benapuram

Mr. Speaker :— There is an adjournment motion given notice of by Sri Ch. RajeswaraRao and others which reads as follows :

"The serious situation arising from the atrocities of the landlords in Benapuram village in Khammam District resulting in murders and finally firing on 30-11-1970 at Benapuram village by the police.

Sri K. Brahmananda Reddy :— I would only submit that the Home Minister is not here. He is in the conference of the senior police officers. So, this may be taken up on Monday.

శ్రీ బి. నరసింహారెడ్డి:— అధ్యక్షా, అక్కడ ఒక సంవత్సరము నుండి హత్యలు జరుగుతున్నాయి. పోలీసు వాళ్ళు సర్కిల్ ఇన్‌స్పెక్టరు తో సహా పక్షపాతముగా వ్యవహరిస్తున్నారని అనేక సార్లు ఫిర్యాదులు చేసినను, తగిన చర్యలు తీసుకోనందువల్ల రెండు గ్రామములలో నాలుగు హత్యలు జరిగినవి. ఇటీవల మొన్న 30వ తేదీన అక్కడ పోలీసు ఫైరింగ్ జరిగింది. పోలీసు స్టేషన్ ముందే, అక్కడ స్థానిక పెత్తందార్లుగా చెలామణి అవుతున్నవారు. ఒక అతనిని ప్రత్యేకముగా కొడుతూ ఉంటే, పోలీసు వారు చూస్తూ ఊరుకోవడము, జనము అక్కడ ప్రోగు అయ్యే సరికి, వారిమీద పోలీసు వాళ్ళు ఆకస్మికముగా కాల్పులు జరిపారు అంతకు క్రితము దెబ్బలు కొడుతున్న వారి మీద మాత్రము పోలీసు వారు జోక్యము తీసుకోలేదు. ఇందులో 12 మంది గాయపడ్డారు. ఇది గత ఒక సంవత్సరమునుంచి పరిణామము చెందుతున్న పరిస్థితి. అందువల్ల ఇదిసీరియస్ సిట్యుయేషన్‌గా తయారుఅయినది. కాబట్టిదీనినిఅడ్‌జర్న్‌మెంటుమోషన్‌గా స్వీకరించి, ఈ సమస్యపై న్యాయము జరగాలని కోరుతూ శాంతి భద్రతలను మొత్తము రాష్ట్రములో స్థాపించడములో, కీర్తి ప్రత్యేక ఘనత చెప్పుకొనేటటువంటి హోంమంత్రి గారి హోం డిస్ట్రిక్టులోనే ఈ శాంతి భద్రతలు, ఈ ఆందోళనను చూచినట్లయితే వారు చెప్పుకొనేటువంటి దానికి అర్థము ఏమున్నది ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— వారు చెప్పిన దాంట్లోనే కేసు లేదండీ. సంవత్సరం నుంచి జరుగుతునే ఉన్నాయనే క్లాజ్‌కు విలువ ఏమిటీ ?

Mr. Spaker:— It is not admissible under Rule 63. I am admitting it under Rule 74.

## BUSINESS OF THE HOUSE

శ్రీ జి. లచ్చన్న:— కండిషన్స్ గురించి కాల్ అటెన్షన్ నోటీసు ఇచ్చాను. స్పీకరుగారు డైరెక్షన్ యిచ్చి దానిమీద డిస్‌అలౌడ్ అన్నారు. వుడ్ ఫర్‌చేజ్, డ్రాష్టు కండిషన్స్ దేశములో...

మిస్టర్ స్పీకరు:— మీరు యెప్పుడు యిచ్చారు ?

శ్రీ జి. లచ్చన్న:— మొన్న 30వ తేదీన యిచ్చాను.

మిస్టర్ స్పీకరు:— మరి ఎన్‌డోర్స్‌మెంటు యెప్పుడు వచ్చినది ?

శ్రీ జి. లచ్చన్న:— ఇవాళ యిప్పుడే వచ్చింది సార్.

మిస్టర్ స్పీకరు:—నాకు తెలియదు. బహుశా డిప్యూటీ స్పీకరుగారు జారీచేసారో. లేక నేనే జారీచేసానో జ్ఞాపకములేదు. I will consult about it.

శ్రీ జి. లచ్చన్న:— మొత్తముమీద సంతకము డిప్యూటీ స్పీకరుగారు పెట్టి ఉండవచ్చును. ఆఫీసువాళ్ళు నోట్ పెట్టిఉండవచ్చు. ఆఫీసు నోట్ మీకు చెప్పకుండా పెట్టేస్తూ వుంటారు సార్ వాళ్ళు.

మిస్టర్ స్పీకరు:— కాపీ ఏవిధముగా జరిగినదో నాకూ తెలియదు. I will examine.

శ్రీ పి. సుబ్బయ్య:— డ్రాట్ కండిషన్స్ గురించి నేను ఒకప్రశ్న ఇచ్చాను. అది అలా అయినది. టైం ఫిక్స్ చేయలేదు. దానితో యిదికూడా చూస్తే సరిపోతుంది కదా ?

మిస్టర్ స్పీకరు:— చేస్తాను.

Sri C. V. K. Rao:— Can I draw your attention to the fact that particularly in Chittoor Sub Jail the under trail prisoners were shot.

Mr. Speaker:—Sri Sivaiah has already given a notice. Sarvasri B. Narasimha Reddy, N. Raghava Reddy, R. Satyanarayana Raju, K. Eswara Reddy, Md. Rajab Ali, G. Sivaiah and Poola Subbaiah gave notice for an adjournment motion under rule 63 of the Andhra Pradesh Legislative Assembly Rules for the purpose of discussing a definite matter of urgent public importance, namely :

> "Nominations date for filing nominations to Regetta village panchayat fixed was on 13-11-1970. Polling was on 24-11-1970. Candidates belonging to Communist Party of India (Marxist) and Communist Party of India filed their nominations on the day fixed for nomiaations. Immediately nominations were filed, a big contingent reserve police under the leadership of Circle Inspector, Nalgonda and three Sub-Inspectors rushed to the village Regetta and arrested the candidates, proposers and seconders belonging to CPI (M) and CPI and shifted them to District Jail, Nalgonda and they were released after the polling was over on 25-11-70. This was done with a view to defeat the said candidates in the Panchayat election and done at the instance of Chairman, Zilla Parishad, Nalgonda.

This is a grave matter threatening the vitals of democracy, causing serious doubts and apprehensions at the role oft he police.

Hence it is a matter of urgent public importance."

శ్రీ బి. నరసింహారెడ్డి:— అధ్యక్షా, యీ రోజు పంచాయితీసమితి అధ్యక్షుని ఎన్నికరోజు అయిఉన్నది. దానిని దృష్టిలో పెట్టుకొని ఆ సమితి కొంత మార్జినల్‌గా ఉన్నదని, దానిపైన కేంద్రీకరించి, నామినేషన్ వేసుకోనే అభ్యర్థుంతో సహా అరెస్టుచేసి అనేక ఫాల్స్ కేసెస్ పెట్టి మొత్తము పార్టీని దెబ్బతీయాలని, కావాలని వాళ్ళు ఉల్లంఘించారని చేస్తే, చివరకు ప్రజలు యిన్నిజరిగినా యిక్కడ మా పార్టీనే గెలిపించారు. దానిని బట్టి వారుచేసిన దుర్మార్గము ఏ స్థాయికి చేరుకొన్నదో చెప్పడమనేదే నా ఉద్దేశ్యము. ఇలాంటివి నల్గొండ, ఖమ్మం జిల్లాలలో వరుసగా జరుగుతున్నాయి. దీనిని యెప్పుడో అత్యవసర సమస్యగా చేర్చి తగుచర్య తీసుకొంటే యీ సమస్యా పరిష్కారము అవుతుందని, ప్రతిసమావేశము సందర్భముగా, యీ పోలీసుల దౌర్జన్యములు ఖూన్యాముల హత్యలు విషయములు చెప్పిచెప్పి మాకు చాలా విసుగు వస్తున్నది. దీనికి జనము ఎదుర్కొనే ఒక చర్య తీసుకోవాలని మా కోరిక. దీనికి తగిన వ్యవధిని కల్పించాలి.

మిస్టర్ స్పీకరు:- రాజేశ్వరరావుగారు యీ సందర్భములోనే ఒక అడ్జర్న్‌మెంటు మోషన్‌కు నోటీసు యిచ్చారు. ఇదికూడా రూల్ 74 క్రింద అడ్మిట్ చేసి రెండూ కలిపి చేయదలచాను. I will call it upon 2 or 3 days.

శ్రీ పి. సుబ్బయ్య:— రూల్ 74 క్రింద కాకుండా దానిని అడ్జర్న్‌మెంటు మోషన్ క్రింద తీసుకోవాలి.

Mr. Speaker :— Mr. Rajeswara Rao has given under Rule 74. I am admitting this also under Rule 74.

శ్రీ పి. సుబ్బయ్య:— అసలు మనము డెమొక్రసీకి స్వస్తిచెప్పినట్లు అర్థము అవుతున్నది. ఎలక్షన్‌లో నామినేషన్ చేసేవాళ్ళను పట్టుకొని అరెస్టు చేయడము జరిగితే యెక్కడా కూడా ఎలక్షన్ ఉండనే ఉండదు. సీరియస్ పబ్లిక్ ఇంపార్టెంట్ మేటర్‌గా తీసుకొని చర్చ జరగాలి.

Sri G. Sivaiah :— I have given notice on 1–12–1970. There are 9 political prisoners in Chittoor Sub Jail. They are imprisoned for the last $1\frac{1}{2}$ years.

Mr. Speaker:— If I remember correct you gave the notice just now. I will go through the whole thing. We will consider on Monday.

Sri G. Sivaiah :— It has been reported in the press. They are not properly fed eversince they are arrested. They are not given decent food i. e., food permitted by the Jail authorities.

One was shot dead. Three are in dangerous condition. When Government shoot us, should we keep quiet ?

Mr. Speaker :— It is one of the persons belonging to your constituency. That is why I will certainly consider it day after tomorrow.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి:— అధ్యక్షా, ఫామిలీ సెంటర్సును యీ ప్రభుత్వము ఎందుకు అబాలిష్ చేయవలసివచ్చినది. రెండవది, మరి వాళ్ళనందరిని అన్ యెంప్లాయిస్‌గా చేసినట్లేగా ?

Mr. Speaker :— The concerned minister is not here.

Smt. J. Iswari Bai :— From the very beginning he is not here.

Dr. T. S. Murthy :— The working of the Directorate of Medical and Health Services is not quite satisfactory. There are also many complaints. But some how privilege motion is to be given. In what form should I give, Sir.

Mr. Speaker :— Please give notice and we will consider about it.

Sri K. Brahmananda Reddy :— There is ample opportunity during Budget Session.

[illegible] Chief Minister may anwer.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— అట్లా అడిగితే యెట్లాఅండీ? కాస్త వ్రాసియిస్తే సమాధానము యేదయినా చెపుతాము. ఫామిలీ సెంటర్సు యేమీ తీసివేయలేదు. ఫామిలీ ప్లానింగు సెంటర్సులో కొంత యేమయినా అది ఉన్నదేమో.

Dr. T. S. Murthi :— Sir, the working of the Directorate of Health and Medical Services is absolutely deplorable. There are so many things which I want to bring io the notice of the House and there are issues of privilege also involved. Somehow I am reluctant to bring notices of privilege and I really do not know in what form to bring it.

Mr. Speaker :— Please give notice and I will consider.

Sri K. Brahmananda Reddy :— There will be ample opportunity during the budget session. (Cries of 'no', 'no')

శ్రీ పి. సుబ్బియ్య:— ఇది చాలా ముఖ్యమైనది. పబ్లిక్ హెల్తుకు సంబంధించినది. ఇప్పుడు అవకాశం యివ్వాలి.

Mr. Speaker :— I have asked Dr. Murthi to give notice.

శ్రీ జి. లచ్చన్న:- డిప్యూటీ స్పీకరుగారికి సబ్జక్ట్సు ఫర్ డిబేట్ ఇన్ ది హౌస్— గురించి క్రిందటి మీటింగ్సులో యిచ్చాము. ఆ లిస్టు తీసుకొన్నారు. చీఫ్ మినిస్టరుగారితో కన్‌సల్ట్‌చేసి బిజినెస్ అడ్వయిజరీ కమిటీలోపెట్టి డెసిషన్ తీసుకొంటామన్నారు.

Mr. Speaker :— The Business Advisory Committee is meeting on 7-12-1970.

శ్రీ కె. మునిస్వామి:— అధ్యక్షా, ఫస్టునుంచి నెల్లూరు జిల్లాలో, చిత్తూరు జిల్లాలో శిస్తులు కలెక్టుచేయడానికి స్పెషల్ ఆర్డర్సు యిచ్చి స్పెషల్ డ్రైవ్ చేస్తున్నట్లు తెలిసింది. అక్కడ వర్షాలు ఆలస్యంగాపడి నాట్లు లేటుగా వేశారు. డెల్టా ప్రాంతంలో హార్‌వెస్టు వచ్చింది కాబట్టి అది దృష్టిలో పెట్టుకొని యిక్కడకూడా వసూళ్ళకు ఆర్డరు యిచ్చారేమో. మా ఏరియాలో మార్చి ఏప్రిల్ వరకు హార్‌వెస్టు అవుతుంది. శిస్తువసూళ్ళు అప్పటికి పోస్టుపోన్ చేయాలి.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు:— అధ్యక్షా, పశ్చిమ గోదావరిజిల్లా నర్సాపురం మునిసిపాలిటీలో దాదాపు 12 పాఠశాలలు ఎక్స్ డిస్ట్రిక్టు బోర్డు స్కూల్స్ మూసేస్తున్నారు. ఆ ఉపాధ్యాయులను రిట్రెంచ్ చేయడానికి నోటీసు యిచ్చారు. దానిని గురించి నేను ఈ అసెంబ్లీ సమావేశం ప్రారంభంకాకముందు 74 క్రింద నోటీసు పంపాము. 10 రోజులు అయినది. ఇది వెంటనే తీసుకొని ప్రభుత్వం టెలిగ్రాం పంపి టీచర్లను రిట్రెంచ్ చేయకుండా ఆపివుంచాలని మీ ద్వారా ప్రభుత్వదృష్టికి తెస్తున్నాను.

Mr. Speaker :— I will see that it is called in 2 or 3 days.

శ్రీ పి. సుబ్బియ్య:— అధ్యక్షా, రెవిన్యూ మంత్రిగారు మొన్న చెబుతూ కె. సి. కెనాల్‌క్రింద పెనాల్టీస్ ఆపుచేస్తామని చెప్పారు. కాని పెనాల్టీస్ వసూళ్ళకు స్టాండింగ్ క్రాప్ అటాచ్ చేస్తున్నారు. 10 వేలు పెనాల్టీస్‌క్రింద స్టాండింగ్ క్రాప్ అటాచ్‌చేసి రైతులకు యిబ్బందులు కలుగజేస్తున్నారు. మంత్రిగారు చెప్పింది అమలుజరిగేట్లు చూడాలి.

Mr. Speaker :— The Revenue Minister is not in the House. You can raise it day after tomorrow when he is in the House.

Sri C.V.K. Rao :— I have given notice of privilege motion on the question of contempt being committed to the Estimates Committee, by the General Administration Department as well as by the Officer in charge of the Andhra Pradesh Guest House.

Mr. Speaker :— I have called for the explanation of the persons concerned. After getting the explanation of the persons concerned, let us see what is to be done in this matter.

Sri C.V.K. Rao :— Can we have it on Monday ?

Mr. Speaker :— The persons responsible are in Delhi and it may take 4 or 5 days or even a week. After getting the explanation of those persons, let us consider it.

Sri C.V.K. Rao :— Sir, according to Rule 177 of the Business Rules, the matter that is raised as a matter of privilege should be announced in the House and then the relevant information called from the Government.

Mr. Speaker :— The matter is not disposed of ; it will come before the House ; before it is taken in the House I want to get explanation of the persons concerned.

Sri C.V.K. Rao :— The session may close and then they may delay it.

Mr. Speaker :— I will see that it is disposed of quickly.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— ఎస్టిమేట్సు కమిటీ వెళ్ళినప్పుడు అందరినీ వాకిట్లో కూర్చోపెట్టి లోపలకు పోనివ్వలేదు. చీఫ్ సెక్రెటరీతో మాట్లాడిన తర్వాత అప్పుడు రమ్మనిచెప్పే దుస్థితి పట్టింది. ఆ గెస్టుహౌసు మంత్రులకేనా అనేది తేల్చాలి. మొన్న కృష్ణమూర్తి నాయుడుగారు జైహింద్ ప్రెస్‌కు సంబంధించిన వివరాలు టేబుల్ మీద పెట్టిస్తామని చెప్పారు. అదేమైనది ?

Sri V. Krishnamurthi Naidu :— Sir, I have got the statement to be placed on the table of the House. If you permit me, I will place it.

Mr. Speaker :— Yes.

## POINTS OF INFORMATION

### re : Holding meetings of Zilla Parishad Standing Committees when the Assembly is meeting.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— అధ్యక్షా, గుంటూరుజిల్లా పరిషత్తుస్టాండింగు కమిటీ 8-12-70 న వేశారు. అందులో మేము అసెంబ్లీ మెంబర్సుము ఉన్నప్పుడు ఆ కమిటీ సమావేశాలు అసెంబ్లీ అయిన తరువాత వేయమని చెప్పాము. కాని అసెంబ్లీ

సెషన్ టైములోనే వేస్తున్నారు. ఇదివరకు చాలసార్లు యిక్కడ చెప్పాము. ప్రభుత్వం ఇన్స్ట్రక్షన్స్ పంపలేదా ?

Mr. Speaker :— Evidently they do not want you to attend the Zilla Parishad meetings.

శ్రీ వి. సి. కేశవరావు:- అసెంబ్లీ సమావేశం ఉందని తెలిసి కూడ జిల్లా పరిషత్తు మీటింగు స్టాండింగు కమిటీ మీటింగు వేశారు. మేము అటెండ్ కాకుండా పోవడం అందులో ఉద్దేశమా ?

శ్రీ టి. రామస్వామి:— మేము కూడ జిల్లా పరిషత్తులకు ఇన్స్ట్రక్షన్స్ పదేపదే యిచ్చాము. అసెంబ్లీ టైములో దయచేసి వేయవద్దని చెప్పాము. I shall find out, sir.

మిస్టర్ స్పీకరు:- జిల్లా పరిషత్తుల చైర్మన్సుల అందరిని సమావేశ పరచి గట్టిగా చెప్పిచేయవచ్చును గదా ? వారిలో సంప్రదించి తేల్చుకోవడం మంచిది.

శ్రీ టి. రామస్వామి:— జిల్లా పరిషత్తుల అడ్మినిస్ట్రేషన్ కూడ నడవాలి. వారి డిఫికల్టీస్ వారికి ఉన్నవి. ఇన్ని మాసాలలో సమావేశం వేయకపోతే చైర్మన్‌సీజు అవుతాడు అర్జెంటు ఐటెమ్సు ఉండవచ్చును కూడ.

శ్రీ జి. లచ్చన్న:— జిల్లా పరిషత్తు మీటింగ్సుగాని, పంచాయితీ సమితీల మీటింగ్సుగాని జనరల్‌బాడీకి సంబంధించి - అర్జెంటు మేటర్సు ఉంటే స్టాండింగు కమిటీస్‌వల్ల డిస్‌పోజ్ ఆఫ్ చేసుకొనవచ్చును. 3 మాసాల్లో ఒకసారి జిల్లాపరిషత్తు మీటింగు జరగాలి. కాని ఈ అసెంబ్లీమూడుమాసాలు నడిచేకాలం ఎప్పుడూలేదు. గవర్నమెంటు ఇన్స్ట్రక్షన్స్ అనేవి పాటించకపోవచ్చును. కనుక రూల్సును ఆమెండు చేసి శాసనసభాకాలంలో కాకుండ మిగతా కాలంలో మీటింగ్సు వేస్తే యిబ్బంది ఉండదు. రూల్సు అమెండ్ చేస్తారా ?

Mr. Speaker :— (To the Minister for Panchayati Raj) you call a conference of Zilla Parishad Chairman and Leaders of Parties in this House and then come to a decision.

Sri T. Ramaswami :— I requested the President of Chamber of Municipal Councils for a meeting and at that time I will invite Leaders of Parties also. Zilla Parishad Chairman Conference జనవరిలో పిలవాలనుకుంటున్నాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— స్టాండింగు కమిటీస్ మీటింగ్సు వేసేది కలెక్టరు. జిల్లా పరిషత్తు మీటింగ్సు వేసేది జిల్లా పరిషత్తు చైర్మన్. కలెక్టరు ఇన్స్ట్రక్షన్స్ ఎందుకు యివ్వలేదు? గవర్నమెంటు ఇన్స్ట్రక్షన్స్ కలెక్టర్సు పాటించే బాధ్యత లేదా ?

శ్రీ టి. రామస్వామి:— తప్పకుండ కలెక్టరుకు ఇన్స్ట్రక్షన్ యిస్తాము. మనం ఎప్పుడు మీట్ అయ్యేది వారికి తెలియక పోవచ్చును. వారు కూడ 14 రోజుల నోటీసు యివ్వాలి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— మన మీటింగ్సు అనౌన్స్ చేసినప్పుడు కాపీలు జిల్లా పరిషత్తులకు పంపాలి.

శ్రీ టి. రామస్వామి:— ఏర్పాటు చేస్తాము.

శ్రీ జి. వెంకటరెడ్డి (పరచూరు):—స్టాండింగు కమిటీ మీటింగులు కలెక్టరువేసినా చైర్‌మన్ వేసినా, ఎక్కడ ఇబ్బంది వస్తుందంటే - తీరా అసెంబ్లీ సమావేశాల సమయానికి రెండు నెలలో, మూడు నెలలో పూర్తి అవటం జరుగుతున్నది. ఒంగోలుకు సంబంధించి ఎందుకు వేశారని ఆ చైర్‌మన్‌ను అడిగితే - అసెంబ్లీ సమావేశాలు ఉన్నవని తెలిసికూడ వేయవలసి వచ్చింది, రెండు నెలలుగాని, మూడు నెలలుగాని లేప్స్ అయితే కష్టం వస్తుందికదా, అందుచేత వేశాము - అని అంటున్నారు. అందుచేత అసెంబ్లీ సమావేశాలు జరుగు తున్నప్పుడు యీ రెండు మూడు నెలలు దాటినా ఫరవాలేదు అని రూల్సు అమెండుచేసి పంపిస్తేతప్ప ఎప్పటికి యీ ఇబ్బంది ఉంటుంది. రెండునెలలు దాటినపుడు తప్పనిసరిగా వేయవలసి వస్తుంది. అది వారి తప్పు అని కూడ చెప్పటానికి వీలులేదు. అది సవరిస్తే బాగుంటుంది.

re : Reservation of seats to M.L.As. in Ravindra Bharati.

శ్రీ బి. నిరంజనరావు (మల్లేశ్వరం):— అధ్యక్షా, రవీంద్రభారతిలో ప్రోగ్రామ్సు జరుగుతూ ఉంటాయి. యం. ఆర్. అప్పారావుగారు మంత్రిగా ఉండగా 50, 60 సీట్సు యం. యల్. ఏ. లకు ఇచ్చే ఏర్పాటు చేశారు. తర్వాత అది ఫాలో కావటం లేదు. ఇప్పుడు యం. యల్. ఏ. లు వెడితే వారు సదుపాయం చేయటంలేదు. మంత్రిగారు - కనీసం ఇక్కడ సెషన్స్ జరుగుతున్నప్పుడైనా - యం. యల్. ఏ. లు పోవడానికి - లోగడ ఏర్పాటు చేసినట్లు చేస్తే బాగుంటుంది కదా.

శ్రీ ఎ. వాసుదేవరావు:— రోడామేస్త్రిగారు వచ్చినప్పుడు చెబితే బాగుంటుంది.

re : Allotment of staff to Ongole and Nellore Districts.

శ్రీ యస్. వేమయ్య:— ఒంగోలు జిల్లా కొత్తగా ప్రారంభం అయింది. నెల్లూరు జిల్లానుండి విడిపోవటం వల్ల అక్కడఉన్న ఉపాధ్యాయులు, గుమాస్తాలు, నెల్లూరు జిల్లాకు పోయేవారు ఎవరు, యీ జిల్లాకు పోయేవారు ఎవరు, అన్నది - వారి ఆప్షన్ గురించి - తర్వాత చెబుతాము అన్నారు. ఆ నిర్ణయం జరగనందువల్ల ఉద్యోగస్థులు, టీచర్స్ చాలా బాధపడుతున్నారు. ఉద్యోగస్థులు ఏ జిల్లాలో వారు ఆ జిల్లాలో ఉండదలచుకొన్న వారికి ఇచ్చే పరిస్థితి ఇంతవరకు జరగలేదు. ఆ విషయంలో వెంటనే నిర్ణయం చేసి నెల్లూరు జిల్లాలో ఉన్నవారిని నెల్లూరు జిల్లాలో, ఒంగోలు జిల్లాకు పోయేవారిని ఒంగోలు జిల్లాలో ఉండేటట్లు - త్వరగా ఆ సమస్య పరిష్కారం చేయాలి. ఇతర ఎడ్మినిస్ట్రేటివ్ డిఫికల్‌టీస్ ఉన్నవి. అది ఒంగోలు కలెక్టరు డిసైడ్ చేయాలా, నెల్లూరు కలెక్టరు డిసైడ్ చేయాలా - అన్న తకరారుతో అడ్డుపడి ఉంది. అనేక మంది ఆఫీసర్సు తేల్చుకోలేక సెలవు పెట్టి పోయారు. అది త్వరగా పరిష్కారం చేస్తారా ?

శ్రీ జి. రామస్వామి:— ఒక జిల్లానుండి ఇంకోజిల్లాకు మార్చాలంటే అది గవర్నమెంటు మార్చాలి. ఆ కలెక్టరుగాని, యీ కలెక్టరుగాని చేయటానికి అధికారం లేదు. ఆ కేసెస్ ఏవైనా ఉంటే మా దృష్టికి తీసుకువస్తే తప్పకుండా ఆలోచిస్తాము.

(Mr. Deputy Speaker in the Chair)

re :— Further education of Livestock Inspectors

శ్రీ వై. సూర్యనారాయణమూర్తి (పిఠాపురం):— అధ్యక్షా, ఒక క్లారిఫికేషన్ అండి. 3-12-70 న 108 వ ప్రశ్నలో పశువైద్య లైవ్‌స్టాక్ ఇన్స్‌పెక్టర్స్ వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్స్ కావటానికి ఫర్దర్ ఎడ్యుకేషన్ ఇచ్చే విషయం గురించి — రాఘవ రెడ్డిగారు — సెంట్రల్ గవర్నమెంటువారు సగభాగం డబ్బు ఇస్తుంటే మీరు ఎందుక చేయటంలేదు, అని మంత్రిగారిని అడిగితే — మంత్రిగారు అది ఏమి లేదని చెప్పారు. అపుడు జంగారెడ్డిగారు కలుగజేసుకొని "లేదు. డి. ఒ. లెటర్ ఆర్. ఒ. సి. నెం. 41520 — పి. ఐ. — 66 అనే పేరుతో డి. ఒ. లెటరు ఉన్నది, లేదని ఎందుకు చెబుతారు ?" అని అడిగారు. మంత్రిగారి వాదన కరెక్టా ? జంగారెడ్డిగారి వాదన కరెక్టా ? మేము యేమి అర్థం చేసుకోవాలి ? అది క్లారిఫై చేయలని కోరుతున్నాను.

శ్రీ కాకాని వెంకటరత్నం:- మూడవ తేది పశువైద్య లైవ్‌స్టాక్ ఇన్స్‌పెక్టర్సు గురించి ఒక ప్రశ్న అడిగారు. దానిలో ఐ. సి. ఆర్. ఇంకా ఏగ్రికల్చరు యూనివర్శిటీ వారి ఆలోచనలో ఉన్నదని చెప్పాను. దానికి, సెంట్రల్ గవర్నమెంట్‌వారు సగం యిస్తామంటే రాష్ట్ర ప్రభుత్వంవారు మెదలకుండా ఊరుకున్నారు, మీరు యెందుకు చేసుకోలేదు అని అడిగారు. అటువంటిది లేదని నేను జవాబు చెప్పాను. తర్వాత జంగారెడ్డిగారు "లేదని మీరు అంటారేమిటి. ఇదిగో నేను నెంబరు ఇస్తున్నాను" అని వారు ఒక నెంబరు ఇచ్చారు. ఆ నెంబరులో కూడ అదికాదు - దానికి సంబంధించింది లేదు. ఆ నెంబరు తమ ముందర కూడ పెట్టాము. ఇది వెటర్నరీ లైవ్‌స్టాక్ ఇన్స్‌పెక్టర్సుగురించి, ఇక్కడ ఉన్నటువంటి డిప్యూటీ డైరెక్టర్‌కు సంబంధించిన వ్యవహారం కాని, దానికి సంబంధించిన వ్యవహారం కాదు. అటువంటి నేరారోపణ యీ యొక్క సభలో, యీ హౌసులో జరిగినపుడు అది రైటు అయినదా, కాదా, అనే మంచి చెడు ఆలోచించకుండా. వారి ఇష్టంవచ్చినట్లు వారు మాట్లాడారు. దానిని గురించి యేమి చేయాలో తమరు ఆలోచించాలి.

శ్రీ యం. వెంకటనారాయణ (ఏలూరు):- ఈ సందర్భంలో మంత్రిగారు చెప్పిన ప్రకారం అది చాలా రాంగు రిపోర్టు ఇచ్చారు. సభను పెడత్రోవను పెట్టారు. ఇది బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజి క్రింద వస్తుందని నేను భావిస్తున్నాను. వారు ఇచ్చినటువంటి నెంబరు కలిగినటువంటి నోటిఫికేషన్ నా దగ్గర ఉంది. ఇది తమకు పంపిస్తున్నాను. దీనిని బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజి క్రింద తమరు ట్రీట్ చేయాలని కోరుతున్నాను.

మిస్టర్ డిప్యూటి స్పీకర్:— తమరు మోషన్ ఇవ్వాలి. నోటీసు ఇవ్వాలి.

## PAPAR LAID ON THE TABLE

G. O. Ms. No. 467, Panchayati Raj (Pts. III) dated 20-8-1970

Sri Thota Ramaswamy :— Sir, I beg to lay on the Table under sub-section (5) of section 217 of the Andhra Pradesh Gram Panchayats Act, 1964, a copy of G. O. Ms. No. 467, Panchayati Raj (Pts. III) dated 20-8-1970 and published at page 1 of Rules Supplement to Part-VII of the Andhra Pradesh Gazette dated 24-9-1970.

Mr. Speaker :— Paper laid on the Table.

## GOVERNMENT BILL

The Andhra Pradesh (Andhra area) Tenancy (Amendment) Bill, 1970
(As reported by the Joint Select Committee)

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య.— అధ్యక్షా, ఇప్పుడు యీబిల్లు తీసుకువచ్చారు. ఈ బిల్లు నిజంగా ప్రజలకు ఉపయోగపడేటట్లుగా లేకపోవటానికి కారణం, ప్రభుత్వానికి దీనిమీద ఎక్కువ శ్రద్ధలేదు. ఈ చట్టంలో సెక్షన్స్ 6, 10 ఉన్నవి. ఆ సెక్షన్సు 6, 10 లో ఇంతవరకు అమలు జరిగినటువంటిది చూస్తే—యీయాక్టు నిజంగా ప్రజలకు ఉపయోగం లేకుండా ఉండడానికే ప్రభుత్వం చేస్తున్నట్లు కనబడుతున్నది. తెలంగాణా ఏరియాలో చేసినటువంటి శాసనానికి వెనుక కొన్నిరికార్డు ఆఫ్ రైట్సు ఉన్నందువల్ల వారు నిలువగలిగారు. ఆంధ్ర ఏరియాలో చేసినటువంటిదానికి—ముందుగా ఆర్డినెన్సు పాస్ చేయటం, మేము బిల్లు తీసుకురాబోతున్నాము, హెచ్చరికగా ఉండమనటం ఉన్నటువంటి కాగితాలన్నీ ముందే కాజేసేయటం, చివరకు మూజువాణీకౌలుకు రికార్డు లేదని చెప్పటం వల్ల మొత్తమంతా దెబ్బతినటం జరిగింది. కేసులన్నీ లెక్క వేసుకోండి. అప్లికేషన్ ఫర్ సెక్షను అండర్ ది ఫీల్డ్సు — నర్సాపురం తాలూకాలో 586 అప్లికేషన్సు పెడితే అందులో సెక్షన్ 6 క్రింద 48; సెక్షను 8 క్రింద 35; 10 క్రింద 8; 13 క్రింద 446— అంటే టర్మినేషన్ ఆఫ్ టెనన్సీ—586 అప్లికేషన్సులో ఒక నర్సపూరు తాలూకాలో 466 ఎవిక్షన్స్, తెనాలి తాలూకాలో 678 ఉంటే 342 ఎవిక్షన్సు, నెల్లూరు తాలూకాలో 510 ఉంటే 192 ఎవిక్షన్సుకు దరఖాస్తు చేయటం జరిగింది. నాకు టెనెన్సీ ఇవ్వండి అని అడిగిన దరఖాస్తులు లేవు. ఫిక్సేషన్ ఆఫ్ రెంట్‌కు— 36 అప్లికేషన్సులో 4 వస్తే ఎవిక్షన్ ఆఫ్ టెనెంట్సు 16 వచ్చాయి. ఈ శాంపుల్ సర్వేనుబట్టి చూసినట్లయితే యీ యాక్టు వచ్చిన తర్వాత సామాన్య టెనెంటుకు మొత్తం ఖాళీ అయింది. ఇపుడు యీ బిల్లులో—ఇప్పటికే ఊస్టు అయిపోయిన టెనెంట్సుకు రక్షణ లేదు. కాని టెనెంట్సును వెళ్ళగొట్టి పొలం స్వాధీనపరచుకొన్నవారికి ఇమ్యూనిటీ వచ్చింది. నిజంగా టెనెంట్సును రక్షించాలనేది ప్రభుత్వానికి ఉన్నట్లయితే ఇది ఇంత డిలే ఎందుకు చేయవలసివచ్చింది ? సర్దుబాట్లు అన్నీ అయిపోయిన తర్వాత - తాము ఒక యాక్టు చేసి ప్రపంచానికి చూపించాలనే ఉద్దేశ్యంతో — ఇపుడు ప్రభుత్వం యీ బిల్లు తెచ్చినట్లు అగుపడుతున్నది. ఇది పీస్ ఆఫ్ ఎగ్జిబిషను తప్పితే — ఇది ఎఫెక్టివ్‌గా నడపటానికి కాదని మాత్రం బోధపడుతున్నది.

ఒక చోట ఒక రైతు నేను హక్కులో యున్నాను, పొలం యిప్పించాలి అని 146 మార్లు అప్లికేషన్ పెట్టుకొన్నాడు. అతనికి యిప్పించలేదు. నేను మా తాలూకాలో సంగతి చెపుతున్నాను. హసన్‌బాదు అనే గ్రామంలో మౌలా అనే అతను, నన్ను వెళ్ళగొట్టమంటున్నాడు, అయన బలంగా ఉన్నాడు, నన్ను కౌలులో ఉండేటటుల ప్రయత్నము చేయండి అని పెటిషను పెడితే మూడున్నర సంవత్సరాలు పెటిషను విచారించ డానికి పిలిచాడు. రోజూ పిలవడం, వెళ్ళమనడం. అవతల పార్టీ వాడు రాలేదు కనుక విచారణ లేదు అని చెప్పడం. ఈ పార్టీ రాకపోతే రాలేదు గనుక ఎగగొట్టుతాను అనేది. చివరకు పాపం, తాసిల్దారుకు రిలీఫ్ వచ్చింది. వాడు చచ్చిపోయాడు. అందు వల్ల విచారణ అవసరం లేకుండా పోయింది. ఇది ఉదాహరణకు చెపుతున్నాను. ఇట్లాం టివి చాల జరుగుతున్నాయి. వాన్నిటికి ఉద్దేశించుకోకుండా జరిగేది ఏమిటి అని ప్రశ్నిస్తున్నాను. దీనిలో కొన్ని మార్పులు చేశాము అన్నారు. మూడు పాయింట్లు ఉన్నాయి. 1. ఎండోమెంట్సు. 2. ఈనామ్ అబాలిషను యాక్టు. ఈనాం అబాలిషను యాక్టుకు సంబంధించి పార్థసారధిగారు ఎంక్వయిరీ చేసి యిచ్చిన రిపోర్టులో చాల వివ రాలు యిచ్చారు. ఎవరైనా టెనెన్సి కోసం పెటిషను పెడితే, యిదివరకు టేకెన్ ఓవర్ ఎస్టేటుగా ఉండేది, అది పోయి ఈనాం విలేజి అయింది కనుక ఈనాం క్రింద కన్వర్టు చేస్తున్నాము. ట్రిబ్యునల్ దగ్గరకు పొమ్మని పంపిస్తున్నారు. తాసిల్దారు వాళ్ల ఎప్పుడూ ల్యాండ్‌లార్డ్సుకు అనుకూలంగా జడ్జిమెంటు చెప్పడం, డిలే చేయడం తప్పితే టెనెంటుకు సంబంధించి చేయడం లేదు. కనుక గవర్నమెంటు ఏ ఉద్దేశ్యంతో చేసినదో, అదే ఉద్దేశ్యంతో గవర్నమెంటు మెషినరీ కూడ జరిగితేనే అది ప్రయోజనం అవుతుంది లేకపోతే లేదు. గోరంట్ల అనే అగ్రహారం యున్నది, ఆ అగ్రహారంలో వాళ్ల వ్యాజ్యం వేస్తే రైత్వారీ కాదు కనుక టెనెన్సీక్రింద రావాలి అన్నారు. టెనెన్సీ క్రిందకి వచ్చేటప్పటికి టెనెన్సీ క్రింద నీకు లేదు. అగ్రహారంగా ఉన్నది కనుక ఈనాం విలేజి క్రిందికి రమ్మన్నారు. ఈనాం విలేజికి అని అప్లికేషన్ పెట్టుకుంటే అతను రైత్వారీలో ఉన్నట్లయితే అక్యుపెన్సి రైట్‌తో అతనికి గాని, అతని కొడుకుకు గాని వచ్చేది. కాని కోర్టుకు వెళ్లేటప్పటికి నీవు పెట్టుకున్నావు గనుక నీ కొడుకుకు రావడానికి వీలులేదు, నీకు నేను యివ్వను అని అన్నాడు. కనుక ఏమి అయింది ? ఎస్టేటు అబాలిషను క్రింద రాలేదు. ఈనాం అబాలిషను యాక్టు క్రింద రాలేదు. టెనెన్సీ యాక్టు క్రింద రాలేదు. మనం చేసినది టెనెన్సి యాక్టు క్రింద రక్షణా, ఈనాం అబాలిషను యాక్టు క్రింద రక్షణా? నేను దీనికి సంబంధించిన జడ్జిమెంట్ కాపి కూడ చూపిస్తాను. అతనికి హక్కులేదని దానిలో వ్రాశారు. This benefit cannot be extended to his succetsor in in interest. అని చెప్పారు. సక్‌సెసర్ యింటరెస్టు అంటే రెండు ఉన్నాయి. నేను నా హక్కును యింకొకరికి ఒప్పజెప్పి వ్రాసియిస్తే అతను సక్‌సెసర్ యింటరెస్ట్ అవుతాడు. నేను చచ్చిపోతే నా కొడుకు కూడ సక్‌సెసర్ యింటరెస్ట్ అవుతాడు. నీవు సబ్‌లీజుకు యిచ్చావు గనుక చెల్లదు అంటే నేను ఒప్పుకుంటాను. కాని అతని కొడుకుకు వెళ్ళటానికి వచ్చేటప్పటికి చెల్లదు అని అంటే ఏమి అవుతుందని అడుగుతు న్నాను. జడ్జిమెంటు చదువుతున్నాను. This would show that the benefit is

given only to the person who is tenant at the time of the commencement of this Act. This benefit cannot be extended to his successor-terest. In this connection we have to take into coniderationin-in-Section 8 of the Inams Abolition Act. Section deals with... మనం యిప్పుడు ఎస్టేట్ అబాలిషన్ యాక్టు ఉపయోగపరచలేకపోయాము. ఈనాం అబాలిషన్ యాక్టు అమలుజరపాల్సిన టైంలో జరపలేదు. ఇప్పుడు టెనెన్సీ యాక్టు అయినా యివ్వమంటే టెనెన్సీ యాక్టు అయిపోయిందని అంటున్నారు, అందువలన యెంత లూప్‌హోల్స్ వున్నాయో చెపుతున్నాను. మూడవది, దేవాలయాలకు సంబంధించి చెప్పాము. 3, 4, 5, 6, 7 యీ సెక్షన్ వాటికి వర్తించదు. ఇదివరకు వర్తిస్తూ వచ్చిన యాక్టును యివ్వాళ వద్దుఅనేటప్పటికి అతని పొజిషన్ యేమి అవుతుంది? పోనీ యీ యాక్టునుంచి కంప్లీట్‌గా తీసివేశారా అంటే తీసివేయలేదు. కొంత దీనిక్రింద ఉంచారు. కొంత దానిక్రింద ఉంచారు. రెండు యాక్టుల్రక్రింద వ్యవహారం చేసినట్లయితే చివరకు ఏదీ కాకుండాపోయే దురదృష్టం ఇప్పుడు నేను మనవిచేసినట్లు అవుతుందేమోనని నా భయం. రెండు యాక్టుల్రక్రింద పెట్టినప్పుడు ఏ యాక్టులో కూడా యిరుక్కోకుండా పోతాడు. ఈనాం అబాలిషన్ యాక్టుకు, టెనెన్సీ యాక్టుకు సంబంధం. టెనెన్సీ యాక్టుకు ఎండోమెంట్ యాక్టుకు సంబంధం.ఈనాం అబాలిషన్ యాక్టులోవున్న సెక్షన్స్‌క్రింద నీవు రావు. కనుక అది పోయింది. దేవాలయాల యాక్టులోవున్న సెక్షన్స్‌క్రింద నీవు వస్తావు ఈ సెక్షన్స్‌క్రింద నీవు రావు అన్నారు. అందువలన మనంచేసే యాక్టు నిష్ప్రయోజనం అవుతుందేమోననే భయోత్పాతం కలిగే పరిస్థితి వస్తున్నది. ప్లానింగ్ కమిషన్‌వారు ప్రత్యేకంగా ఆంధ్ర టెనెన్సీ యాక్టుమీద విచారణచేయమని ప్రొఫెసర్ పార్థసారథిగారిని అడిగారు. ఆయన ఎగ్జాస్టివ్‌గా స్టడీచేసి చెప్పినది. A study of these cases shows that the Courts refuse to go into the merits of the issue brought before them on the ground that the lease deeds did not conform to the provisions of Section 10, even though it could be established there was a tenant–landlord relationship. The situation presents quite a contrast to that we notice in respect of cases filedby landlords. In all those cases, the courts invariably decided on the merits of the issue brought before them. The petitions filedby landlords were not in conformity with the provisions of Section 10. In view of this double standard of judgment applied, one cannot help inferring that the administrative machinery has been harsh towards the tenant. In fact, it is ironical that Section 10 which stipulates the period of lease and which was intended to benefit the tenant by conferring security of tenure on him should be quoted to dismiss the petitions filed by tenants. If there were any voilations of Section 10, they should have been by the landlords and not by tenants, since a tenant in the normal course, if possible, would prefer to have a longer period of lease to a shorter one. బేసిక్ పాయింట్స్ ఉన్నాయి. ఈ యాక్టు అమలుజరపడానికి ఉద్దేశించినదా? పీస్ ఆఫ్ పబ్లికేషన్ కోసమనా? పబ్లికేషన్ కోసమయితే యింకా యెక్కువ వేయండి మాకేమి అభ్యంతరంలేదు. ఇంప్లిమెంటేషన్‌కు అంటారా? దానిలో ఫామిలీ హోల్డింగ్సు తీసుకువచ్చారు. కొన్ని మార్పులు తీసుకువచ్చామన్నారు. బాగానే యున్నది. దీనిలో రక్షణ రెండు వైపులా

యిస్తున్నాము. బీద టెనెంట్ ఉంటే, మరీ బ్రతకలేనివారు ఉంటే వాడికి, ఓనర్ ఉంటే వాడికి ప్రొటెక్షన్ కావాలి అన్నారు. మీరు ప్రొటెక్షన్ యెవరికి యిస్తారు. ఇవ్వాళ ఊళ్లో జరుగుతున్నది ఏమిటి? టెనెంట్ నోరుగలవాడై బలవంతుడు అవుతాడా, వాడిదే పొలం. లేకపోతే లాండ్‌లార్డు నోరుగలవాడు అవుతాడా వాడిదే పొలం. ఏవయినా ప్రొవిజన్ 1/2 ఫామిలి హోల్డింగు తీసుకొని అమ్ముకోడానికి యిస్తున్నారో అది యినెఫెక్టివ్ అవుతుందని మనవి చేస్తున్నాను. వాళ్ళకు ఆ ఊళ్లో బలం ఉండదు. గవర్నమెంటును అడుగుతారా? తాసిల్దారుదగ్గరకు పోతే వెళ్ళవయ్యా అంటారు. ఇదివరకు టెనెంట్‌ను వెళ్ళగొట్టినప్పుడు టెనెంట్ వెళ్ళి గవర్నమెంటుకు చెప్పుకుంటే విన్నటువంటిది లేదు. వి.బి. రాజుగారు ఉండగా ఉత్తరం వ్రాశాను. అతను 150 అడ్జర్నమెంట్స్ యిచ్చారు. 150 అడ్జర్నమెంట్స్ ఏమిటి అంటే విచారిస్తున్నాను అన్నాడు. చివరకు వాడు చచ్చినందుకు విచారించాల్సి వచ్చినది. కనుక, మీరు ఆఫీసర్సుకు యిచ్చినా, ఆచరణ ఏవిధంగా వుంటుందో మాకు తెలుసు. అయితే స్పెషల్ ఆఫీసరును వేస్తాం అంటున్నారు; అది కొంతవరకు నయమే. స్పెషల్ ఆఫీసరుకాదు, మీరు దేవుణ్ణి వేసినా, అసలు ప్రొటెక్షన్ యెట్లా యివ్వదలచుకున్నారు, ఎట్లా యిస్తారు? ఇవాళ లా అండ్ ఆర్డరు వుందా దేశంలో? లా అండ్ ఆర్డరు లేకుండా, దానిని మెయింటైన్‌చేసే పోలీసుకు కావలసిన స్థితిలేకుండా మేము ప్రొటెక్టు చేస్తాము అంటే అది కళ్ళనీళ్ళు తుడవడంతప్ప మరేమికాదు. బీదలకు, బలహీనులకు యీ ఆక్టు ఏవిధంగానూ ఉపయోగపడదని మనవిజేస్తున్నాను. కనీసం పిల్లలకు చదువుచెప్పుకునే వితంతువుకయినా రక్షణ ఇవ్వగలిగితే చాలు. మీరు ఉద్దేశించింది కూడా అదేననుకుంటాను. అంతవరకూ అయితే నేను ఒప్పుకుంటాను. కాని, యీ ఆక్టులో చాలా చెప్పారు. చాలామందికి ప్రొటెక్షన్ ఇస్తామంటున్నారు. ఎన్నో ప్రొవిజన్స్ పెట్టారు. కాని వాటిని ఇంప్లిమెంట్ చేయడానికి మెషినరీ ఏమిటి ? మెషినరీలేకుండా ఇదంతా చెప్పడం ఇది ప్రచారానికేతప్ప ఇంకొకటి కాదు. దేవాలయాల క్రిందవున్న భూములలో పంటలుపోతే యెవరు నిశ్చయించాలి? అది ఈ యాక్టుకు సంబంధంలేకుండా చేశారు. కమిషనర్ పేరు యిచ్చారు. ఇవాళ దేవాలయాల ఆస్థులు యెవరిచేతుల్లో వున్నాయో మాకు తెలుసు. బాగా పలుకుబడివున్నవారి, ప్రభుత్వాన్ని నడుపుతున్నవారి చేతుల్లో వున్నాయి. ఈనాడు ప్రభుత్వంలో మూడు ఇన్‌స్టిట్యూషన్స్ వున్నాయి. కాళోజీ గారు చెప్పారు—సంస్థానాధీశులు పోయారు, 'సంస్థాధీశులు వచ్చారు, మఠాధిపతులు పోయారు, మఠాధిపతులు వచ్చారు' అని.

శ్రీ జి. శివయ్య:— దేవాలయాల ఆస్థులు యెవరిచేతుల్లో వున్నాయి? గుడిని, గుడిలో దేవుణ్ణి మింగేసే వారిచేతుల్లో వున్నాయి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— నేను ఇదివరకు చెప్పాను. వెస్టుగోదావరి జిల్లా ఆలమూరులో 18 యెకరాలపొలం వుంటే, యెకరం 15 వేల రూపాయలకు అమ్ముడుపోతూవుంటే, మీరు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరును అక్కడికి పంపిస్తే—18 యెకరాలూ అమ్ముకున్న తరువాత, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు వెడితే యేమైనది? ఇంతవరకూ, రామలింగరాజుగారిచేత కాలేదు, నరసింహరాజుగారిచేత కాలేదు, భగవంతరావుగారిచేత

కాలేదు, ఆ పొలంమాత్రం అమ్ముడుపోయింది. ఇప్పుడు యిది యెందుకు తీసుకు వస్తున్నారంటే—దేవాలయాల్ని, దేవుణ్ణి, ఆస్థుల్ని స్వాధీనం చేసుకున్నవారిని కాపాడ డానికి యీ విధంగా తీసుకువస్తున్నారు. అదే మీయొక్క ఎయిమ్. బ్రహ్మానందరెడ్డిగారికి పొలం వుందో, లేదో, నాకు తెలియదు. బహుశా ఉండకపోవచ్చు; మంత్రులు కొందరికి వుండకపోవచ్చు. కాని యివాళ ప్రభుత్వం మాత్రం గ్రామాలలో కొత్తకొత్తగా భూము లను స్వాధీనపరచుకుంటున్నవారి బలంతో నడుస్తున్నది. ఆ విషయం చెప్పకపోతే నేను అన్యాయం చేసినివాడిని అవుతాను. ఈ లెజిస్లేషన్ వారికి ఉపయోగపడుతుంది. దీనిని అపోజ్ చేయడానికి వీల్లేదు, సపోర్టు చేయడానికి వీల్లేదు. డెడ్‌లా అవుతుందేమో. ఎవరి కయినా ఉపయోగపడితే సంతోషిస్తాను. అంతకంటే చెప్పగలిగినదేమి లేదు.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి (దోర్నకల్):— అధ్యక్షా, ఈ ఆంధ్రప్రదేశ్ టెనెన్సీ (అమెండింగు) బిల్లు యేదయితే తీసుకువచ్చారో, దీనికి న్యాయంచేయాలంటే—ఆ 'టెనెన్సీ' అనే పదాన్ని తీసివేసి, 'లాండ్‌హోల్డర్సు ప్రొటెక్షన్ బిల్లు' అని పెట్టుకుంటే యిందులోని కంటెంట్స్‌కు, యీ టైటిల్‌కు సరిపోతుంది. అందువలన యిందులో టెనెన్సీ అనే పదాన్ని తీసివేయవలసిన అవసరమున్నది. ఇందులోవున్న వివరాలు వేరు, యీ టైటిల్ వేరు. ఇది పదిహేను సంవత్సరాలుగా డెలిబరేట్‌గా డిలేచేసిన బిల్లు. దీని వెనకాల పెద్ద చరిత్ర వున్నది. అన్ని అక్ట్సనూ యూనిఫైడ్ చేస్తామని చెబుతూ, ప్రత్యే కంగా యీ అక్టు విషయంలో మాత్రం యెందుకని డిస్క్రిమినేషను చూపడం జరుగు తున్నదో మాత్రం అర్థంకాదు. ఎందుకంటే—నాకు కూడా ప్రత్యక్షంగా దీంట్లో అను భవం వున్నది. యూనిఫైడ్ టెనెన్సీ బిల్లును కూడా తయారుజేశాము. ఎన్నోసార్లు ఈ సభముందుకు దానిని తీసుకురావడానికి ప్రయత్నిస్తే, ఆ యూనిఫైడ్ బిల్లును రాకుండా చేయడానికి కూడా ప్రయత్నాలు జరిగాయి. ఎందుకంటే—ప్రోగ్రెసివ్ లెజిస్లేషన్ తెలంగాణా ప్రాంతంలో వుంది కాబట్టి ఆంధ్రప్రాంతానికి కూడా దానిని వర్తింపజేయగూడ దని దీనివెనక వుద్దేశం. దానిననుసరించే వేరేబిల్లు ఆంధ్రప్రాంతానికి సంబంధించి తీసుకురావడం జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో వుండే మొత్తం బిల్లులన్నీ యేకం అయినప్పుడు ప్రత్యేకంగా యీ టెనెన్సీ బిల్లుసుమాత్రం వేరుగా వుంచడానికిగల కారణమేమిటో మనకు స్పష్టంగా అర్థం అవుతూనేవున్నది. ఒకవైపున సెపరేషను అంటున్నారు. మరొకవైపున ఇంటిగ్రేషను అంటున్నారు. ఈ విధంగా సెపరేషను చేయడానికి యెందుకు ఆలోచన చేస్తున్నారో అర్థం కావడంలేదు. అంటే, అవసరమున్నప్పుడు ఇంటిగ్రేషను కావాలని, అవసరం లేనప్పుడు సెపరేషన్ కావాలని ఈవిధంగా అనడం దీనిలో స్పష్టంగా కనిపిస్తు న్నది. ఏ బిల్లును మనం తీసుకున్నప్పటికీ ముఖ్యమైనవి మూడు యాస్పెక్ట్సు వుంటాయి. అదే—సోషల్, ఎకనామికల్, పొలిటికల్ యాస్పెక్ట్సు. సోషల్ యాస్పెక్టు అంటే, సోషల్ జస్టిస్ చేయాలనేది దానివెనక ముఖ్య సూత్రం. ఎకనమిక్ యాస్పెక్టు అంటే ఎకనమిక్స్ యెట్లా వర్కవుట్ అవుతుంది. ప్రొడక్షన్ ఫాల్ అవుతుందా, సొసైటీపై దాని పరిణామాలు యేవిధంగా వుంటాయి? అనే విషయాలను చూడవలసివుంటుంది.

ఇంక, పొలిటికల్ యాస్పెక్టు మనం తీసుకున్నప్పుడు యీ లెజిస్లేషన్ తీసుకువస్తే, రేపు రాబోయే 72 ఎలక్షన్సులో దీని ప్రభావం ఏవిధంగా పడుతుంది? అనే విధంగా చూడడం జరుగుతుంది. ఈ మూడు యాస్పెక్ట్సు వుంటాయి. ఇందులో ప్రథమంగా సోషల్ యాస్పెక్టును తీసుకున్నప్పుడు—సోషల్ జస్టిస్ చేయాలనుకున్నప్పుడు, వీకర్ సెక్షన్స్‌కు బలం కలిగించడమనేది ముఖ్యమయినది. దీనిని ప్లానింగు కమిషన్ మొదటినుంచీ చెబుతూనే వస్తున్నది. అసలు యిందులో ప్లానింగు కమిషన్‌యొక్క సూత్రా లేమిటో ప్రప్రథమంగా చెప్పవలసివున్నది. అవేమి చెప్పలేదు. తమకు తెలుసు—రెగ్యులేషన్ ఆఫ్ రైట్సు, పిరియడ్ ఆఫ్ లీజ్, ఏవిధంగా వుండాలి. ఎవిక్టు చేయడానికి రిజంప్షన్స్‌కు ఏవిధమయిన యేర్పాట్లు చేయాలి? టెనెన్సీ ఏవిధంగా క్రియేట్ చేయాలి? ప్రొటెక్టెడ్ టెనెన్సీ ఏవిధంగా వుండాలి? ప్రొటెక్టెడ్ టెనెంట్ భూమి కొనుక్కోవాలంటే ఏవిధమయిన పద్ధతి వుండాలి అనే యీ విషయాలన్నీ వున్నాయి. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని చూస్తే వీరికి యీ బిల్లు దమ్మిడీయెత్తు కూడా వుపయోగపడదని మనవిజేస్తున్నాను. ఎందుకంటే—ప్రప్రథమంగా రికార్డు ఆఫ్ రైట్స్ వుండాలి. రికార్డు ఆఫ్ రైట్స్ లేకుండా యీ బిల్లు దేనికి? ఇదే ఏడ్చేవాడి కళ్ళనీళ్ళు తుడవడానికి తప్ప దీనివలన వుపయోగమేమీ లేదు. రికార్డు ఆఫ్ రైట్సు యివాళ సృష్టించాలి. ఇవాళ సృష్టిస్తే అయిదారేళ్ళ తరువాత యీ బిల్లు రావాలి. కాని బిల్లు మొదట వస్తున్నది; నేను మొదటి నుంచీ ప్రభుత్వంలో వున్నప్పుడూ, బయటనుంచీ కూడా రికార్డు ఆఫ్ రైట్సు సృష్టించావలని చెబుతూనే వస్తున్నాను. ఆంధ్రప్రాంతంలో రికార్డు ఆఫ్ రైట్సు సృష్టించమంటే దానికి ఏమి చెబుతున్నారంటే—ఆంధ్రప్రాంతంలో టెనెంట్స్ లేరు అంటున్నారు. కాని ఒక అమెరికన్ ఎక్స్‌పర్టు—లెజెన్స్కీ వెస్టుగోదావరి డిస్ట్రిక్టులో అయిదారు మాసాలుఉండి గ్రామగ్రామానికి వెళ్ళి మోర్‌దాన్ 60 పర్సంటు టెనెంట్స్; వెస్టుగోదావరిలో వున్నారు. మిగతా ప్రాంతాలలో కూడా వున్నారు అని ప్లానింగు కమిషన్‌కు రిపోర్టు యిచ్చారు. కాని వీరుమాత్రం మనవద్ద టెనెంట్స్ లేరని చెబుతున్నారు. రికార్డులోలేరు, ఓరల్ లీజెస్ వున్నాయి. ఇష్టం వచ్చినప్పుడు యివ్వడం, యిష్టంవచ్చినప్పుడు తొలగించడం జరుగుతున్నది. క్రాప్‌షేరింగు విషయం కూడా వున్నది. క్రాప్‌షేరింగు అంటే పంటలో సగం యివ్వాలి, గడ్డిలో కూడా సగం యివ్వాలి. అదేసూత్రం ఆంధ్రప్రాంతంలో వస్తుంది. అదేమీలేకుండా కౌలుదార్లకు మేలు కలిస్తామంటే యింక ఏవిధంగా మేలుకలిగిస్తారో అర్థం కావడంలేదు. స్మాల్ రైట్స్‌కు కూడా కొంత అవకాశం కలిగించాలని చెప్పారు. పోరపాటు అంతాకూడా అక్కడనే వున్నది. అసలు యెవరయినా ఏ ప్రొఫెషన్‌లో వుండాలనేది ముందు తేల్చుకోవాలి. అగ్రికల్చర్ అయితే అగ్రికల్చర్‌లో వుండాలి; ఇండస్ట్రీ అయితే ఇండస్ట్రీలో వుండాలి; ఉద్యోగం చేసుకుంటానంటే ఉద్యోగం చేసుకోవాలి. అంతేగాని ఇక్కడ ఉద్యోగం చేసుకుంటూ వుంటాను. అక్కడ నాలుగెకరాల భూమి లీజుకు యిచ్చుకుంటాను అనడం సరికాదు. ఇది సోషల్ జస్టిస్ మాత్రంకాదు. ఏ రంగములో వుండదలచుకున్నదీ తేల్చుకోవాలి. నాకు పది రంగాలలోనూ కావాలి. అవ్వా కావాలి; బువ్వా కావాలి అన్నట్లుగా అంటే మాత్రం అది న్యాయము కాదు. స్మాల్ హోల్డర్సు అయినా గట్టుమీద కూర్చుని వ్యవసాయం చేసుకోవాలి కాని లీజవుటు

చేసుకోడానికి అవకాశం యివ్వకూడదు. లీజవుట్ చేయడానికి అవకాశమిస్తే రెంట్సు రెగ్యులేటు చేయాలి, ప్రొటెక్టెడ్ టెనెన్సీ ఏర్పాటు కావాలి. టెనెంటు ఆ భూమిని కొనుక్కోడానికి అవకాశం కలిగించాలి. రెంట్సు విషయంలో 50 పర్సంటునుంచి 30 పర్సంటుకు తగ్గించాము, బాగా చేశాము అని చెప్పుకోవడం జరుగుతోంది. దీనిని కమ్యూటు చేయడం చాలా కష్టమవుతుంది. రెంట్సు కాష్‌లో వుండాలి కాని కైండ్‌లో వుంటే కష్టమవుతుంది. కైండ్‌లో ఫిక్సు చేస్తే ఎంత పడింది, ఏమిటి అనేది చూడటం కష్టం. ల్యాండు రెవిన్యూకు యిన్నిరేట్లు వుండాలి అని ఫిక్సు చేస్తే బాగుంటుంది. భూమి కొనుక్కోదలచుకునప్పుడు కూడా తెలంగాణా ఏరియాలో వున్నట్లుగా మల్టిపుల్సు ఆఫ్ రెంట్ ఫిక్సు చేయాలి. ఈ బిల్లులో భూమి కొనుక్కునే విషయంలో ఏమి చెప్పకుండా వారూ వీరూ మాట్లాడుకోవాలని మాత్రమే ఉంది. అందువల్ల మొదటి మల్టిపుల్సు ఆఫ్ ల్యాండు రెవిన్యూ అని ఫిక్సు చేయాలి. ప్లానింగు కమిషను ధర్మసూత్రాలు చెబుతున్నది. దానిని పూర్తిగా పాటించామని వేదికపైనుంచి చెబుతూవుంటారు. వారికి యిష్టం లేనప్పుడు ప్లానింగు కమిషను వ్రాసినా బుట్టలో వేసేస్తారు. అసలు ప్లానింగు కమీషను సూచన వున్నదా? లేదా చెప్పి, వున్నట్టయితే దానిని అమలు చేసే ప్రయత్నం చేయాలి. కాని 15 సంవత్సరాలనుంచీ చేయనిది వారు యిప్పుడు చేస్తారనే ఆశ కూడా లేదు మాకు. ఈ బిల్లు పూర్తిగా నిరర్థకమైనది, టెనెంట్సుకు ఉపయోగపడదు. దీని టైటిల్ ఛేంజి చేసి ల్యాండు హోల్డర్సు ప్రొటెక్షన్ బిల్ అని పెట్టుకుంటే బాగుంటుంది. చిన్న హోల్డర్సును భూమిని రెజ్యూమ్ చేసుకొని పర్సనల్ కల్టివేషను పెట్టుకోమనండి. అంతేగాని లీజవుట్ చేస్తాను, నాకు రెంటూ కావాలి, యిక్కడ సర్వీసులోనూ వుంటాను అనడం మంచిది కాదు. ఇట్లా అన్ని ప్రొఫెషన్సులోనూ వేలుపెట్టే వారికి ఎక్కువ స్థానం కల్పించకూడదని నా పర్సనల్ అభిప్రాయం. ఇట్లా అయితే ప్రొటెక్టెడ్ టెనెన్సీ ఎప్పుడు క్రియేటు చేస్తారు? ముఖ్యమంత్రిగారు యీ మధ్య ఒక స్టేటుమెంటు యిచ్చారు ఎక్కడో — రికార్డు ఆఫ్ రైట్సు కల్పించాలన్నారు; నేను ప్రతికలలో చూచాను. ఈ 15 సంవత్సరాలనుంచీ మేము చెబుతుంటే ఎన్నడూ వారు ఒప్పుకోలేదు కాని యిప్పుడు వారినుండి ప్రెస్ స్టేటుమెంటు వచ్చింది. అమలుకు మాత్రం లేదు. మొదట రికార్డు ఆఫ్ రైట్సు సృష్టించి తరువాత బిల్లు తెస్తారా లేక బిల్లు తెచ్చిన తరువాత స్టేటుమెంటు యిచ్చి అట్లాగే వదులుతారా అనేది ముఖ్య మంత్రిగారే తేల్చవలసి వుంటుంది, రికార్డు ఆఫ్ రైట్సుకు కూడా రిట్రాస్పెక్టివ్ ఎఫెక్టు యివ్వవలసి వుంటుంది. విలేజి ఆఫీసరులను యీ ఓరల్ లీజెస్‌ను అడంగల్సులో వ్రాయమని చెప్పండి. ఇందులో ఓనర్ ఆఫ్ ప్రూఫ్ ఎవరిపైన పెట్టాలనేది కూడా వున్నది. ఇది ల్యాండు హోల్డరుపైననే పెట్టవలసివుంటుంది. ఫలానవారు టెంనెంటు కాదు అనేది భూకామందే చెప్పవలసివుంది. ఆరు నెలలు వ్యవధిలో రికార్డు ఆఫ్ రైట్సు తయారుచేసి, ఆ ప్రకారం ఓరల్ లీజెస్ అడంగులులో చేరిస్తే టెనెన్సీకి అర్థం ఉంటుంది. లేకపోతే యీ బిల్లును విత్‌డ్రా చేసుకుంటే న్యాయం చేసినవారవుతారని మనవి చేస్తున్నాను. మన కాంషన్సుకు కూడా న్యాయం చేసినవారమతాము. దేనిని పూర్తిగా విత్‌డ్రా చేసుకొని,

ప్లానింగు కమిషను సూచనల ప్రకారం తెస్తే బాగుంటుంది. రికార్డు ఆఫ్ రైట్సు రిట్రాస్పెక్టివ్ ఎఫెక్టుతో తేవాలి. ప్రొటెక్టెడ్ టెనెన్సీ క్రియేట్ చేయాలి. రెగ్యులేషన్ ఆఫ్ రెంట్సు — మల్టిపుల్స్ ఆఫ్ ల్యాండు రెవిన్యూ పెట్టాలి. భూమి కౌలుదలచుకున్నప్పుడు వెట్ ల్యాండు అయితే రెంటుకు ఆరు రెట్లు అనీ, డ్రై ల్యాండు అయితే యిన్ని రెట్లనీ ఫిక్సు చేయవచ్చు. రిజంప్షనుకు కూడా టైము ఫిక్సు చేసి ఆరు నెలలలోపల అప్లికేషన్సు పెట్టాలని చెప్పండి. రికార్డు ఆఫ్ రైట్సుకు రిట్రాస్పెక్టివ్ ఎఫెక్టు యివ్వకపోతే యీ బిల్లు మాత్రం వృధా అవుతుంది. ఎవరైనా భూమిని రెజ్యూమ్ చేసుకోవాలంటే బేసిక్ హోల్డింగు మాత్రం కౌలుదారుకు వదలాలనిపెట్టండి. చిన్న రైతుకైతే ⅓ వంతు కౌలుదారుకి ⅔ వంతు ల్యాండు ఓనరుకు వచ్చేలా పెట్టాలి, లేకపోతే దీనివల్ల టెనెంట్సుకు లాభం వుండదని మనవి చేస్తున్నాను. మినిమం పిరియడ్ ఆఫ్ లీజ్ అని పెట్టారు — రెంట్సు తగ్గించడానికి పెట్టామన్నారు. ఓరల్ లీజ్ వున్నప్పుడు ప్రివెయిలింగు రెంట్సును ఎట్లా తక్కువ చేయగలుగుతారు ? కొన్నిచోట్ల నూటికి నూటిరు శాతం కూడా రెంటు తీసుకునే ప్రదేశాలున్నాయి. మొదటి క్రాప్ అంతా తీసికొని రెండవ పంటలో చిల్లర ధాన్యం పండించుకుంటే అది టెనెంటు తీసుకోవచ్చు నన్నట్లుగా కూడా వున్నాయి. ఆంధ్ర ప్రాంతములో యిటువంటివి కావాలంటే మనం చాలా చూడవచ్చు. ఈ బిల్లులో టెనెన్సీకి రక్షణ అనే డిఫినిషనును చేంజిచేస్తే న్యాయం కలుగుతుంది. ఆ డిఫినిషనే వుంచుతామంటే లీజు పీరియడు రెగ్యులేట్ చేయాలి, రికార్డు ఆఫ్ రైట్సు రిట్రాస్పెక్టివ్ ఏఫెక్టుతో సిద్ధం చేయించాలి. ప్రొటెక్టెడ్ టెనెన్సీ క్రియేట్ చేయాలి. రెవిన్యూ నుంచి తీసి ట్రిబ్యునల్సు ఏర్పాటు చేస్తే బాగానే వుంటుంది. నాకు అభ్యంతరం లేదు. ఇక టెంపుల్ ల్యాండ్సు ఉన్నాయి. నేను ఎధిస్టునుకాదు. టెంపుల్స్ సక్రమంగా నడవాలనే అభిప్రాయంలోవున్నాను కనుక టెంపుల్ ల్యాండ్సును దీనినుంచి ఎగ్జంప్టు చేయాలని మనవి చేస్తున్నాను. కాని ఆక్షను పెట్టకూడదని మనవి చేస్తున్నాను. టెంపుల్‌కు ఎక్కువ ఆదాయం రావాలని, అక్షను పెట్టి చేతులుమార్చే పని చేస్తే బాగుండదు. ఈ భూములలోని టెనెంట్సుకు కూడా ప్రొటెక్షను వుండాలి. దీనికి రెంట్సు ఫిక్స్ చేయడానికి ఎండోమెంటు డిపార్టుమెంటులోనే ఒక కమిటీ వేసినట్లయితే వారు ఆ చుట్టుపట్ల భూములలో పంటలు ఏవిధంగా పండుతున్నాయి, కౌలురేట్సు ఏవిధంగా వున్నాయి అనేవన్నీచూచి సరసమైన రెంట్సు నాలుగైదు సంవత్సరాల కొకసారి ఏర్పాటు చేయడానికి వీలుంటుంది. టెంపుల్స్‌కు ఆదాయం రావడానికి, కౌలుదారు కూడా బేదఖలు కాకుండా వుండడానికి అవకాశం ఉంటుంది. దీనికి జవాబిచ్చే ముఖ్యమంత్రిగారే యిప్పుడు యిక్కడ వుంటే బాగుండేది. భగవంతరావుగారు నోట్ చేసుకుంటున్నారు కాని వీరు వారికి ఏమి చెబుతారో, వారేమి సమాధానం చెబుతారో అర్థం కాకుండా వున్నది. రిట్రాస్పెక్టివ్ ఎఫెక్టుతో రికార్డు ఆఫ్ రైట్సు, రెగ్యులేషన్ ఆఫ్ రైట్సు, టెనెంట్సుకు ప్రొటెక్షన్ కలిగేటట్లు చేయాలి. లేకపోతే బుట్టదాఖలా చేయవలసి వుంటుందని మనవిచేస్తూ నేను విరమిస్తున్నాను.

శ్రీ పి. హెచ్. రాజేశ్వరరావు:- అధ్యక్షా, ఆంధ్ర ఏరియా టెనన్సీ ఎమెండింగ్ బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఆంధ్ర ప్రదేశ్‌లో, ప్రత్యేకంగా ఆంధ్ర ప్రాంతంలో

టెనన్సీ వ్యవహారాలలో సరియైన సంస్కరణ లేదని కేంద్ర ప్రభుత్వం, ప్లానింగు కమీషను, ప్రధాన మంత్రి సమక్షంలో జరిగిన ముఖ్య మంత్రుల సమావేశంలో చెప్పటం జరిగింది. ముఖ్య మంత్రిగారు ఆంధ్ర ప్రాంతంలోని ఈ కొరతను తీర్చి సమగ్రమైన చట్టం తీసుకువస్తామని వాగ్దానం చేసారు. ఆంధ్ర ప్రాంతం, తెలంగాణా ప్రాంతం కలపి ఆంధ్ర ప్రదేశ్‌గా ఏర్పడిన తరువాత ఆంధ్ర ప్రాంతంలో టెనన్సీ అక్టు తేవడానికి ఇంత జాప్యం; ఆలస్యం జరగడం హృదయం కల వారెవ్వరూ క్షమించరు. ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలు సంలీనం కావాలి అన్నప్పుడు తెలంగాణా ప్రాంతంలో గత 15-20 సంవత్సరాల క్రిందటనే ప్రజా స్వామ్యానికి అనుగుణంగా ఫ్యూడలిజానికి వ్యతిరేకంగా కౌలుదారులకు రక్షణ కలిగించే చట్టాలు ఉన్నప్పుడు వాటిని అంగీకరించి ఆంధ్ర ప్రాంతంలో తేవడానికి ఈ ప్రభుత్వం ప్రయత్నం చేయలేదంటే ఈ ప్రభుత్వం ఆంధ్ర ప్రాంతంలో బలంగా ఉన్న పెద్ద భూస్వాముల యొక్క ప్రయోజనాలను కాపాడాలనే ఉద్దేశం వారి ప్రయోజనాలను ఏమాత్రంతగ్గించడానికి, సడలించటానికిసామాన్య రైతులకుసౌకర్యం కలిగించడానికి తయారుగాలేదని స్పష్టంగారుజువైనదని మనవిచేస్తున్నాను. ఈబిల్లులోనైనా ఇటువంటి పరిస్థితులను మార్చడానికి ప్రభుత్వం ప్రయత్నచేసినదా అంటే లేదు. ప్లానింగు కమీషను వారు నాలుగవ ప్రణాళికలో అనేక నోట్స్ వ్రాసారు. వాటి ప్రకారం యావత్ భారతదేశంలోను స్వతంత్రం వచ్చిన తరువాత అన్ని రాష్ట్రాలలో యే మాత్రం పరిణామం వచ్చిందంటే—టెనెన్సీ అన్నప్పుడు మొదటి విషయం ఇంటర్మీడియరీలను ఎబాలిష్ చేయాలి, టెన్యూర్‌కు ప్రొటెక్షన్ ఉండాలి. కౌలుదారు భూస్వామి దయా దాక్షిణ్యాలమీద కాకుండా భూస్వామికి బానిసగా కాకుండా భూస్వామి బేదఖలు చేస్తే వెళ్ళనక్కర లేదని, ప్రభుత్వం తన ప్రక్కన ఉందనే విశ్వాసం కౌలుదారుకు కలిగితేనే ఈ దేశంలో ఏమైన సామాన్య రైతుకు సౌకర్యం కలుగుతుంది. కౌలుదారులకు రక్షణ అన్నప్పుడు కౌలు రేటు నిర్ణయించడమే పెద్ద సమస్యగా ప్రభుత్వము పెడుతోంది. ఈ బిల్లులో కౌలు రేటును 50, 40 పర్సంటు ఉన్న దానిని 30, 25 పర్సంటు చేస్తామని తప్ప మరేమీలేదు. కౌలుదారుకు మొదట కొనుక్కునే హక్కు ఉంది. రైట్ ఆఫ్ ప్రియెంప్షన్ అన్నారు. భూస్వామి భూమిని అమ్మదలచుకున్నప్పుడు కౌలుదారును అడుగవలసిన అవసరం ఉంది. ఇది ఒక స్టాట్యుయరీ బంధనంగా భావించనక్కరలేదు. ఆయనకు ఇష్టంవచ్చిన ధర చెబుతాడు. ఎకరం పదివేలు అంటాడు. కొనుక్కుంటే కొనుక్కోవాలి. లేకపోతే లేదు. కౌలుదారు చట్టం చేసేటప్పుడు రెండుమూడు అంశాలు గమనించాలి. మొదటిది, గత 15-20 సంవత్సరాలుగా కౌలుదారులుగా ఉన్నారనేది. వందలకొలది ఎకరాలున్న భూస్వామి తనక్రింద వున్న కౌలుదారును బేదఖలు చేయకుండా కౌలుదారులకు రక్షణ యివ్వాలి. ఇటువంటిది ఇందులో ఏమాత్రం లేదు. ఐదెకరాలు లోపల ఉన్న చిన్న భూస్వామి తనక్రిందవున్న కౌలుదారును బేదఖలు చేసుకోవచ్చునంటే నేనూ, మా పార్టీ కూడా అంగీకరిస్తాము. ప్రధాన మంత్రికూడా అనేక పర్యాయాలు స్పష్టంచేసినది. చిన్న భూస్వాములకు అవసరమయిన రక్షణ యివ్వడానికి నాకు అభ్యంతరం లేదు. వందలకొలది యెకరాలున్నవారు భూమిని కౌలుదారులకు యిచ్చి ఆ ఆదాయం పయినే బ్రతుకుతారు. అటువంటి కౌలుదారులకు రక్షణ కలిగించాలి. మా లెక్కప్రకారం.

రికార్డు ఆఫ్ రైట్స్ లేవు. ప్లానింగు కమిషనువారి రిపోర్టులలో వందల పేజీలు వ్రాసారు. ప్రధానమంత్రి సమక్షంలో జరిగిన ముఖ్యమంత్రుల సమావేశంలో చర్చకు వచ్చింది. కౌలుదారునకు ప్రాణప్రదమయిన రికార్డు ఆఫ్ రైట్స్ లేకుండా ఏ సవరణ చేయడానికి లేదు. ఆంధ్రప్రాంతంలో గ్రామగ్రామాన వందలకొద్ది కౌలుదారు లున్నారు. కాని రికార్డు లేదు. రికార్డు ఆఫ్ రైట్స్ లేనిదే కౌలుదారుల చట్టం యెందుకు తెచ్చారు. కౌలుదారుల చట్టం లేకపోయినా ఫరవాలేదు. మొదట రికార్డు ఆఫ్ రైట్సు కావాలి. రికార్డు ఆఫ్ రైట్స్ యొక్క అవసరం ప్రభుత్వానికి తెలియదని కాదు. దానిగురించి బోర్డూ, సెక్రటేరి యటూ ప్రభుత్వానికి సలహా యివ్వలేదని కాదు. ప్రభుత్వానికి రికార్డు ఆఫ్ రైట్సు తయారు చేసి నిజంగా భూస్వాముల క్రింద ఉన్న కౌలుదారులకు రక్షణ కల్పించాలనే ఉద్దేశ్యం లేదు. తయారు చేస్తే కౌలుదారులకు రక్షణ కల్పించవలసిన అగత్యం కలుగుతుందని ప్రభుత్వానికి తెలుసును. ఆ విధముగా అగత్యం ఏర్పడకుండా ఈ లోగా భూస్వాములు అన్నీ చక్కబెట్టుకోడానికి సంపూర్ణ అవకాశం కల్పించారు. అటువంటి రికార్డు ఆఫ్ రైట్సు లేకుండా చట్టం తయారు చేశారు. అప్పుడే ఖచ్చితంగా రిపోర్టులు వస్తున్నాయి. ఆంధ్ర ప్రాంతంలో వేలమంది కౌలుదారులు బేదఖలు చేయబడ్డారు. రికార్డ్సు లేకుండా చేస్తున్నారు. ఎలాంటి సౌకర్యమూ లేకుండా చేస్తున్నారు. దేశంలో ప్రజాస్వామిక పద్ధతిలో పేదవారికి సౌకర్యం చేయడానికి పేద రైతులకు సౌకర్యం కలుగ చేయడానికి ఒక అడుగు ముందుకు వేయడానికి బదులు వారికి ఉన్న కౌలు హక్కులను తొలగించి వేయడానికి ప్రభుత్వం తీసుకున్నచర్య యిది అని చెప్పవచ్చు. ఒక విధముగా చూస్తే ఇది కౌలుదారుల రక్షణ అనేదానికంటె సంపూర్ణ భక్షణ కొరకు ఈ చట్టం వచ్చింది. కౌలుదారులకు యే మాత్రం సౌకర్యం లేదు. కౌలుదారులకు రక్షణ యిచ్చేటప్పుడు ఎన్నో ఎకరాలు భూమిగల భూస్వామి కౌలుదారును బేదఖలు చేయడానికి వీలు లేదు. 10 లేక 15 ఎకరాల భూమి ఉన్నవారు రెజ్యూం చేయడానికి అవకాశం ఉంది. రైట్ ఆఫ్ రిజంప్షన్ యివ్వవచ్చు. ప్రొటెక్టెడ్ టెనెన్సీని క్రియేటు చేయాలి. ప్రొటెక్టెడ్ టెనెంట్సును ఏ పరిస్థితులలోనూ బేదఖలు చేయకూడదు. అతనికి తప్పని సరిగా కొనే హక్కు యివ్వాలి. ఇవ్వడంలో ల్యాండు రెవిన్యూకు 60 యింతలు లేక వంద యింతలు మల్టిపుల్స్ ధర యిస్తే రక్షిత కౌలుదారు కొనుక్కునే హక్కు యివ్వాలి. కౌలుదారి ఖానూనుకు సంబంధించిన సెక్యూరిటీ ఆఫ్ టెన్యూర్ అనే ముఖ్యఅంశాన్ని దిగమ్రింగి స్వాహా చేసి లేకుండా చేసి భూస్వాములకు హుషారు యిచ్చి ఎక్కడ భూస్వాములు అక్కడ తమ భూములను తిరిగి లాక్కొనడానికి చేశారే తప్ప వారు చేసిన సంస్కరణ ఏమీలేదు. ఈ బిల్లు సంపూర్ణంగా ప్రజలకు వ్యతిరేకంగా కౌలుదారులకు వ్యతిరేకంగా చేసినదని మరొారసారి మనవిచేయక తప్పదు. దేశ వ్యాప్తంగా యింకొక విచిత్రమైన పరిస్థితి ఉంది. భారతదేశంలో యింత ఆలస్యంగా ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికి అనేక రాష్ట్రప్రభుత్వాలు కౌలుదారుల రక్షణకోసం సౌకర్యం కలిగించడానికి చాలా జాప్యం చేసినాయి. అయినప్పటికి కొన్ని మార్పులు వచ్చిన మ్యాప్‌లో భారత దేశంలో గణనీయమైన ఆంధ్రదేశం బ్రహ్మానందరెడ్డిగారి ఆంధ్ర ప్రదేశ్ ఏస్థానాన్ని అలంకరించుతున్నదో అఖిలభారత స్థాయిలో మనవి చేస్తున్నాను.

మనం ఎంత సిగ్గుతో తలవంచుకోవలసిన పరిస్థితి ఉన్నదో ప్రజాస్వామ్యాన్ని ఎంత దిగ ద్రిమింగారో చూడండి. గుజరాతులో గత 20 సంవత్సరాలలో 4.62,000 మంది కౌలు దారులకు రక్షణ దొరికింది. 9,70,000 ఎకరాలలో సెక్యూరిటీ దొరికింది: మధ్యప్రదేశ్‌లో చాలాబ్యాక్‌వార్డు అనుకున్న రాష్ట్రాలలో 4.20,000 కౌలుదారులకు సంపూర్ణ రక్షణ దొరికింది. 10 ఎకరాలవరకు ఈ సౌకర్యం దొరికింది. మహారాష్ట్రములో 8 లక్షల కౌలుదారులకు రక్షణ కల్పించబడింది. 6.13 లక్షల ఎకరాలకు సంబంధించి ఈ సౌకర్యం దొరికింది. పంజాబులో 22 లక్షల మంది కౌలుదారులకు రక్షణ దొరికింది. 2.2 లక్షల ఎకరాలకు ఈ సౌకర్యం దొరికింది. రాజస్థాన్‌లో 1,99,000 మంది రక్షిత కౌలుదారులు ఏర్పడ్డారు. ఆంధ్రప్రదేశ్ వచ్చేసరికి తెలంగాణాప్రాంతంలో 33 లక్షలమంది కౌలు దారులకు రక్షణ ఏర్పడింది. 82 వేల ఎకరాలలో ఈ సౌకర్యం లభించింది. ఢిల్లీలో 29 వేల ఎకరాలలో ఈ సౌకర్యం లభించింది. హిమాచల ప్రదేశ్‌లో 24 వేల ఎకరాలలో ఈ సౌకర్యం లభించింది. త్రిపురాలో 10 వేల ఎకరాలలో ఈ సౌకర్యం లభించింది. ఉత్తర ప్రదేశ్‌లో 15 లక్షల కౌలుదారులకు రక్షణ కల్పించబడింది. పశ్చిమ బెంగాలులో 8 టు 10 లక్షల కౌలుదారులకు రక్షణ కల్పించబడింది. మొత్తం భారతదేశంలో అనేకమైన రాష్ట్రాలలో కాంగ్రెసుప్రభుత్వాలు భూస్వాములకు పక్షపాతంగా పనిచేసినప్పటికి ప్రజాస్వామ్య ఉద్యమం సంఘటితమైనఫలితంగా కొద్దో గొప్పో సంస్కరణలుతేక తప్పలేదు. దానివల్ల ప్రతిరాష్ట్రంలో అనేకవేలమంది లక్షలాది కౌలుదారులకు రక్షణ కలిగింది. భారతదేశంలో 30 లక్షల కౌలుదారులకు రక్షణయిచ్చిన చరిత్రలో ఆ పిక్చరులో ఆంధ్ర ప్రాంతములో కౌలుదారులకు ఆవగింజంతయినా రక్షణ కల్పించలేదు. ప్రభుత్వాన్ని ఏమని విమర్శించాలి? ఎందుకొరకు జాప్యం చేసినది? ఈ నాడు జరుగుతున్న చర్చ టెనెంటుకు సంబంధించి నంతవరకు కౌలు రేటుకు సంబంధించిన అంశం తప్ప యింకొక విషయం లేదు. దేవాలయాల గురించి ప్లానింగు కమిషనులో ప్రయిమ్ మినిస్టరు సమక్షంలో చీఫ్ మినిస్టర్సు కాన్ఫరెన్సులో ఒక అంశం చెప్పారు. దేవాలయానికి సంబంధించిన భూములకు సంబంధించి దేవునికి కావలసిన ఆదాయమును అభివృద్ధి చేయవలసినదే. ఆ భూములను కౌలుకు యివ్వడంలో దేవునికి సహాయం చేస్తున్నారు. కాని కౌలుదారులకు యిబ్బందులు వస్తున్నాయి. దేవాలయం భూములను ప్రభుత్వం క్రిందికి తీసుకుని వెళ్ళి ప్రతి సంవత్సరం లెక్కకట్టి అన్ని సంవత్సరాలు ప్రభుత్వమే చెల్లించాలి, కౌలుదారులకు దేవాలయం భూములను తీసుకుని యివ్వాలని చెప్పిన ఈ సూత్రాన్ని ప్లానింగు కమిషను చర్చించింది. అదే సూత్రాన్ని ముఖ్యమంత్రుల సమావేశంలో చర్చించారు. అదే సూత్రాన్ని ప్రయిం మినిస్టరుగారు తమ ఉత్తరంలో వ్రాశారు. అదే సూత్రాన్ని జగజీవనరాంగారు ఫుడ్ మినిస్టరుగారు ఉత్తరం వ్రాశారు. ఇంత స్పష్టంగా ఆలిండియా స్కేలులో దేవాలయం భూముల గురించి చర్చకు వస్తే నిర్ణయించ బడితే ప్లానింగ్ కమిషను డ్రాఫ్ట్‌లో చెప్పబడితే ఎందుకొఱకు ఆ విషయం చర్చకు రాలేదు? ఎందుకొఱకు ఆ సలహాను కూడా యిన్‌కార్పొరేటు చేయలేదు? ఆంధ్ర ప్రాంతంలో అత్యధికంగా దేవాలయం క్రింద ఉన్న భూములలో చాలామంది కౌలుదారులున్నారు. వారి రక్షణ గురించి ప్రభుత్వం దేవాలయ ఉద్యోగు

లకు ఎందుకు వదిలివేస్తున్నారు ? కౌలుదారులకు రక్షణలేదు, దేవాలయ కౌలుదారులకు రక్షణలేదు. ఈ ప్రభుత్వం ఏమాత్రంకూడా కౌలుదారులకు రక్షణలో ప్యూచర్ యాజమాన్యంహక్కు యివ్వడానికి తయారుగా లేదు. ఈ పరిస్థితులలో ఈ ప్రభుత్వాన్ని ఏమని వర్ణించాలి ? బ్రహ్మానందరెడ్డిగారి ప్రభుత్వాన్ని ఏమని వర్ణించాలి ? నిజంగానే యావద్భారతదేశంలో ఇందిరాగాంధి రూలింగు కాంగ్రెసు ప్రక్కన ఆంధ్ర ప్రదేశ్‌లో పరిపాలన చేస్తున్నదంటే నాబోటి వారం చాలావరకు సంతోషపడ్డాం. చాలావరకు ఉత్సాహపడ్డాం, పడుతున్నాం. అవకాశం దొరికితే ఈ కాంగ్రెసుతో కొంత సహకరించి కొంత ఉత్సాహపరచి ముందుకు తీసుకు వెళ్ళి ప్రజాసమస్యలను పరిష్కరించడానికి అవకాశం దొరికిందని ఉత్సాహపడ్డాం. యావద్భారత దేశంలో రూలింగు కాంగ్రెసు సోషలిస్టు కబుర్లు చెబుతున్నారు. ఆచరణలో తమ పొదుగులో రెక్కల క్రింద భూస్వాములను పెట్టుబడిదార్లను వారి స్వార్థాలకొరకు వారి బంట్లను దగ్గర పెట్టుకుని వారు చెప్పిన సలహాలు వింటూ ప్రజాస్వామ్యానికి సామ్యవాదానికి ద్రోహం చేస్తున్నారని స్పష్టంగా చెప్పక తప్పదు. ఆంధ్ర దేశంలో నాలుగు కోట్ల ప్రజలు ఈ సమస్యకు సమాధానం కోరుతున్నారు. తెలుసుకొని భవిష్యత్తు నిర్ణయించుకుంటా మంటున్నారు. కాబట్టి బ్రహ్మానందరెడ్డిగారు వారి మంత్రివర్గం ప్లెటూన్ సామాన్య ప్రజలకు సమాధానం చెప్పుకోవలసి ఉంటుంది. వారు చెప్పే ఆదర్శాలను సామాన్య ప్రజాస్వామిక కార్యక్రమాన్ని అమలు పరిచే ఉద్దేశ్యం లేకపోతే సిండికేటులో చేరండి, స్వతంత్ర పార్టీలో చేరండి, లేకపోతే జనసంఘంలో చేరండి. కాని ఈ లైను ఏర్పాటు చేసుకుని ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా కోటీశ్వరులను కాపాడుతాం, భూస్వాములను కాపాడుతాం, ప్రజాస్వామ్యమును రానీయం, సోషలిజమును రానీయం అని ప్రకటించితే ముందుకు వస్తే మీ అంతరాత్మకు మీరు నమ్మే దేవునికి న్యాయం చేసినవారు అవుతారు. ప్రజలను మోసం చేయకూడదు. ఆ విధముగా మోసం చేస్తే ప్రజలను యింక ఎన్నాళ్లో మోసం చేయలేరు అని మనవి చేస్తున్నాను. 72 వ సంవత్సరంలో రాబోయే జనరల్ ఎలక్షన్‌లో ప్రజలు బుద్ధి చెబుతారు. యావత్ భారతదేశంలో రూలింగు కాంగ్రెసు అనేక మహాసభలు జరిపి క్షుణ్ణంగా చర్చించి ప్రోగ్రాం తీసుకున్న తరువాత 10 పాయింట్ ప్రోగ్రాం తీసుకొన్న తరువాత ఆంధ్ర దేశంలో దానిని ప్రక్కన పెట్టేసి పోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. దీనిని మాత్రం ఆంధ్ర ప్రాంతంలోని రెండుకోట్ల ప్రజలు క్షమించరని మనవి చేస్తున్నాను. ఈ నాడు స్పష్టంగా ప్రకటించండి. మీరు రెండడుగులు ముందుకు వేస్తే నాలుగడుగులు మేమే కాదు అనేక వేలమందిని లాక్కొని వచ్చి మిమ్ములను రక్షిస్తాము. మా రక్షణ మీకు అవసరం లేకపోవచ్చు. ఈ విధముగా చెప్పడం మీకు యిష్టం లేకపోవచ్చు. దేశ వ్యాప్తంగా ప్రజాస్వామ్య ఉద్యమం, ప్రజావెల్లువ ముందుకు వస్తే తగిన కార్యక్రమాన్ని చేపట్టాలనే బుద్ధిలేకుండా సంకుచితత్వంతో స్వార్థంతో చచ్చు బుద్ధితో ఎందుకు వెనుకకు లాగుతున్నారో నాకు అర్థం కావడం లేదు కౌలుదారులకు ఎంతో ఉపయోగకరమైన వారికి రక్షణలు కల్పించే విధముగా తెలంగాణాలో ఉన్నమాదిరిగా చేయకుండా ప్రజాస్వామ్యం లేకుండా వెనుకటి సిద్ధాంతాలను పట్టుకొని ప్రాకులాడుతున్నారు. ఎందుకు ఆ విధముగా చేస్తున్నారో చెప్పడానికి ఈ అవకాశం తీసుకొని తప్పకుండా సమాధానం చెప్పి ప్రజల ముందుకు వస్తారని ఆశిస్తూ శలవు తీసుకుంటున్నాను.

Smt. B. Jayaprada (Vinukonda) :— Mr. Speaker Sir, The Leader of the House while introducing this Bill said that the main intention was to give minimum security to the tenants. This minimum period of preemption was already gauranteed under 1956 Act. Except the resumption of land by land-lord, except slight change under the Old Act immediately after the lease was completed after six years, the land-lord was to exercise his option and resume the land without even a notice. But this access, except subject to Section 12 (a) has to be renewed and subject Section 12 (a) it can be resumed. Section 12 (a) only says about the mode of sale and all that. There is a particular anamoly when the land-lord wants to sell his land, he should give chance to the tenant. But no whisper about the market rate was there. If the land-lord says that he wants to sell it and says a particular rate, if the tenant is not going to purchase it, he can sell it. But I think, a reference could be made to the market price which would have been more just.

I would like to submit Mr. Speaker Sir that Section 6 of the Act is superfluous. The maximum rents are fixed. When such is the case, the special provision has been made for the fixation of fair rent. I think Section 6 is really superfluous and unnecessary.

Except Section 12 (a) there is nothing new in this Act to provide security of tenure or to protect the small ryots. But fundamentally I would like to bring to your notice that there is an anamoly in this Act. The old Act said that the tenancy could be expressed or implied. But as per the Indian Registration Act, all leases are to be reduced to writing and registered. This has given scope for further litigation. I just appeal to the Government through you Sir, that they would examine this aspect of the Act. Of cource, 12 (a) would give equal protection to small ryots also and that is a laudeble feature of course. Once again I would appeal to the Government through you Mr. Speaker Sir that the Government would examine fundamental anamoly which is created—I am afraid it would create new litigation. Thank you, Sir.

శ్రీ వై. సూర్యనారాయణమూర్తి:— అధ్యక్షా, సభానాయకులు ప్రవేశపెట్టిన కౌలుదారీబిల్లు న్యాయసమ్మతమయినదని, ఇరుపక్షాలకు న్యాయము చేకూర్చే మంచి బిల్లు అని విజ్ఞప్తి చేస్తూ, ఈ బిల్లుకు నా పరిపూర్ణమయిన సపోర్టును యిస్తూ కొన్నివిషయాలు మనవి చేయదలచుకొన్నాను. ప్రజలకు న్యాయము జరగాలి, అన్యాయము జరగకూడదు అనేది న్యాయవిచారణ చేసినపుడు భూఖామందు ఏ పద్ధతులలో కౌలుకు యిస్తే అతనికి ప్రయోజనము వుంటుంది. సేద్యముచేసే కౌలుదారు ఏ పద్ధతులు అవలంబిస్తే న్యాయము జరుగుతుంది అనేది ఆలోచించినపుడు ఈ బిల్లు చాల న్యాయముగా వుందని మనవిచేయక తప్పదు. కాని కొందరు సభ్యులు చేసిన విమర్శలు విన్నతరువాత నాకు ఒక అభిప్రాయము ద్యోతకమవుతున్నది. ఈ భూములను మేము సాగుచేస్తున్నాము కాబట్టి యీ భూములు మాకు దఖలు అవాలి అనే భావము కలుగచేసేదా? భూఖామందుల భూమిని

సాగుచేస్తున్నారు కాబట్టి భూఖామందు కౌలుదారు న్యాయముగా పరిష్కరించుకొనడము న్యాయమూ అనేది ఆలోచించినపుడు యిక్కడ కొందరు చేసే ఉపన్యాసాలలోని సారాంశము యేమిటో అర్థము కావడములేదు. వారికి వారు ఒకసారి హృదయపరిశోధన చేసుకోవాలని మనవిచేస్తున్నాను. నాకువున్న భూమిని కౌలుకు యిచ్చినపుడు కౌలుదారుకు యివ్వవలసిన రక్షణలు గురించి పబ్లిక్ ప్లాటుఫారమ్‌మీద స్పీచ్ ఒకరకముగా యిచ్చి ఆచరణలో వాటితో ఏకీభవించకపోవటమా? అందువలన మాటకంటె చేసే చేతకు యెక్కువ గౌరవము వుండాలి. ఎన్ని తక్కువమాటలు చెప్పినప్పటికి మూలసిద్ధాంతాలకు విభేదము రాకూడదు. అలాంటి సంకల్ప సిద్ధి అవసరము. 4, 5 ఎకరాలు వున్న ఉద్యోగస్తులు, వితంతువులు, మైనర్స్, అంగవైకల్యం గలవారికి కొంత ధర్మము చేయవలసిన అవసరము వున్నదా లేదా? వారికి రక్షణ యివ్వవలసిన అవసరము వుందా లేదా? ఇది ప్రజాస్వామ్యము అవుతుందా కాదా? కుటుంబపరిమితి 6 యెకరాలు అని పెట్టినపుడు 6 ఎకరాలువున్న పై వర్గాలవారికి ఆ మాత్రము మినహాయింపులు యివ్వకపోతే యేమి న్యాయము జరుగుతుంది అని అడుగుచున్నాను. 6 ఎకరాలు మినహాయించినందువలన కౌలుదారులకు ఏమీ నష్టము వుండదని అనేకమంది చెప్పగలరు. భూఖామందు తన భూమిని అమ్ముకోవాలంటే రేటుదగ్గర తగాదా ఉత్పన్నమవుతున్నది. ఏభావాన్ని చేసినా, ఏ బిల్లును మార్పుచేసినా కోర్టుకు పోకుండావుండే పద్ధతులలో సవరణచేయాలి. 6 ఎకరాల వారు అమ్ముకొనేటప్పుడు భూఖామందుకు ఎంతరేటు యివ్వాలనేది నిర్వచింపవలసిన అవసరము వుంది. ఏరేటు నిర్ణయము చేస్తున్నామనేది దృష్టిలో వుంచుకోవాలి. అజుబాజా రేటు విషయము తెలిసినదే. ఎకరము 10 వేల రూపాయలరేటు వుంటే స్టాంపుడ్యూటీ తక్కువ అవడముకోసము భూమి వాల్యూని తగ్గించి ఏ 5 వేలో పెట్టుకొంటారు. అందువలన ఆ రేటును నిర్ణయిస్తే న్యాయము ఏమాత్రము కాదు. ఇంతరేటు అని భూఖామందు అన్నా అది న్యాయముకాదు. ఏ తరగతికి చెందిన భూమిఅయినా కానివ్వండి, దాని వాల్యూని నిర్ణయించేదానికి ఒక నిర్వచనము యిస్తే బాగుంటుంది. 10 ఎకరాలు భూమి కలిగిన రైతు కౌలుకుకూడ భూమి తీసుకొనకూడదు అనే అంశము వుండడము అవసరము. ఎవరయితే భూమిలేనిపేదలు వున్నారో వారికియిచ్చి సాగుచేయించే అవకాశము కలుగజేయాలి తప్ప 10 ఎకరాలు కలిగిన రైతుకూడా యింకా భూమిని కౌలుకుతీసుకొని చేసే అవకాశము లేకుండాచేయాలని మనవిచేస్తున్నాను. భూమిని అమ్ముకొనేటప్పుడు రేటు నిర్ణయముచేయడములో కూడ కౌలుదారు చెల్లిస్తున్న శిస్తుకు ఏ 25 రెట్లో యిచ్చే పద్ధతి ఏర్పాటుచేస్తే బాగుంటుంది. ఇక కౌలుదారు యెవరు అని నిరూపణ చేయవలసిన అవసరం వుంది. కౌలుదారుకు కౌలు వ్రాసియిచ్చినట్లు వుండదు. మూజువాణి కౌలుతో ఉద్ధారకుడుగావుండి పనిచేస్తున్న వ్యవహారముగా జరుగుతున్నది, ఆ సందర్భములో కౌలుదారు అని నివారణచేయడానికి ఆధారము ఏమివుంది? దీనిని ఏ విధంగా ఋజువుచేసుకోవాలి? కౌలుదారు యెవరు అనే వైవిధ్యము రాకపోదేమో అనేది ఆలోచించాలని మనవిచేస్తున్నాను. మొత్తముమీద కోర్టుకుపోయే అవకాశము వుండకూడదని మనవిచేస్తున్నాను. పండిన పంటలో 30 శాతము భూఖామందుకు యివ్వాలని అంటున్నారు. ఎవరు వెళ్ళి పొలములో కూర్చొని తగాదా పడతారు? ఇంతవరకు

ఏ 10 బస్తాలో మక్తా అని అనుకొనేవారు. పండనపుడు 1, 2 బస్తాలు కొట్టివేయడము జరుగుతూ వుండేది. 30 శాతము అంటే యెంత పంటఅనేది ఋజువుచేయాలి. పొలానికి యెవరు కాపలా కూర్చొనగలరు ? వితంతువులుకాని, మైనరులుకాని పొలానికి పోయి కూర్చొనగలరా ? 30 శాతము అన్నపుడు డబ్బురూపములో అయితే యింతయివ్వాలి, ధాన్యము అయితే యింతయివ్వాలి అనేది క్లియర్‌గా చెబితే న్యాయము జరుగుతుందని మనవిచేస్తున్నాను. ఏ చట్టము చేసినప్పటికి కోర్టుకుపోయే పరిస్థితి లేకుండావుండే విధంగా మార్పులు చేయాలని చెబుతూ, ఇరువర్గాలకు నష్టమురాకుండా వుండే పద్ధతిలో వుండాలని ఆ విధంగా న్యాయము కలుగచేస్తారని ఆశిస్తూ ఈ బిల్లును నేను సమర్థిస్తున్నాను.

శ్రీ ఎ. మాధవరావు:—అధ్యక్షా, ఈరోజు యీ బిల్లును గురించి మాట్లాడేటప్పుడు రాజకీయ ఉపన్యాసధోరణిలోగాని, లేకపోతే పార్టీ ధోరణిలో మాత్రము మాట్లాడదలచుకో లేదు. ఈబిల్లు ఇంపాక్టు యావత్తు ప్రజానీకముపయిన యెంతవరకు వుంటుందనే దృష్టితో చెప్పదలచుకున్నాను. ఇందాక శ్రీ రాజేశ్వరరావుగారు Hyderadad Jagirdor Atolition Act, అప్పటి టెనెన్సీ ఆక్టును దృష్టిలో పెట్టుకొని మాట్లాడారు. ఆంధ్రలో ఎస్టేట్స్ అబాలిషన్ ఆక్టు, రైత్వారీ ఆక్టు, యివిరెండు ఉంటున్నవి. సిద్ధాంతం రూప్యముగా కమ్యూనిస్టున్ని, అనుభవములోకి వచ్చి మిక్స్‌డ్ ఎకానమి పద్ధతిలో—మనకు జరిగిందేమంటే, ఉట్టికి ఎక్కలేనమ్మ స్వర్గానికి యెక్కుతుందా అన్నట్లుగా తయారు అయిపోయింది మనవిధానము. ఈ రోజు మనము చదువుకొన్నవారికి ఉద్యోగాలిచ్చే పరిస్థితిలో మేము ఎస్టేటు అబాలిషన్ ఆక్టు క్రింద రైత్వారీ పట్టాలు అందరికి యిచ్చి బ్రిటిష్ ప్రభుత్వములో ఏ రైత్వారీపట్టాలు వుంటూవచ్చాయో—రెండు సమానం చేశారు. ఇప్పుడు ఆంధ్రలో మెజారిటీ రైత్వారీ పట్టాలుండేవారు అందరు సుమారు 10, 15, 20 యెకరాల లోపు ఉండేవారే ఉన్నారు. ఈ రోజు సీలింగు ఆక్టు అమలులోకి వచ్చిన తరువాత ఒకవేళ ఏ సందర్భములో అయినా పెళ్ళాంపేరుతో, పిల్లలపేరుతో అనిపెట్టి చట్టాన్ని తప్పించుకోడానికి ప్రయత్నము చేసినా వాస్తవ పరిస్థితులలో ఆలోచించి చూచినప్పుడు, సీలింగ్ ఆక్టు ప్రకారం 30 ఎకరాలకు మించివుండే పరిస్థితి లేదు. ఏదో బిల్లులో, సుమారు 100 ఎకరాలువుండే మోతుబరుగా చిత్రించి దానిని అమలులో పెడతాము అంటే అది సవ్యంగాలేదు. 20 ఎకరాలు వుండే రైతుకు, బాగా పనిచేసేవాడు అయితే, మొత్తము ఖర్చులు పోగా సంవత్సరానికి ఎనిమిదివేల రూపాయల ఆదాయము వస్తుంది. లేకపోతే యింకా తక్కువే వస్తుంది. సింగల్ క్రాప్ వుండే పరిస్థితులలో—ఈ ప్రభుత్వము ప్రజలకు ఉద్యోగం కల్పించని పరిస్థితులలో, ఆరైతు ఎనిమిదివేల రూపాయల సంవత్సర ఆదాయముతో తన భార్యాపిల్లలను ఎట్లా పోషించుకోగలడో ఆలోచించాలి. Socialistic pattern of life అని చెప్పే సందర్భములో నిజమయిన కౌలుదారీచట్టము యెక్కడ వుంది? 8. 9 ఎకరాలున్నవారు ఉద్యోగరీత్యా హైదరాబాదుకు రావలసివుంటే, వారు తమ భూములను భాగ్యవంతులకే కౌలుకు యిస్తారు. ఎందుకంటే మక్తా యివ్వకపోతే దావా వేసి వసూలుచేసుకోడానికి అవకాశ ముంటుందని—ఈ బిల్లు ఇంట్రడ్యూస్ చేసినతరువాత నేను స్టాటిస్టిక్స్ గేదెర్ చేశాను. కౌలుదార్లుగా ఉన్నటువంటి పేదవారు నూటికి 15, 20 మంది కూడా లేరు. నూటికి 80 మంది ధనవంతులే ఉన్నారు. అందుకనే

యీరోజు ధనవంతులు మరీ ధనవంతులయ్యారు. పేదవాడు మరీ పేదవాడు అయినాడు. ఇది కౌలుదారీచట్టములో ఉన్నటువంటి లోపము. ఈ ధనవంతులు, స్వంత భూములను చేసుకుంటూ మక్తాకు కూడా తీసుకోవడంవలన ఆదాయాన్ని యెక్కువ చేసుకోగలుగుతున్నారు. ఇది గ్రహింపక, యీ బిల్లు Socialistic pattern of life లో పేదవాడికి ఉపయోగపడుతుందని చెప్పడమంటే, మసిపూసి మారెడుకాయ చేయడంతప్ప యింకొకటి కాదు. ఈ రోజు 30%, 25% గ్రాస్ ప్రొడ్యూస్ అని చెబుతున్నారు. దేనివలన చెబుతున్నారు? దీనివల్ల పేద కౌలుదారు యెంతో నష్టపడిపోతాడు. అనగాని భగవంతరావు గారిని యితరులను నేను అడుగుతున్నాను. ధనవంతులు కౌలుకు తీసుకుంటున్నారంటే వారుతొరేది గడ్డి యితర హంగామాతప్ప మరేమిలేదు. పేదవాడి విషయం అట్లాగాదు. అటువంటప్పుడు 30%, 25% చేస్తే, భాగ్యవంతులను మరింత భాగ్యవంతులు చేయడము కాదా! 300 రూపాయలు సంపాదించే అప్పర్ డివిషన్ క్లార్కు, అతడు మక్తాకు యిస్తే వచ్చిన ఆదాయం, యీ రెండుకలిపి చూచినా, అతని సంవత్సర ఆదాయం తక్కువేగదా! అసలు కౌలుదారుచట్టం క్రింద కౌలుదారుగాచేసే పేదవాడికి సంవత్సరానికి ఎంత ఆదాయం వస్తుందో అంచనా కట్టారా? అది చేయకపోతే Socialism, Socialittic pattern of life అని చెప్పుకుంటే సమంజసముగా వుండదు. అందువలన పేదవాడికి సంబంధించినంతవరకు 30% పెడితే పెట్టారుకాని, భాగ్యవంతులుగా వుండేటటువంటి కౌలుదారులకు అయితే 50% గ్రాస్ ప్రొడ్యూస్ అట్లాగే వుంచాలని చెబుతున్నారు. అయిదు ఎకరాలకు తక్కువగా భూమిఉండి ఎన్.జి.వో. లుగా పనిచేస్తున్నవారు, వారిజీతము వారికి వచ్చే మక్తా రెండు కలిపిచూచినా సంవత్సర ఆదాయం చాలా తక్కువ, చాలా హీనం కూడా. అది లేకపోతే వారు బ్రతుకలేరు కూడా. అటువంటప్పుడు అయిదు యెకరాలకు తక్కువగా వుండే ప్రతివారికి కూడా టెనెన్సీ ఆక్టుక్రింద exemption యివ్వవలసివుంటుందని చెబుతున్నాను. దీనిని రూపొందించేటప్పుడు వాస్తవ విషయాలు గమనించాలని నా అభిప్రాయం. రాజేశ్వరరావుగారు మాట్లాడుతూ, రిట్రోగ్రేడ్ అవుతున్నామన్నారు. రూలింగ్ కాంగ్రెసు చెబితే, కమ్యూనిస్టులు చెబితే—I may say that they are intended for patching purposes. Tenants కు protection యివ్వాలన్నారు వారు. వాస్తవం చెబుతున్నాను. 1956, 58 ల నుండి ఈ టెనెన్సీ ఆక్టుక్రింద చావనివ్వరు, తెగనివ్వరు. నాలుగయిదు యెకరాలు వుండేవాడు అమ్ముకోడానికి వస్తే కొనేవాడు అందులో వున్నవాడిని తొలగిస్తేగాని నేను తీసుకోనంటాడు. అందులో వున్నవాడు, పగిడి యిస్తేగాని నేను వదలను అంటాడు. ఈ పద్ధతివలన బీదవాడు మరీ బీదవాడు అవుతున్నాడు. ధనవంతుడు మరీ ధనవంతుడు అవుతున్నాడు. What more protected tenancy is required, I don't understand. Is it not a benefit for the rich landlord who had already additional comforts and additional affluent circumstances. Is he not being benefited out of it? అధ్యక్షా, ఈ దృష్టిలో ఆలోచించినట్లయితే యీ 35% చాలా పొరపాటుగా ఉన్నది. ఇంకొకటి చెపుతాను. ఉద్యోగముచేసే ఆయన అక్కడకుపోయి, గ్రాస్ ప్రాఫిట్ లో 30%, 25% ఉంటే అచ్చట కూర్చుని ఏమయినా పొదిస్తారా, దానిని గురించి? నా స్వవిషయములో ఒకటి చెపుతాను; ఒకచోట, ఒక సమయములో కోర్టు దృష్ట్యా వెళ్ళవలసివచ్చినప్పుడు, నేను అక్కడ

కూర్చునిఉన్నా. అతను నాకు తెలియకుండా ప్రక్కనే యేదో ఒత్తిడిలో ఆయనను వేసిన పరిస్థితులు ఉన్నాయి. ఇక్కడ యీ పట్టణవాసులలో పేదలు అందరూ పోతే అక్కడ వుండేవాళ్ళు జవాబుకూడా చెప్పరు. అందువలన ఆలోచించవలసి యున్నది. ఇంకొక సంగతి మనవి చేస్తాను. ఏ సందర్భములో కూడా మేముపట్టిన కుందేటికి రెండేకాళ్ళు అని అన్నట్లయితే వాళ్ళు ఒకనోటీసు యిచ్చి 15 రోజులు ముందు, మేము హార్వెస్టు చేయ బోతున్నాము. కాబట్టి మీరు......అందువలన నేనుచెప్పేది యేమంటే కనీసము 15 రోజులు హార్వెస్టు ముందు నోటీసు యిచ్చి అందజేయవలసి ఉంటుంది.

రెండవది. మైనర్లు, వితంతువులు ఉన్నారు. వాళ్ళను ఏమిచేయ్యాలి? ఈ 30% ఇచ్చి వాళ్ళకు ఏమి జీవనాధారము లేనప్పుడు వాళ్ళకు సంబంధించినంతవరకూ యేమి చెయ్యాలో ఆలోచించవలసివుంటుంది. మైనర్లు, వితంతువులు ఉండేటప్పుడు ఈ టెనెన్సీ ఆక్టు అప్లయికాకుండా ట్రాన్స్ఫర్ ఆఫ్ ప్రాపర్టీ ఆక్టు క్రిందనే, వాళ్ళవాళ్ళకు సంబంధించిన హక్కులను నిర్ణయించుకొనే హక్కు వీళ్ళకు ఉండేటట్లుగా చేయడము మంచిది. అంతే గాకుండా ఎన్.జి.వో.కు సంబంధించినంతవరకూ కూడా, వీళ్ళకు సంబంధించినటువంటి హోల్డింగ్సు 5 ఎకరములుగానీ, 7 ఎకరములు లోవుగాని ఉన్నట్లయితో వాళ్ళకు కూడా exemption ఇవ్వవలసిన అవసరము ఉన్నది. దీనిని ఆలోచించవలసిన పద్ధతి ఒకటి ఉన్నది.

మూడవది. ఇంకొకటి యిక్కడ ఆలోచించవలసివస్తుంది. ఒకరు కోర్టుకు వెళ్ళవలసివస్తుంది. కోర్టుకు వెళ్ళిన తరువాత ఒక రిసీవర్నో, కమిషనర్నో అపాయింట్ చేస్తాడు. ఆక్షన్ చేస్తాడు. ఆక్షన్లో హైయెస్టు బిడ్ వస్తుంది. ఆ హైయ్యెస్టు బిడ్ వచ్చినప్పుడు యీ 35%, 25% అనే చెప్పారు. దానిప్రకారము ఆక్షన్లో కమిషనర్గానీ, లేక రిసీవర్గానీ చేయాలనే లేకపోయినట్లయితే ఏ సందర్భములో దానికి highest bidను యివ్వాలని కోర్టుకుపోయినవాడు కోర్టుఫీజు కట్టి, అంతాకట్టి డబ్బు ఖర్చుపెడితే, ఇంక 35% పెడితే, ఆయనకు Zero per cent వస్తుంది. కాబట్టి ఆ సందర్భములో అంతా exemption క్రింద వానిని ఆలోచించాలి.

దేవాలయములకు సంబంధించినంతవరకూ టెనెన్సీ అనేది లేకుండా చేసారు. అది పొరపాటు. నాకుతెలిసిన నెల్లూరు రంగనాయకులపేటలో 30 ఎకరాలు మాగాణీవుంటే రెండుపుట్లు వడ్లు రావు. అదీకాకుండా రెవిన్యూ ఇన్స్పెక్టరునుంచి, ఫెయిర్ రెంట్ క్రింద ఆంధ్ర టెనెన్సీ ఆక్టుక్రింద పెట్టి త్వరలోనే "అలో రామచంద్రా" అంటూ నిత్యనైవేద్య ధూపాలంకరణములు లేకుండా ఉన్నది. అందువలన ఏ సందర్భముగా వోపన్ బిడ్డింగు పెట్టినప్పుడు ఆ వోపన్ బిడ్డింగులో 5 సంవత్సరములు, 6 సంవత్సరములు, ప్రమాణము న్యాయప్రకారముగా ఇస్తే అక్కడ వచ్చిన ఇబ్బంది ఏమివున్నది? వారికి ఇష్టమువుంటే వారు పాడతారు. వచ్చిన డబ్బు తీసుకొంటారు. దానితో కొన్ని పరిస్థితులు ఏర్పడతాయి. ఇప్పుడు ఉండేటటువంటి ఈబిల్లును సరిచేసి, ఇచ్చట యింకా కొన్ని అవసరమైన వాస్తవికపరిస్థితులను గుర్తించకపోయే సందర్భములో యీ టెనెన్సీబిల్లు మిక్కిలి ఇబ్బందులు

కలుగజేస్తుంది. I therefore say that this will be only for the benefit of encouraging litigation, advocates and touts, and also for earning court fee. If the Government really want to get rid of some elements of society, the only way by which you can do is to take into consideration all aspects of the problem by taking a bird's eye view of things and the possible impact on the public instead of degeneration.

ఇంకొక విషయం నాకు మొన్న ఒక ఆయన జవాబు వ్రాసాడు "మీరు యం. ఎల్. ఎ.స్ అంతా ఇంతమంది ఉన్నారు. చదువుకొన్నవాళ్ళు అంతా ఉన్నారు. వాస్తవిక దృష్టిని గుర్తు ఎరుగకుండా నేలవిడచి సాము చేస్తారేమండీ. నాభూమిని నేను స్వంతముగా చేసుకొంటున్నాను. అందుకు ఆక్షేపణలేదు. దీనివల్ల ఎంత మంది బాధ పడతారు. నిజముగా భోజనమునకు లేకుండా చనిపోయె పరిస్థితి ఏర్పడు తున్నది, వాస్తవ విషయములు గుర్తించండి" అని.

శ్రీ కె. ఈశ్వరరెడ్డి (పత్తికొండ):— అధ్యక్షా, దాదాపు గ్రామసీమలలో ఈ నాడు నాల్గవ వంతుమంది కౌలుదార్లుగా ఉన్నారు రైతాంగములో 5 ఎకరములు, 10 ఎకర ములు కొనుక్కోగలిగిన చిన్న రైతులు కూడా ఈనాడు అంతో ఇంతో భూస్వామి దగ్గర నున్నటువంటి భూమిని కౌలుకు తీసుకొని జీవిస్తున్నారు. ఈ కౌలుదారు యెవరో గ్రామ లెఖలలో ఆధారములు లేవు, పన్నులు వసూలు చేయుటకు కావలసిన లెఖలలో పేర్లు కన పడతాయి గానీ, సాగుదార్లు రెండవ నెంబరు అడంగలులో ఒక కాలం ఉన్ననూ, ఇచ్చట ఉన్నటువంటి కౌలుదార్లను వ్రాయడమనేది మొదటనుంచీ ఆచారముగా లేదు. అందు వల్ల ఒక కౌలుదారు కూడా అందులో ఎక్కడా కనిపించడము లేదు. ఇటీవల ఈ 5, 6 సంవత్సరములలో కౌలుదారీ చట్టము వచ్చినప్పుడు, ఆ తరువాత ఈ బిల్లు వచ్చిన తరువాత గానీ, రిజిష్టర్డు డీడ్ గాని లేదా కౌలుదారు దస్తావేజు వ్రాయించే పాతకాలపు కాగితముల పద్ధతిలేకుండా, భూస్వాములు తాము వ్రాయించు కొనేవి వ్రాయించుకొంటారు గాని కౌలు దార్ల మధ్య వ్రాయించరు అన్న మాట — ఇలాంటి పద్ధతులు కూడా ఇటీవల ప్రవేశ పెట్టబడుతున్నాయి. కాబట్టి కౌలుదార్లు ఎవరో మనకు ముందు తెలియనే తెలియదన్న మాట. కాబట్టి కౌలుదార్లు ఎవరో ఏమో తెలియకుండా మనము కౌలుదార్లు ఉన్నారని చట్టముచేయ బోవడము చాలా హాస్యాస్పదముగా ఉన్నదని మొత్తముమీద ప్రధానమైన అంశము. తరువాత ముఖ్యముగా కౌలుదారుకు భూమి మీద హక్కు కలుగజేయాలని, క్రమేణా వారికి భూమి యాజమాన్యము కూడా సంక్రమింప జేయాలని, భూమి యొక్క ఖరీదు, ఆ భూమి యొక్క శిస్తునుబట్టి దానికి కొన్న రెండింతలు మూడింతలు అయిదిం తలు ఆ ప్రాంతీయ పరిస్థితులనుబట్టి, ఖరీదు యేర్పాటుచేసి అది కొన్ని "గింతలలో" ఏ 10, 15, 16 'గింతలలో' చెల్లింపచేసుకొనే పద్ధతులలో చెల్లింపచేసుకొనే ఆ కౌలుదారు భూమి మీద యాజమాన్యము హక్కు ఇచ్చేటువంటి పద్ధతి కావలసి ఉన్నదని చెప్పవలసి యున్నది. మొత్తము మీద కౌలుదార్ల రక్షణ చట్టము అంటే, దానికి వెనుక నున్న ఉద్దేశ్యము ఆ కౌలు దారు నిజముగా ఆ భూమిని దున్నేటువంటి కౌలువారికే అనాదిగా అనుభవిస్తున్న హక్కు ఆ భూమి మీద యాజమాన్యము హక్కు ఇవ్వాలి. ఏదైనా దానికి

పట్టాదారుగా చెయ్యాలన్నది దానికి వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యము. దీనిమీదనే ఈ ఉద్దేశ్యములు ఏమైనా ప్రస్తుతము ఉన్న కౌలుదారుకు రక్షణలు ఈ బిల్లులో ఉన్నవా? ఈ బిల్లు అనుసరించి ఇచ్చినటువంటి జాయింట్ సెలక్టు కమిటీ సిఫార్సులు ఏమైనా ఉన్నవా అని మనము పరిశీలించ వలసి ఉంటుంది. కౌలు దార్లను యెప్పుడు పడితే అప్పుడు, తొలగిస్తునందువల్ల భూములు చెడిపోతున్నాయి. దానికి తగినటువంటి సత్తువ, అదునుకు తగిన సేద్యము చేయకుండా ఉండడము వల్ల దానిమీద అధికోత్పత్తి కుంటు పడుతున్నది, నిజముగా ఆ కౌలు దార్లు ఆ భూస్వాముల చేతులలో కీలుబొమ్మలుగా ఉండి. ఎప్పుడూ అతని చెప్పు చేతలలో ఉండవలసి ఉన్నది. ఆర్థికముగా సాంఘిక ముగా అన్ని విధముల కూడా ఆ గ్రామముల అభివృద్ధి చివరకు ఈ భూస్వామి యొక్క గుప్పెటలోనే ఉండవలసి వస్తున్నదని చెప్పి ఒక భూస్వామి దాస్యమునుంచి తనకు బైటికి విముక్తి కల్గించి ఆభూమి మీద తనకు హక్కు కలిగించాలన్నది, భూసంస్కర ణలు వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యము. ప్లానింగు కమిషన్ కూడా స్వరాజ్య పోరాటము నుంచి సాగుచేసుకొనే హక్కులను ఇవ్వాలనేటువంటి నినాదములో ఉండే ఆంతర్యము కూడాఇదే. వీటి అన్నిటి దృష్ట్యా ఇప్పుడు మనము ప్రవేశపెట్టేటటువంటి బిల్లులో ప్రధాన మైన ఉద్దేశ్యము ఏదైనా నెరవేరుతున్నదా అని మనము చూస్తే అటువంటిది ఏమీలేదని చెప్పవలసి వుంటుంది.

ఈ నాడు కౌలుదార్లు ఉన్నారని అందరూ చెబుతున్నారు, వాళ్ళు లెఖలలో దాఖలా కనుపించరు. మనము యే ఆరు నెలలు సంవత్సరము, రెండు నెలలు క్రితము సాగుచేసే వాళ్ళ పేర్లను తెలుసుకోగల్గుతాము. అధికారులు ఏదో ఒక పద్దతిలో కొన్ని లోపములను తెలుసుకొనుటకు వీలుఉంటుంది. అందువల్ల ఆపద్దతులలోనే ఎవరెవరు కౌలుదార్లు ఉన్నారో, భూమి మీదకు అధికారులను పంపించి ఇతర పద్ధతులను ఆలోచించి ఆ కౌలుదార్ల పేర్లను తెలుసుకొనుటకు ప్రభుత్వము ఆలోచించ వలసి ఉంటుంది.

ఇంకొక విషయము ఏమిటంటే దేవాలయముల భూములలో సాగు చేసుకొనేటు వంటి కౌలుదార్లుకి దేవాలయ లెఖలలో తప్పకుండా వుంటాయి కాబట్టి వాటిని కనిపెట్ట వచ్చు. వాళ్ళకు ఈ కౌలుదార్ల చట్టములోనే వాళ్ళహక్కును ఈ బిల్లునుంచి మినహాయింపు చేయాలని జాయింట్ కమిటి సిఫార్సు చేయడము హానికరమైనది. వారికి కూడా ఇదే సూత్రములు ఎందుకు వర్తించవు, రైతుకువర్తించేటటువంటి సౌకర్యములు ఈ దేవాలయ భూములు సాగుచేసు కొనేటువంటివారికి కూడా వర్తింప చేయ్యాలన్నది సమంజసము. అందరూ ఒకే పద్ధతిలో సాగుచేస్తున్నారు కాబట్టి అదే ఏర్పాట్లతోనే ఆదే సౌకర్యము కల్గించడము సమంజసము.

కానీ భూములను ఎప్పుడు పడితే అప్పుడు మార్చేటువంటి పద్ధతులలో ఆ భూ ములు నిస్సారము అయి పోతాయి. చివరకు ఏ 'ఊట' గడ్డి కూడా మొలవదు. అది పబ్లిక్ ఆక్షన్ లో పెడితే దేవాలయములకు ఎక్కువ ఆదాయములు రావు. ఈ పబ్లిక్ ఆక్షన్ వల్ల ఇంకొక పెద్ద హాని కూడా జరుగుతుంది.

ఈ బిల్లువలన ఎక్కువ డబ్బువున్న వారే పబ్లిక్ ఆక్షన్‌లో పాల్గొని ఈ పోటీలో నిలిచి యీ భూములు కౌలుకు తీసుకోగలుగుతారు, గాని సామాన్యమైనటువంటి రైతులు పబ్లిక్ ఆక్షన్‌తో పోటీలోపడి దేవాలయ భూములను కౌలుకు తీసుకోలేరు. ఇంకొక ముఖ్యమైన విషయం. తర్వాత ప్లానింగు కమిషన్‌వాళ్ళు, యితరులు మనకు 25, 30 కౌలు రేటు ఉండాలని అనేకసార్లు సూచిస్తూ వచ్చినారు. అదే పద్ధతిలో బిల్లులో కూడా పొందుపరచినారు. కాని యిప్పుడు జాయింట్ సెలెక్టుకమిటీ మరొక అడుగు వెనక్కుపోయి 25, 30 వంతుకంటె యెక్కువ ఉండాలని అనడం చాలా నష్టం. కాబట్టి ప్లానింగు కమిషన్ సూచించినట్లు అయితేనేమి, మొదట బిల్లులో ఉండినట్లుగా అయితేనేమి 25, 30 వంతులకే వుంచడానికి కౌలురేటు నిష్ణయించడం అనేది చాలా సమంజసంగా ఉంటుందని భావిస్తున్నాను. అదేరేటు ఉండాలని నేను కోరుతున్నాను. తరువాత యెప్పుడుపడితే అప్పుడు నాలుగునెలలు నోటీసు యిచ్చి ఒకఫేమలీ హోల్డింగుకు తక్కువ ఉండేటటువంటి చిన్నరైతులు, వాళ్ళను చిన్నరైతులుగా తీసుకొని యెప్పుడుపడితే అప్పుడు వాళ్ళను భూములనుండి వెళ్ళగొట్టవచ్చు అనేటటువంటిది జాయింట్ సెలెక్టుకమిటీ రిపోర్టులో ఒక సూచన యిచ్చినారు. అది రైతులకు చాలా హానికరం. ఈనాడు భూములను రైతులు చాలా దుక్కచేసుకుంటేనే, సత్తువపెట్టి ఉంటేనే కౌలుకు యిస్తారు. గ్రామాలలో అటువంటివానికే యిస్తారన్నమాట. ధర్మాన అనుసరించి కూడా మరి యేటా ఆ కౌలుదారికే యిస్తారు. చట్టం లేకున్నా, ఏదీలేకున్నా కూడా అది గ్రామధర్మంగా భావిస్తున్నారు. పైరు వేసి, పెద్ద దుక్కచేసి ఉంటేకూడా ఏ సంవత్సరమో, ఏ రెండు సంవత్సరాల వరకు వెళ్ళనివ్వకూడదు అన్నమాట. నాలుగు నెలల నోటీసు యిచ్చేసి—నిన్ను భూమినుంచి వెళ్ళగొట్టుతున్నాము, నీవు బజారున పడు, నీకు ఎకరం భూమి ఉన్నాలేకున్నా అడుక్కుతిన్నా చింతలేదనేటటువంటి పద్ధతిలో నాలుగునెలల నోటీసు యిచ్చేసి ఒక ఫేమిలీ హోల్డింగును అర్ధఫేమలీ హోల్డింగు లోపల ఉండేటటువంటి యెవరయినాసరే ఆ ఫేమలీ హోల్డింగువరకూ కూడా యెవరయినా కూడా ఆ కౌలుదారును వెళ్ళగొట్టవచ్చు అనేటటువంటి సూత్రం జాయింట్ సెలెక్టు కమిటివారే సూచించినారు. అది కౌలుదారికి చాలా హానికరమయినది. దానిని తొలగించాలని నా అభిప్రాయం. భూస్వామి తనభూమిని అమ్మదలచితే తన కౌలుదారుకు అమ్మాలని ఒకటి ఉంది. కాని యీనాడు ఒక యకరం భూమిరేటు 10 వేలు రూపాయలు ఉంటే కొనగలుగుతాడా? ఈనాడు కౌలుదారు తన మామూలు గుత్తలనే చెల్లించలేకుండా ఉన్నాడు. ఇటువంటి రైతులు—ఇదిగో పక్కవాడు ఎకరం 4 వేల రూపాయలకు అడుగుతున్నాడు. ఆరేటుకు నీవుకొంటే కొను లేకపోతే లేదనిచెప్పి ఒక సంవత్సరం కాలంచూసి ఆ తర్వాత యింకొకరికి అమ్మడం అనేది యిది చాలా హానికరమైనది. ఈ కౌలుదారుకు ఏ ఉద్దేశ్యంతో అయితే భూమిని సంక్రమింపచేయాలనేటటువంటి సదుద్దేశ్యంతో మొదటినుంచి భూసంస్కరణల చట్టాలుచేస్తూ వచ్చినారో, ఏ అభ్యుదయవిధానాలు అయితే యీ కాంగ్రెసు ప్రభుత్వాలు మొదటినుంచి ఇందిరాగాంధీగారు చెపుతూ వచ్చినారో, భూమిసంస్కరణలు, భూమిపంపకం చేసివేద్దామని చెపుతూ వచ్చినారో దానికి సంపూర్ణంగా యిది విరుద్ధంగా ఉంది. కాబట్టి కౌలుదార్లనుంచి భూమిని బలవంతాన తీసివేసి యింకొకరికి అమ్మడం జరుగుతుంది. ఏ డబ్బువున్న

వాడో, ఏ పెద్ద షావుకారో, ధనవంతుడో, ఏ వడ్డీ వ్యాపారో యెకరం 5 వేలు, 6 వేలు రూపాయలు డబ్బుయిచ్చి కొనగలిగే స్థితిలో ఉన్నాడుగాని, ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం లాండ్ రెవిన్యూ చెల్లించలేని దుస్థితిలో ఉన్నటువంటి రైతు జప్తులు చేయించుకొనిదే చెల్లించడానికి చేతకాని ఆ రైతు యీ భూస్వామి చెప్పేటటువంటి రేటుకు ఆ రైతు కొనగలుగుతాడా ? ఎప్పుడూ కొనలేడు. కాబట్టి తెలంగాణా కౌలుదారీ రక్షణ చట్టంలో పొందుపరచబడినటువంటి అభ్యుదయకర అంశాన్నే ఇక్కడ కూడా చేర్చి దానిని అమలు పరచాలని నేను కోరుతున్నాను. అది యేమంటే ఆ భూమిశిస్తుకు కొన్నియింతలు ఆ ప్రాంతీయ పరిస్థితులనుబట్టి ఆ భూమియొక్క ధరను నిర్ణయించండి. దానిని 10, 15, 16 వంతులలో భూస్వామికి చెల్లించేట్లుగా ఏర్పాటుచేస్తే ఆవిధంగా కౌలుదారుకు భూమి చెందుతుంది. ఆ భూస్వామికి యెప్పుడయినా బాధపుడితే ఆ భూమిని అమ్ముకుంటానంటే యిది చాలా హానికరమయినది. చాలా అభివృద్ధి నిరోధకమైనటువంటి అంశం. కాబట్టి యిది సంపూర్ణంగా తీసివేయాలని నేను కోరుతున్నాను. మనం యీనాడు ఇందిరాగాంధీ గారు—యిదిగో భూమి పంచుతున్నాము అనిచెప్పి పెద్ద సమావేశం జరిపారు. ఆ పెద్ద భూసంస్కరణల చట్టం యేదో చేయబోతున్నదని దేశం యెదురుచూస్తోంది. ఇదిగో వస్తుంది కదా అని అనేకమంది శ్రమజీవులు యెదురుచూస్తున్నటువంటి యీ కాలంలో యీ వచ్చినటువంటి ప్రథమైనటువంటి యీ ప్రధాన కౌలుదారీబిల్లు ఎమెండ్‌మెంట్ వచ్చింది అన్నమాట. ఇది యెంతో అభ్యుదయకరమైనది అని మనం భావిస్తూ ఉంటే చాలా పొరపాటు. కౌలుదారుకు యీ భూమిమీద మనం హక్కు సంక్రమింపచేసేటటువంటి ఒక చట్టం మనం చేయలేకపోతే కౌలుదారుని భూమిమీదనుంచి వెళ్ళగొట్టేందుకు యీ చట్టం సరిపోతుంది. కాని, కౌలుదారుకు ఆ భూమిమీద హక్కు యిచ్చేదిగా లేదు. మొత్తం కౌలుదారీ విధానానికి స్వస్తిచెప్పి కౌలుదార్లు యెవ్వరు లేకుండాచేసే పద్ధతికాని యిది, కౌలుదారుకు భూమియిచ్చేది కాదు. భూస్వామి భూమితీసి యిచ్చేదికాదు. అటువంటప్పుడు భూమిపంపకం చట్టం యెట్లా వస్తుందని ప్రజలు సందేహించవలసివస్తుంది. దీనిని సంపూర్ణంగా మార్చివేసి యీ బిల్లు లాండ్ రెవిన్యూకు యిన్నియింతలు రేటు యేర్పాటుచేసి కొన్ని కంతులలో ఆ భూమియొక్క ఖరీదు చెల్లించుకునేటటువంటి పద్ధతి వర్తింపజేసి కౌలుదారుకు భూమిమీద పట్టాహక్కులు యివ్వాలని నేను కోరుతున్నాను. ప్రధానంగా కౌలుదారు యెవరో అన్నది తెలియదు కాబట్టి సమగ్రమైనటువంటి విచారణను జరిపించి సహృదయంతో కౌలుదారుకు యివ్వాలనేటటువంటి సదుద్దేశంతో ఆ విచారణచేసే పద్ధతి యీ బిల్లులో కనపడదు. గ్రామాలకు పోతే అది తప్పకుండా తేలుతుంది. ఈ రెండేళ్ళ నుంచి, యీ మూడేళ్ళనుంచి అవసరం అయితే 4, 5 ఏళ్ళ వెనక్కుకూడా పోయి అప్పటి నుంచి ఎవరెవరు యేయే భూమిని కౌలుకు చేస్తున్నారు అన్నది విచారించి లెక్కలు తయారుచేసి ఆ కౌలుదారుకు ఆ భూమిమీద హక్కు యిచ్చేటటువంటి మరొక బిల్లును ప్రవేశపెట్టాలని చెబుతూ సంపూర్ణంగా యీ బిల్లువలన ఉపయోగం యేమీలేదని చెపుతూ, యీ జాయింట్ సెలెక్టు కమిటీయొక్క రిపోర్టు ప్లానింగు కమిషన్‌లో మెజారిటీతో చేసినటువంటి రికమండేషన్సుకు చాలా హానికరంగా ఉన్నాయి అని యివి మొత్తం

మూలవిధానానికే చాలా వ్యతిరేకమయినటువంటి అవగాహన యిస్తుంది. కాబట్టి యీ బిల్లుకు స్వస్తిచెప్పాలని చెపుతూ నేను సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. రాములు:— అధ్యక్షా, యీ కౌలుదారీ ఎమెండ్‌మెంట్ బిల్లు ప్రవేశ పెట్టారు. ఈ బిల్లువలన నిజంగా కౌలుదారుకి యెటువంటిమేలు చేకూరదు సరికదా, క్రొత్త సమస్యలను సృష్టిస్తుంది. ఈనాడు భూకామందుకాని, కౌలుదారుకాని పరస్పర అవగాహనతో పరస్పరం సహకరించుకుంటూ సామరస్యపూర్వకంగా వ్యవహారం చేసుకుంటున్నారు. అటువంటి సందర్భంలో యీ బిల్లు ప్రవేశపెట్టి కౌలుదార్లను కోర్టులకు పొమ్మని హెచ్చరిస్తున్నట్లు కనపడుతుంది. కాని ఏమాత్రం కూడాను లాభం కలుగచేయదులే కౌలువారి చట్టం 1956 నుండి ఉంటున్నది. ఈ 14 సంవత్సరాలలో కూడా కౌలుదారీచట్టం క్రింద కౌలువార్లు యెందరు ఉన్నారనేది ఆంధ్రదేశంలో ఇప్పుడు కూడా లెక్కలు తీసినట్లు కనపడదు. ఇటువంటి పరిస్థితులలో కౌలువారు నేను అని ఋజువు చేసుకోవలసిన బాధ్యత రైతుమీద పెట్టి ఇటువంటి రక్షణలు కల్గిస్తున్నాము అని చెప్పడంలో మరియేమి అర్థమో నాకు తెలియకుండావుంది. నిజంగా భూమిమీద ప్రశాంతంగా సాగుచేసుకొనే రైతులను మీహక్కులు మీరు సంపాదించుకోవాలంటే తామే ఋజువు చేసుకొని కోర్టులకు వెళ్ళండి, కోర్టులలో మీ సమస్యలు పరిష్కారం చేయడానికి మేము బిల్లులు తెచ్చిపెడుతూ ఉన్నాం అని చెప్పడమేతప్ప మరి యేవిధంగా కూడా యీ కౌలుదారుకు రక్షణమాత్రం యీ బిల్లు కలగజేయలేదని చెప్పక తప్పదు. నిజంగా యీనాడు 30 పర్సెంటు గ్రాస్ ప్రొడ్యూస్ అనేది ఈ బిల్లులో తెలియజేస్తున్నారు. ఈ 30 పర్సెంటు దీనిని యెవరు నిర్ణయిస్తారు? దానికేమయినా ఏజన్సీ వున్నదా అంటే ఈ బిల్లులో అది యెక్కడా యిటువంటిది కనపడదు. ఇప్పుడు ప్రస్తుతం ఉండే చట్టాల ప్రకారం అయితే మరి భూకామందు కౌలుదారుకూడా వారు ఉభయులు కూడా అంగీకరించిన పెద్ద మనుష్యుల ద్వారా భూమిమీద ఎంత పంట పండుతుంది నిర్ణయించుకుంటున్నారు. అటువంటి నిర్ణయానికి కొందరు వ్యతిరేకంగాఉన్నా, మేము ఈ చట్టం తెచ్చిపెట్టి ఉన్నాము. 30 పర్సెంటు గ్రాస్ ప్రొడ్యూస్ ఇవ్వవలసివుంటుందని చెప్పడం అందులో యెవరు నిర్ణయిస్తారన్నది నిర్దేశించకపోవడం ఇది నిజంగా కౌలుదారుకును, భూకామందుకు కూడా ఒక కొత్త సమస్యను సృష్టిస్తున్నట్లు కనిపిస్తున్నది. అందుచేత ప్రత్యేకంగా ఒక స్పెషల్ ఆఫీసరుదగ్గరకు వెళ్ళి ఈ 30 పర్సెంటు గ్రాస్ ప్రొడ్యూస్‌క్రిందనే నిర్ణయం చేసుకొని వచ్చేలోగా భూమిమీద పంట ఏమి అయిపోయింది? అనేక నష్టాలు కలుగజేస్తున్నది. కాబట్టి కనీసం ఈ బిల్లులో 30 పర్సెంటు అన్నది నిర్ణయించక భూకామందు కౌలుదారు కూడా అక్కడవుండే పెద్దమనుష్యులను ఏర్పర్చుకొని అది నిర్ణయించుకోడానికి అవకాశం కూడా కలగచేయాలని కోరుతున్నాను. అంతేకాకుండా నిజంగా యిది సోషలిస్టిక్ పేట్రన్ ఆఫ్ సొసైటీ అని ఈ గవర్నమెంటు చెబుతున్నారు. కాని ఈ బిల్లులో చూస్తే భూకామందులు త్రీ ఫేమలీ హోల్డింగ్సువరకు స్వంతసేద్యం చేసుకోవచ్చునని అంటున్నారు. మరి కల్టివేటింగు టెనెంట్ టూ హోల్డింగ్సుకన్న యెక్కువ ఉండకూడదని అంటున్నారు. ఈ డిస్క్రిమినేషన్ యెందుకో నాకు తెలియకుండా ఉంది. ఇదేనా సోషలిస్టిక్ పేట్రన్ ఆఫ్ సొసైటీ లేకపోతే యిది సోషలిస్టిక్ పేట్రన్ ఆఫ్

పావరిటీయే అని నేను అనుకుంటున్నాను. తనభూమిని యెవరయినా అమ్మకునేటప్పుడు తాను ముందుగానే కౌలుదారికి నా భూమిని యింతవిలువకు నీకు అమ్మచూపుతానని తెలియ జేయాలి. ఆ విధంగా తెలియచేసినతరువాత కౌలుదారు ఆ భూమి కొనకపోయినప్పుడు, ఆ భూమిని యే రెండు సంవత్సరాలలోగా అమ్మాలి. ఆ రెండు సంవత్సరాలలో అమ్మక పోతే తిరిగి కౌలుదారుకు తాను అమ్మచూపేరేటు కూడా తెలియజేయాలి అని వుంది. నిజంగా యిది ఆచరణయోగ్యమైన ప్రతిపాదనా కాదు. కౌలుదార్లను భూమి కొనుక్కొనే అవకాశం యివ్వాలంట్నురు గాని మార్కెటులో ఎక్కువధర ఎవరు యిస్తే వారికి అమ్ము కొంటారు. తక్కువ ధరకు భూకామందు అమ్మడు. ఇది కౌలుదారుకు ఎట్లా ఉప యోగం? భూకామందు భూమిని తనఖాపెట్టితే తనఖాదారు భూకామందునుంచి డబ్బు రాకపోతే దావాచేసి కోర్టులో డిక్రీపొంది భూమి వేలంపెట్టుతాడు. అప్పుడు కోర్టులో కౌలుదారును, నీవు యీ భూమిని కొనుక్కొంటావా లేదాఅని అడుగుతారా లేక హైయేస్టు బిడ్డర్‌కు వేలంలో కన్‌ఫర్‌మ్ చేస్తాలో అదేమి కౌలుదారుకు సంబంధించి యీచట్టములో లేదు. కాంపిటీషన్‌లో నిలబడి హైయ్యేస్టుబిడ్ చేస్తేనే అభూమి దొరుకుతుంది. ఇది కౌలుదారుకు యేవిధంగా న్యాయం? ఇంకొకటి-కౌలుదారు యిద్దరు ముగ్గురు భూకామందుల భూమిసాగుచేస్తుంటాడు రెండుఫామిలీ హోల్డింగ్సు కంటె ఎక్కువ వుంటుంది. అధికంగా ఉన్న భూమిని ఆ యిద్దరు ముగ్గురు భూస్వాముల భూమిలో ఎవరి భూమి సరెండరు చేయాలి? సరెండర్ విషయంలో చాయిస్ యాక్టుకు భూకామందు కోర్టుకువెళ్ళి కౌల్దారు రెండు ఫామిలీహోల్డింగ్సు కన్న అధికంగా భూమిని కౌలుకు చేస్తున్నాడు. కాబట్టి నాకే సరెండరు చేయాలని కోర్టులో వ్యాజ్యం వేస్తే ఎవరికి యివ్వాలో యిందులో చెప్పలేదు. దీనివల్ల కోర్టు లిటిగేషన్ తప్ప మాములుగా ఆ వ్యవహారం పరిష్కారం చేసుకొన గలిగె పరిస్థితి యీ చట్టంలో లేదు. 1956 నుంచి యీ చట్టం ఉంటున్నా రికార్డు రైట్స్ సృష్టిం చలేదు. అది లేనందున కల్టివేటింగ్ టెనెంట్ ఋజువుచేసుకొన వలసిన బాధ్యత రైతు మీదనే పెట్టితె యిది ఏవిధంగా ప్రొటెక్షన్ యిస్తుంది? రైతులను కోర్టులకు యీడ్చి మీ వ్యవహారం మీరే పరిష్కరించుకోండి అనే విధంగా చట్టంచేస్తే కౌలుదార్లకు ప్రొటె క్షన్ ఏమి ఉంటుంది? శాసనం ద్వారా కౌలుదార్లకు ఏమి రక్షణ లేకుండా న్యాయం కలుగజేయకుండ; కోర్టులకు యిచ్చే పద్ధతిలో యిది ఉందని యిది కౌలుదార్లకు మేలు చేసి రక్షణ కలిగించే విధంగా లేదని హెచ్చరిస్తూ, నాకు యీ అవకాశం యిచ్చి నందుకు తమకు ధన్యవాదములు తెలుపుతున్నాను.

Sri T. V. Raghavulu (Gopalapuram) ;— Sir, While I rise to support the Bill before us, I would like to make certain observations. At the outset, I would like to submit that this is a step in the right direction. Not only that, it is a forward step also. This can be seen from the very fact that the tenant under this Bill, if it is passed into law, is going to get, instead of 50 per cent, 70%. That is an improvement, certainly a very big improvement in the direction of improving the lot of the tenant. I do not think there are any two opinions as

regards the improving the lot of the tenant. No doubt, the tenant is the man behind the plough and whatever be the party to which we belong either on this side of the House or on that side of the House, everybody is agreed upon one thing, namely, that the actual tiller of the land, the man behind the plough, should not be allowed to be exploited by middlemen, and it is only to achieve that objective that we have been thinking of and also making certain legistation ever since we won our Independence. This is, as a matter of fact, an amendment to the Principal Act of 1956. This is only to better the status of the tenant and it has enhanced his share by another 20 per cent. That is an improvement.

It is true some of the members, Mr. Rajeswara Rao especially, have indulged in a very very extravagant language. He has tried to heckle the so-called socialist mottos of the ruling Congress here. But I would like to submit one thing and I would like to make an appeal to Mr. Rajeshwara Rao to think of the realistic situation now obtaining in the country. We cannot get away from certain facts regarding the relationship between the tenant and the land-owner. I am told that 163 million people living in rural India are depending on land of 163 million acres. That is, it works out to one acre per capita. That is a fact we cannot get away from. When we admit this, we can automatically say that there is so much pressure on land. When we say there is so much land hunger, how are we to improve the condition or the fate of the tiller. That is the question. It is no good providing for all kinds of amenities for the tenant. Simply because you provide for them, it does not appear that he is going to benefit by them. We must be in a position to implement them. The actual tenant must be in a position to take advantage of the provision we make here. Unforturately, we know the fate of several things. It is very easy for us to place on the Statute Book any law. We have prescribed that when one lends money he should not charge more than O-8-4 per month per hundred rupees. Are we going to get money at that rate? No. Several pronotes are there, and when we borrow actually we are obliged to put as capital something more than we actually borrow only to cover the difference in the rate of interest. So also when we are in a hurry; when we are anxious to help the tenant, unforturately, he is too big to be helped. He must help himself. Supposing I have 5 acres of land and I want to place it at the disposal of somebody to till it. When ten people compete amongst themselves, when there is so much competition among the tenants themselves, when there is very little land to be spared and when there is no surplus land, how are we going to help the tenant? Whatever be the legislation that we make here, he will not be able to assert himself and take advantage of that position in law. That is the thing. That is the actual thing. That is the realistic situation obtaining in our villages. Unfortunately we cannot afford to be blind to that. It is no good saying that we should go forward and things like that. It is true, we will have to go

forward ; but at the same time we should go catiously ; we should be careful enough when we go forward.

I am gland some friends have also taken objection to the exemption of temple lands from the operation of this Bill. But I would like to oppose it also. As a matter of fact, temple is a social institution. Whether people have regard for God, whether they have faith in God, that is a different thing. But we cannot dispute that this is a social institution, and when lands are attached to temples and are meant for tenants running the temples, how are we not justified in exempting them from the operation of this kind of legislation ? I am always in favour of exemption to lands of temples. There may be corrupt practices here and there, but that is on reason why we should simply place these lands under the fetters of this legislation. So, I am always for and am always favourably inclined to give exemptions to temple lands.

Another thing is, in the case of minors, in the case of widows and in the case of handicapped people certain examptions are pleaded for. It is a very good thing, and it is worthwhile giving such exemptions, but even there some friends have gone to the extent of saying "supposing there is a poor widow and she has 4 or 5 acres of lands ; why should this apply to that land also ; why should she not be given a favourable relationship with the tenant?" That is the kinp of plea urged on behalf of a poor widow. It is true it can easily be provided for. But how are we going to make that distinction ? How are we going to enforce it and implement ? So, when we think of social legislation, especially legislation of this kind, we will have to be very cautious.

I am glad that this is a very balanced legislation. It is not fair to take an extreme attitude either in favour of the landlord or in favour of the tenant. This is a balanced way of looking at things. We have to see that the relationship between the landlord and the tenant should not be strained. We should also see that this land legislation is not allowed to have any kind of adverse effect on food production. That is the second aspect. And the third, more important than anything else is, we have to see that social justice is also kept in view. I am very happy to say that this is a step in the right direction and we are going, though at a slow place, in a steady manner.

శ్రీ ఎం. వీరరాఘవరావు:— అధ్యక్షా, ప్రభుత్వము ప్రవేశపెట్టిన యీ టెనన్సీ బిల్లును నేను పూర్తిగా వ్యతిరేకిస్తున్నాను. కారణం ఏమిటంటే రైతులకు ఇనాందార్లకు-భూస్వామందుకు, కౌలుదార్లకు మధ్య ఉన్న అన్యోన్యత యీ శాసనంవల్ల పూర్తిగా చెడిపోయి—కౌలుదార్ల చేతిలో ఉన్న భూములు— 56 లో చేసిన శాసనమునకు ముందే-చాలామటుకు పెద్ద రైతులు తీసుకొని స్వంత సేద్యం చేసుకొంటున్నారు. గుమాస్తాలు, ఉద్యోగులు, వ్యవసాయం చేసుకొనటానికి తగిన శ్రోమతలేనివారు, నీరు రాదనో,

ప్రక్కన ఉన్న పెద్దరైతు బాట ఇవ్వడనో భయం ఉన్నవారు, వ్యవసాయం చేయటానికి కావలసిన ధైర్యం లేనివారు వారి తాలుకు ఉన్న కొద్దోగొప్పో భూమి తాకట్టుపెట్టి డబ్బు ముందు తెచ్చుకొని తన భూమి కౌలుకు ఇచ్చినవారు మాత్రం యీ కౌలుదారి చట్టం క్రింద నలిగిపోతున్నారు; బాధపడుతున్నారు. పెద్ద కమతాలు ఉన్న పెద్దరైతులు తమ భూములనుండి కౌలుదార్లను బేదఖలు చేసి స్వంతసేద్యం చేసుకొంటున్నారు. ఈ కౌలుదారి బిల్లులో మెరకభూములలో మొత్తం పండే పంటలో 25 శాతం అని, పల్లపు భూములలో పండే పంటలో 30 శాతం అని ఒక క్లాజు పెట్టారు. ఆ పండిన పంటలో 25 శాతం ఇంత, 30 శాతం ఇంత—అని నిర్ణయించేది ఎవరు అని నేను ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. తన పంట భాగం నిర్ణయం చేసుకొనటానికి, కౌలుకు ఇచ్చిన చిన్న ఇనాందారు లగాయితు పెద్ద భూఖామందువరకు—రాత్రింబగళ్ళు కావలా కాసి పంట యెంత పండిందో సరిచూసుకొంటూ, ఆ కౌలుదారుతో తగవు పడుతూ గలాటా పెంచుకొంటూ పంట కాపాడుకోవాలి తప్ప— యీ 30 శాతం, 25 శాతం అన్నది ఎవరూ నిర్ణయించలేరు. మెరకభూములలో విత్తనాలు వేసినపుడు మూడు, నాలుగు రకాల విత్తనాలు వేస్తారు. ఒక పంట ముందు వస్తుంది. ఒక పంట కొన్ని రోజులు తర్వాత వస్తుంది. నాలుగు పంటలు ఒకటే పర్యాయము రావు. ఈ నాలుగు పంటలు కావలా కాసుకొని, వాటిని పంచుకోవాలంటే—చిన్న భూఖామందుకు గాని, పెద్ద భూఖామందుకుగాని సాధ్యం కాదు. అటువంటప్పుడు యీ శాసనంవల్ల కౌలుదారుకు గాని ఇనాందారుకుగాని ఏవిధంగా లాభిస్తుందో అర్థం కావటంలేదు. పల్లపు భూములలో పండే పంట చెఱకు, వరి, వరిపంట ఉంటే, మొత్తం ఆయివేజు అంతా భాగం చేసుకొని పంచుకోవాలంటే చాలా యెక్కువ వ్యవధి కావాలి. వరి పంట నెల రోజులలో పంపకం చేసుకోవచ్చును. చెఱకు పంట పంపకం తేల్చుకోవాలంటే మూడు మాసాలు పడుతుంది. ఈ మూడు మాసాలు—ఇనాందారు, భూఖామందు, కౌలుదారు కలిసి కావలా కాసుకొంటూ, ఒకరినొకరు అనుమానపడుతూ, ఒకరి కొరకు తగాదాలు పడుతూ కొట్లాడుకొంటూ పంపకాలు పంచుకోవాలి అన్న మాట. దీనివల్ల కౌలుదార్లకు రైతులకు మధ్య తగవులు పెరగడం తప్ప యీ బిల్లు ఏవిధంగాను లాభించదు. ఇంతవరకు కౌలుదార్లు తమకు భూమి కౌలుకు ఇచ్చిన భూఖామందు వద్దనుండి తక్కువ వడ్డీకి అప్పుతీసుకొని పెట్టుబడిపెట్టుకొని-సగం పంట, 40 శాతంపంట ఆ భూఖామందుకు ఇస్తూ, ఆ భూఖామందుయొక్క దయ సంపాదించుకొని వారిద్దరు చాలా అన్యోన్యంగా జీవిస్తూ ఉండేవారు. అలాగే ఇనాందారుకు, భూఖామందుకు డబ్బు అవసరం వచ్చినపుడు కౌలుదారు తనదగ్గర డబ్బు ఉన్నా, లేకపోయినా, ఇతరుల నుండి పట్టుకొనివచ్చి అయినా, తక్కువ వడ్డీకి ఆభూఖామందుకు, ఇనాందారుకు ఇచ్చి, అతని అవసరంగడిపి, వారియొక్క దయ సంపాదించుకొనేవారు. ఈ బిల్లువల్ల దయ, అనురాగం, ప్రేమ పూర్తిగా మంట కలిసిపోతాయి. ఇది రైతులోకానికి లాభించదు. వీరంతా నిత్యం కోర్టుచుట్టూ, పోలీసు చుట్టూ తిరుగుతూ, తగువు లాడుకోవటానికి తోడ్పడుతుంది తప్ప, దీనివల్ల వారికేమి మేలు జరగదు. కౌలుదారు పండించే పంట నిర్ధారణ చేయటంతో ప్రభుత్వ ఉద్యోగులు జోక్యం చేసుకోలేరు. కోర్టు జోక్యం చేసికోలేదు. ఇనాందారు, భూస్వామి అనుక్షణం పంట కావలా కాసుకొంటూ ఉండాలి. రైతులకు కౌలుదార్లకు మధ్య పాలికాపులు

ఉంటారు; కూలీలు ఉంటారు; కౌలుదారు తాలూకు కొడుకులు ఉంటారు. తమ్ముళ్లు ఉంటారు. ఇనాందారు ఎంతసేపు కాపలా ఉన్నప్పటికీ—అతడు ఏ భోజనానికి వెళ్ళినపుడో, రాత్రిళ్లో — ఆ ప్రోగుచేసిన పంట కొంతవరకు అపహరించి ఇనాందార్లకు న్యాయమైన పంట పంచకుండా పోయే అవకాశం ఉంది. భూఖామందు ఏమాత్రమైనా వెళ్ళి అడ్డుతగిలి, దొంగతనం చేస్తున్నావని చెబితే - అతనితల రెండు చెక్కలుగా బ్రద్దలవవలసినదే. ఈ మధ్యనే యీ కౌలుదారి శాసనం అమలులోకి వస్తుందని — తూర్పు గోదావరి జిల్లాలోని తుని తాలూకాలో ఒక పొలం దగ్గర మూడు మర్డర్ కేసులు జరిగాయి. ఎందుకు జరిగాయి? కేవలం ఈ శాసనం వస్తుందని, కౌనుక్కొన్న భూమిలో ఉన్న కౌలుదారు విడిచిపెట్టడేమో ననే కంగారుతో — జబర్దస్తీగావెళ్ళి—ఆ పొలంలో కొట్లాడుకొని ఒకే కుటుంబంలోని వ్యక్తులు ముగ్గురు బల్లెంపోట్లకు గురై చనిపోయారు. ఇదేవిధంగా అక్కడక్కడ ఉద్రిక్త వాతావరణం పెరిగిపోతున్నది. పెరిగిపోతున్నదని ప్రతిపక్షంలో ఉన్న మేము ఏమి చెప్పినా, ప్రభుత్వపక్షంవారు లెక్కచేయటంలేదు. శాసనం చేసేటపుడు అన్ని వర్గాల జనాన్ని మెప్పించేలాగ, తగువులు జరగకుండా ఉండేలాగ చేయడం న్యాయం. భూఖామందు అంటే — ఒక ఎకరం ఉన్నవాడు భూఖామందు; 100 ఎకరాలు ఉన్నవాడు భూఖామందు; 500 యెకరాలు ఉన్నవాడు భూఖామందు అనిచెప్పి ఒకటే శాసనం పెడుతున్నారు. చిన్న రైతులకు ఎగ్జంప్షన్‌లేదు. చిన్నరైతులకు ఎగ్జంప్షన్ లేదు. ఇది చాల అన్యాయం. ఇతరత్రా వ్యాపారాలు చేసుకుంటూ లక్షలు ఆర్జించుకుంటూ ఉండేవాళ్ళను కొన్నిరకాలుగా నొక్కిపెడుతూ, కౌలుదారుకు వారికి మధ్య లింకులుపెట్టి శాసనరూపంలో కొన్ని హక్కులు యిచ్చినప్పటికి కౌలుదారులకు మేలుజరుగుతుంది గాని 10, 15, 20 ఎకరాలలోపు భూస్వాములమీదకూడ యిటువంటి శాసనాలు పెట్టి బలాత్కారంగా రుద్దడం అనేది చాల అన్యాయం. ఈ విషయం ప్రతిఒక్కరికి తెలుసు. తెలిసిఉండి కూడ ఏదో భూసంస్కరణల చట్టం అమలు జరుపుతున్నాము, ప్రజలను ఉద్ధరిస్తున్నామని దీని ప్రభావం ప్రజలలో పడడంకోసం ప్రజల యొక్క మనస్సును ఆకర్షించుకోవడంకోసం ఈ చట్టం పాస్‌చేయడం తప్ప మరొకటి కాదని మనవిచేస్తున్నాను. భూస్వామిమీద యిటువంటి శాసనాలు పెట్టి భూసామికిఉన్న కొద్దిపాటి భూమిమీద హక్కులేకుండా, స్వేచ్ఛలేకుండా నిర్బంధంలో పెడుతున్నారు. అదేవిధంగా మిగతా వ్యాపారస్థులు, రాజకీయ నాయకులు, యింకా యిండస్ట్రీస్ పెట్టుకొన్నవారిమీద యిటువంటి కఠిన శాసనాలుపెట్టి ప్రభుత్వం కంట్రోల్ చేయడానికి ప్రయత్నము చేస్తుందా అని అడుగుతున్నాను. రైతు ఒక్కడే ప్రభుత్వానికి లోకువ. ఏ శాసనం పెట్టినా, ఏ పన్నువేసినా, ఏవిధంగా బాధపెట్టినా రైతుమీదనే చేస్తున్నారు. ఇదివరలో రెండు సంవత్సరాల క్రితం కేంద్రప్రభుత్వంలో, రాజకీయనాయకులు చేసే అవినీతి చర్యలపై లోక్‌పాల్ బిల్లు అని ప్రవేశపెట్టడానికి ఒకకాపి మన శాసనసభకు కూడ పంపించారు. దానిని తీసుకువచ్చి ఈ అరాజకాలను అరికట్టడంకోసం ప్రయత్నం చేశారా అంటే అసలు ఆ లోక్‌పాల్‌బిల్లు యింతవరకు పాస్‌చేయలేదు. నిరుద్యోగ సమస్యను రూపుమాపుతాము, పేదవాళ్ళకు ఉద్యోగం యిస్తాము అంటున్నారు. నిరుద్యోగ సమస్య తీర్చాలి అంటే ఆర్థికస్థోమతు గలవారంతా ఉద్యోగాలు ఖాళీచేసి వ్యాపారాలు పెట్టుకుంటే టాక్సేస్ రూపంలో ఉపకారం చేస్తామని ప్రభుత్వం శాసనంచేసి వాళ్ళందరిని తొలగించి

నట్లయితే వారికి ఉపకారం జరుగుతుందికాని ఏదో ప్లాట్‌ఫారం ఉపన్యాసాలు చెబుతూ కాలక్షేపం చేస్తే ఏవిధంగా ఉపకారం జరుగుతుంది? అటు నిరుద్యోగం గురించి పెద్ద వాళ్ళను నష్టపరచరు. ఇటు రాజకీయనాయకుల అవినీతిని అరికట్టడంకోసం లోక్‌పాల్ తీసుకువచ్చి కఠినమయిన ఆంక్షలుపెట్టి నొక్కి-పెట్టారు. ఎటువచ్చి దొరికినవాడు అమాయక రైతు ఒక్కడే. ఈ రైతుయొక్క దుఃస్థితి ఏమిటి అని తెలుసుకోడానికి ప్రభుత్వం ఎప్పుడయినా ఎంక్వయిరీ కమిటీవేసి ఎంత భూమి యున్నది, మనిషికి. ఏఏ బ్యాంకులలో, ఏఏ సొసైటీలలో యెంతెంత అప్పుయున్నది, వీడి పరిస్థితి ఏమిట అని పరిశీలన చేయించ డానికి ప్రభుత్వం పూనుకొన్నదా ? ఇంతవరకు పూనుకోలేదు. సరిగదా, వాడి పండే పంటలో భాగం యింకొకరికి యివ్వమని, యిది మా సోషలిస్టు విధానమని లేనిపోని తగ వులు రేకెత్తిస్తున్నారు. ఇది న్యాయంకాదు. అధికారంలోవున్న గవర్నమెంటు యేది అయినప్పటికి న్యాయసమ్మతమయిన తీర్మానాలు, న్యాయసమ్మతమయిన బిల్లులు, శాసనాలు పెట్టి వాటిని అమలుజరపడంకోసం వాటిద్వారా ప్రజానీకంయొక్క క్షేమం కోరడంకోసం ఉపయోగపడితే ప్రజానీకం మెచ్చుకొంటుందిగాని తగవులు పెంచడంకోసం కేవలం రాజకీయ ప్రాబల్యంకోసం యిటువంటి బిల్లులు పెడితే యెవరూ మెచ్చుకోరు. చివరకు ఏవర్గం కూడ ప్రభుత్వాన్ని మెచ్చుకొని ప్రభుత్వానికి అండగా ఉండదని చెప్పకతప్పదు. ఇప్పుడు కౌలుదారుచేతిలో ఉన్న భూమి కాలుబైం అయిపోయినతరువాత గాని అమ్మడానికి వీలులేదు అంటున్నారు. 6 సంవత్సరాలు అయిపోయిన తరువాతగాని అమ్మడానికి వీలు లేదు. 6 సంవత్సరాలు అయ్యేలోగా తక్కువభూమి ఉన్నరైతు, కుటుంబంలో పెళ్ళి చేసుకోడానికో, అత్యవసర పరిస్థితిలో చిక్కుపడో, ఏదో రాజకీయకక్షలో కొట్లాటలకు దిగి, ఖూనికేసులో దిగి అప్పుకావాలన్నప్పుడు అప్పు ఏవిధంగా పుడుతుంది? వాడికి వున్న కొద్దిపాటి భూమి కౌలుదారుచేతిలో ఉంటే, వాడు అమ్ముకోడానికి వీలులేనప్పుడు, అప్పు తేవడానికి వీలులేనప్పుడు ఏవిధంగా వచ్చిన ఒత్తిడిని తట్టుకోడానికి వీలుఅవుతుందో ప్రభుత్వం ఆలోచించకుండా ఈ కౌలు కంటిన్యు కావాలని, కేవలం కౌలుదారులయొక్క మెప్పుకోసం చిన్నచిన్న భూస్వాములందరిని యిరికించి బాధపెట్టాలని కోరడం యెంత మాత్రం న్యాయంకాదని మనవి చేస్తున్నాను.

శ్రీ టి. లక్ష్మారెడ్డి :—అధ్యక్షా, నేను ఈ అమెండ్‌మెంట్ బిల్లును సంపూర్ణంగా వ్యతిరేకించవలసిన పరిస్థితులు ఉత్పన్నం అయినాయని మనవి చేయుటకు ఈ క్రింది కారణాలు చెప్పబోతున్నాను. ఇప్పుడు దేశం మొత్తం పైన భూ సమస్య చాల ప్రాధా న్యత వహించింది. కాంగ్రెసులో క్రొత్త కాంగ్రెస్, పాత కాంగ్రెస్ అని, చీలిక రావ డానికి కారణం అదేనని చెప్పుకుంటున్నారు. క్రొత్త కాంగ్రెసువారు దేశానికి మేము ఏదో ఒరగబెడతామని ఘనంగా చెప్పుకుంటున్న సమయంలో భారత దేశం యావత్తుకు ఒక ప్రొగ్రెసివ్ సీలింగ్ యాక్టు తేవడానికి ఇందిరాగాంధి ప్రయత్నం చేస్తే దానిని తిరగతోడడానికి పయినీర్‌గా ప్రవర్తించినాడు అని దేశంలో పెద్ద కీర్తి సంపాదించిన మహానాయకుడు మన రాష్ట్రానికి అధ్యక్షత వహించి ఉండడం మన దురదృష్టం. ప్రత్యేకించి కౌలుదారులు, భూమి పైన కష్టించేవారి యొక్క దురదృష్టమని చెప్పక తప్పదు. భూసమస్యపైన, మధ్యదళారీల దోపిడి విధానానికి వ్యతిరేకంగా తెలంగాణాలో

ప్రపంచంలో పెరుగుతున్న పోరాటం నడిచింది. ఆ పోరాటం ఫలితంగా బూర్గుల రామకృష్ణరావుగారి కాలంలో చాల ప్రోగ్రెసివ్ చట్టం మా తెలంగాణ రాష్ట్రంలో తీసుకు రాబడింది. దురదృష్టవశాత్తు తరువాత వచ్చిన ప్రభుత్వాలు అందులోని ముఖ్యమైన అంశాలను దేనినీ ఆచరణలో పెట్టకుండా నేటివరకు కాలయాపన చేస్తూ వచ్చినవి. కొద్దికాలం క్రితం తెలంగాణ యాక్టులో ఉన్నటువంటి అతి ముఖ్యమైన అంశం కౌలు దారులు అంతా యజమానులు అయ్యేటటువంటి 38 'ఇ' అనే సెక్షన్‌ను దురదృష్టవశాత్తు హైకోర్టు కొట్టివేయడం జరిగింది. దానికి కారణం వేరే యేమికాదు. ఇంతకాలంవరకు ఊరుకొని యెన్నోమార్పులు వచ్చిన తరువాత ఔన్నత్యాన్ని చూడకుండా మీరు తొందరపడి అమలు పెడుతున్నారనే కారణంమీద కొట్టివేసినది గాని అది సమాజానికి నష్టదాయక మనిగాని, లేక యితర విధంగా లోపభూయిష్టమైనదికాదు. ఈ ప్రభుత్వం యిప్పటివరకు దానిని గురించి ఆలోచించకుండా పడుకొని ఉంది. నేటివరకు దుష్టగతి పట్టియున్నది. ఆంధ్ర, తెలంగాణ ఏకంగా ఉండాలని, మేము సమైక్యతకొరకు తోడ్పడుతున్నామని చెప్పే ఈ ప్రభుత్వం తెలంగాణ చట్టంలో ఉన్నటువంటివి ఆంధ్రప్రాంతానికి వర్తింప చేసే ధైర్యం కలిగి ఉన్నదా అంటె అది కూడలేదు. ఆ ఉద్దేశ్యం కూడ ఉన్నట్లు ఈ అమెండింగ్ యాక్టులో గాని అంతకుపూర్వం ఉన్న యాక్టులో గాని దాని సూచనలు యేమాత్రం కనబడవు. భూమి అనేది యితర ఆస్తిలాంటిది కాదు. అది జాతీయ సొత్తు. జాతీయసంపద. భూమిగురించి, భూవిధానాన్నిగురించి భూసంస్కరణల ఆలోచించేటప్పుడు కేవలం దానిని ఒక స్వంత ఆస్తిగా కాకుండా జాతీయసొత్తుగా గమనించాలని నేను సవినయంగా మనవిచేస్తున్నాను. ఏ భూసంస్కరణనైనా చేపట్టినప్పుడు ప్రధానంగా ఉండవలసిన దృక్పథం-ఉత్పత్తిని అభివృద్ధిచేయడం. రెండవది, కష్టించేవానికి న్యాయమైన ప్రతిఫలం గిట్టడం. ఇది తప్పనిసరిగా మనం చూడవలసియున్నది. సాంఘిక న్యాయదృష్ట్యా చూసి నప్పటికి ఈ అమెండింగ్ బిల్లులో ఆ చిహ్నాలు అగుపడవు. మూడు ముఖ్యవిషయాలు ఈ బిల్లుతో ఉండవలసియున్నది. దున్నేవానికి భూమి అనే లక్ష్యానికి కనీసం చేరువుగా పోయేందుకు ఏమైనా ఉన్నదా అంటే శూన్యం అని చెప్పవచ్చును. రైట్ ఆఫ్ పర్చేజ్ ఈ బిల్లులో టెనెంట్‌కు యిచ్చాము అని చెప్పుకున్నారు గాని అది శూన్యం. ఎందుకంటే మార్కెట్ రేట్‌కు ఆఫర్ చేస్తే వాడు కొనాలి. మార్కెట్ రేట్ ఎంత? ఎవరు నిర్ణయించాలి? భూస్వామికి యిష్టంవచ్చిన ధరకు అతను కొంటే ప్రిఎంప్షన్ రైట్ ఆచరణలో ఎట్లా వస్తుందో నాకు అర్ధం అవడంలేదు. తన యిష్టంవచ్చిన వానికి యిష్టం వచ్చిన ధరకు అమ్ముకొనే అవకాశం స్పష్టంగా కనబడుతున్నది. రైట్ ఆఫ్ ప్రిఎంప్షన్ అనేది ఆచరణలో సాధ్యంకాదు. ఇంత ధరకు కౌలుదారుకు అమ్ముతాను అన్నాను. అతడు యిష్టపడలేదు. నేను యింకొకరికి అమ్ముకున్నానని చెప్పి ఆ రైట్ ఆఫ్ ప్రిఎంప్షన్‌ను తొలగించి, తన యిష్టంవచ్చిన వానికి తన యిష్టంవచ్చిన ధరకు రైతును తొలగించి అమ్ముకునే ఆస్కారం ఆ బిల్లులో స్పష్టంగా కనబడుతున్నది. రైట్ ఆఫ్ ప్రిఎంప్షన్ లీజ్ హోల్డర్‌కు ఏదయితే ఇచ్చాము అంటున్నారో అది వట్టిశూన్యం. ఇది కేవలం రైతులను భ్రమింపచేయడానికి చేసినటువంటి ప్రయత్నమేగాని రైతులు దీనికి మోసపోతారని నేను అనుకోవడంలేదు. ఈ బిల్లులోవున్న మోసం, యిందులో లోపాలు నగ్నంగానే కనబడుతున్నవి. రైట్ ఆఫ్ రిజంప్షన్ విషయం చూడండి. భూస్వామికి,

తన భూమిని స్వాధీనం చేసుకునే హక్కు ఏవిధంగా యిచ్చారో అది పూర్తిగా అన్‌సైంటిఫిక్‌గా వున్నది. ఏ దృష్టితో చూసినప్పటికి, దానిని సమర్థించడానికి వీలులేని విధంగా వున్నది. అన్ని దృక్కోణములనుంచీ ఆలోచించి, సాంఘికపరిస్థితులను గమనించి తెలంగాణా చట్టంలో రైట్ ఆఫ్ రిజంప్షన్ యివ్వడం జరిగింది. సెక్షన్ 44 ఆఫ్ ది టెనెన్సీ ఆక్టను చూస్తే ఆ విషయం స్పష్టమవుతుంది. దానిలో ఎలాబొరేట్ ప్రొసీజర్ వున్నది. మొట్టమొదట కౌలుదారుకు ఎంత భూమివున్నది; భూస్వామికి ఎంత భూమివున్నది? కౌలు ఎన్ని కుటుంబాలు తీసుకునే హక్కువుండాలి; దానిని తీసుకోవడానికి అవసరమైన నోటీసు ఏవిధంగావుండాలి; ఆ నోటీసు ఏవిధంగా సర్వ్‌కావాలి; అనే విధంగా వివరంగా అందులో చెప్పడం జరిగింది. ఇంక, అన్నిటికంటే ముఖ్యమైన విషయం పర్సనల్ కల్టివేషన్. పర్సనల్ కల్టివేషన్‌కు తీసుకొనడానికిగాను దరఖాస్తులు పెట్టుకొనడానికి అందులో గడువు నిర్ణయించడం జరిగింది. ఆ గడువుతరువాత తీసుకునే వీలు లేదని, దానికి సంబంధించి ఎలాబొరేట్ ప్రాసెస్ అంతా కూడా అందులో వున్నది. అది సాధ్యపడే పరిస్థితికాదు. ఇప్పటికీ రిజంప్షన్‌కొరకు పెట్టుకున్న దరఖాస్తులు, 59లో పెట్టుకున్నవి, యిప్పటికీ వున్నాయి. పదేళ్లు అయినప్పటికి అవి పెండింగుగానే వున్నవి. అలాంటిది, యీ బిల్లులో రైతుకు ఎంత వుండాలో — బేసిక్ హోల్డింగ్ ఎంత వుంటుందో కూడా చెప్పలేదు. మా తెలంగాణా చట్టంలోని మంచినికూడా స్వీకరించలేని పరిస్థితిలో ఈ నాయకులు వున్నారు; వీరు సమైక్యత గురించి మాట్లాడడము సిగ్గుచేటు అని మనవి జేస్తున్నాను. పర్సనల్ కల్టివేషన్ అంటే నిర్వచనం ఏమిటి? ప్లానింగు కమిషన్ వారు "who is bearing the risk" అని అన్నారు. కనీసం ఆ నాలుగు మాసాలు అక్కడవుండి, తానుగాని తన కుటుంబ సభ్యులుగాని వ్యవసాయం చేయడంగాని, చేయించుకోవడంగాని జరగాలి అని ప్లానింగు కమిషన్‌వారు స్పష్టంగా చెప్పారు. కాని, యీ బిల్లులో ఏమి చెప్పారు — తన సూపర్‌విజన్‌లో జరగడమో, లేక తనయొక్క, తన బంధువుల యొక్క సూపర్‌విజన్‌లోగాని జరిగితే అది పర్సనల్ కల్టివేషన్ అంటాము అన్నారు; అంటే, తమ యిష్టంవచ్చినప్పుడు దానిపైవున్నవారిని తొలగించి, తమ యిష్టం వచ్చినవారికి యిచ్చుకోవడానికి, తమ యిష్టంవచ్చినట్లుగా చేసుకోవడం పర్సనల్ కల్టివేషన్ అని చలామణీ చేసుకోడానికి, యిష్టం వచ్చినప్పుడు ఆ టెనెంట్‌ను బేదఖలు చేయడానికి వారికి అవకాశం యిందులో యిస్తున్నారు. ఇది ప్రోగ్రెసివ్ లెజిస్లేషన్ అని అంటున్నారు. రెంట్ పెరగకుండా చేయడానికి, ఎప్పుడు పడితే అప్పుడు టెనెంట్‌ను బేదఖలు చేయడానికి మీరు ఎప్పుడయితే అవకాశం కల్పిస్తున్నారో, అప్పుడు లాలూచీలు జరగడం, రెంటు ఎప్పటికి తగ్గిపోతుందని మనవిజేస్తున్నాను. లేకపోతే, ఆ లాలూచీకి టెనెంట్ ఒప్పుకోకపోతే అతనిని వెళ్ళగొట్టడం జరుగుతుందని, యీ బిల్లు ద్వారా భూస్వామికి ఆ అవకాశం కలుగుతుందని మనవి జేస్తున్నాను. తరువాత, రెంటు గురించి కూడా నేను యీ సందర్భములో చెప్పవలసిన అవసరమున్నది. 20 పర్సెంటు, 30 పర్సెంటు అని చెబుతున్నారు; ఇప్పటి పరిస్థితులలో ఇది ఏవిధంగానూ సమంజసం కాదు. ఇప్పుడు హైయీల్డింగు వెరైటీస్ వేస్తున్నాం; అప్పటికి, యిప్పటికి పెట్టుబడి పదిరెట్లు పెరిగింది. మునుపు పదిబస్తాలయితే, యిప్పుడు 50 బస్తాలు రైతు

పండిస్తున్నాడు; అందువలన, దీనిని నిర్ణయించేటప్పుడు గ్రాస్ ప్రొడ్యూస్ అనేది చూస్తున్నారుతప్ప, నెట్ ఇన్‌కం—ఎంత పెట్టుబడి పెట్టినది, చూడడంలేదు. ఇది ఏవిధంగా సైంటిఫిక్? అని అడుగుతున్నాను. ఇది చాలా సీరియస్‌గా ఆలోచించ వలసిన విషయం. భూమిపై వుండి, కష్టపడి రాత్రింబవళ్ళు శ్రమపడి, ఎంతోకష్టపడి పెట్టుబడిపెట్టిన రైతు పరిస్థితిని ఆలోచించకుండా అంతా యాతనలుపడి, పండించిన తరువాత, గ్రాస్ ప్రొడ్యూస్‌పై మేము లెక్కకడతాం అనడం సరికాదు. మునుపటి ఖర్చులు యిప్పటి ఖర్చులు కూడా లెక్కలోకి తీసుకోవాలి. అధికోత్పత్తి పేరిట రైతు ఎంత ఖర్చు పెడుతున్నాడో గమనించాలి. లేకపోతే, యిది రెంటును తగ్గించడంక్రిందకురాదు, రెంట్ హెచ్చించి నట్లు అవుతుందని మనవి జేస్తున్నాను.

ఇంక రికార్డు ఆఫ్ రైట్సు విషయమున్నది. దేవుణ్ణి కూడా ఈ బిల్లులో లీగల్ పర్సన్‌గా పరిగణించారు. ప్రజలయొక్క మూఢవిశ్వాసాల పేరిట జరుపుతున్న జంతువులు, పక్షుల బలికి సంబంధించి ఈ ప్రభుత్వం జాలిచూపుతున్నది తప్ప మనుష్యులను గూర్చి మాత్రం పట్టించుకోవడం లేదు. దేవాలయాల భూములకు సంబంధించి రికార్డు మెయిన్‌టెయిన్ చేయడం జరుగుతుంది కాబట్టి, రికార్డు ఆఫ్ రైట్సు విషయంలో అక్కడేమీ సమస్యకాదు; తక్కిన భూములన్నింటి విషయంలోనూ ఈ సమస్య వున్నది. అయితే దేవుణ్ణి కూడా ఈ బిల్లులో వదిలి పెట్టలేదు. దేవుడు కూడు వీరినుంచి రక్షించుకోవలసిన పరిస్థితిలో పడ్డాడు. గ్రామాలలో పట్వారీలు ఏవిధంగా వ్రాస్తారో తమకు తెలుసు. కోర్టుకు వెడితే రికార్డులేదు కాబట్టి పొమ్మంటారు. రైట్ ఎస్టాబ్లిష్ చేసుకోలేని పరిస్థితి యీనాడు వున్నది. ఈ క్లాజెస్ అన్నీ చూచినప్పుడు, వీరి ఉద్దేశాలను గమనించి నప్పుడు ఈ బిల్లు కౌలుదార్ల రక్షణకుగాక భక్షించడానికే తీసుకురావడం జరిగిందని చెబుతున్నాను; దీనిని విరమించుకోమని సూచిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కోన ప్రభాకరరావు (బాపట్ల):— అధ్యక్షా, ప్రభుత్వ పక్షపు సభ్యుడైన సూర్యనారాయణమూర్తిగారు మాట్లాడుతూ — మైనర్సుకు వితంతువులకు, మొదలైన వారికి కొంత రక్షణ కల్పిస్తే బాగుంటుందని వారు సూచన చేశారు. నిజమే. ప్లానింగు కమిషన్ రిపోర్టులోగాని, అంతకు ముందు కుమారప్పగారు యిచ్చిన రిపోర్టులోగాని వీరికి రక్షణ యివ్వడం మంచిదని చెప్పిన విషయాలు వున్నాయి. కాని, అది కూడా ఎందుకు చేయలేదు అని అంటే నాకు కనిపించే కారణం — ఇప్పుడు మనం పాస్ చేయబోతున్న బిల్లు వారందరికి వర్తించబోతున్నది కాబట్టి, వారిని కూడా మినహాయిస్తే, యింక ఎవరికి వర్తింపజేయాలి అని ఆలోచించి యిట్లాచేసి వుంటారు. ఎందుకంటే—1956వ సంవత్సరంలో మనం ప్రప్రథమంగా ఈ టెనెన్సీ ఆక్టును పాస్ చేశాము. అంతకుముందు ఆంధ్రదేశంలో రైతులు—కౌలుదార్ల మధ్య రాతకోతలు వుంటూ వుండేవి. 1956 లో బిల్లు పాస్ అయిన తరువాత ఈ రోజుకూ నేను కౌలుదారును అని రుజువు చేయగలిగిన పరిస్థితి ఏ కౌలుదారుకూ లేకుండా పోయింది.

వ్రాతమూలకంగా కౌలుదారులని చెప్పబడేవా రెవరంటే—మైనర్సు తాలూకు ఆస్తి చేసేవారూ, వితంతువుల భూములూ, దేవాలయాల భూములకు సంబంధించినవారూ తప్ప

యింకెవ్వరూ లేరు. అందువలన యీ బిల్లు యెవరికోసం ఉద్దేశించబడిందో అర్థం కావడం లేదు. ఇప్పుడు నేనుచెప్పిన మూడురకాల కౌలుదారులూ మొత్తం కౌలుదారులలో పది శాతం మాత్రమే వుంటారు. మిగతా 90 శాతమూ కూడా మూజువాణీ కౌలుచేసేవారేకాని కౌలుదారులమని రుజువుచేసుకునే పరిస్థితులలో లేరు. ఈ కౌలుదారీపద్ధతి అనుశ్శృతంగా వుండిపోవలసినదేనా? భూసంస్కరణలు అంటున్నాము. భూసంస్కరణలో దీనిని ఒక భాగంగా భావిస్తున్నాము. కుమారప్ప కమిటీ చెప్పింది, ప్లానింగు కమీషను చెప్పింది—దున్నేవారికే భూమనే సూత్రాన్ని అమలుజరపాలన్నాము. కౌలుదారనేవాడు చిరస్థాయిగా వుండిపోవాలని కాదు. ఎప్పటికయినా దున్నేవారికే భూమిపై హక్కు కల్పించాలనే ఆశయం ఉంది. కానీ అటువంటి పరిస్థితులు ఏర్పడేవరకూ టెంపొరరీగా కౌలుదారులకు సహాయంచేయాలి కనుక యిట్లా చట్టాలు చేసుకుంటూ వచ్చాము. 1956లో చేసిన చట్టం తరువాత అప్పటినుంచీ సమగ్రమయిన చట్టం తెస్తామని చెబుతూ యిప్పుడు 1970లో అయినా—14 ఏండ్ల తరువాతనయినా యీ బిల్లు తెచ్చారు. కానీ దీనినిగానీ, సీలింగు యాక్టునిగానీ నిష్కల్మషంగా అమలుచేయాలనే ఉద్దేశం యీ ప్రభుత్వానికి వున్నదాఅంటే లేదని రుజువు అవుతోంది. కారణం—రికార్డు ఆఫ్ రైట్సు లేవు. కౌలుదారులుగా వున్న వారికి తాము దున్నుకొనేభూమిని తాము కొనుక్కునే శక్తిలేదు. దున్నేవారికి భూమి నివ్వాలనే ప్రాథమిక సూత్రం ప్రకారం కౌలుదారులకే యీ భూమిని దత్తంచేయాలను కున్నప్పుడు వారు ఆ భూమిని కొనుక్కునే అవకాశాలు—ఆర్థిక స్తోమత ప్రభుత్వం కల్పించాలి. బ్యాంకులద్వారా అప్పులిప్పించడంగానీ, లేక ప్రభుత్వమే ఆ భూములుకొని తరువాత కౌలుదారుల కివ్వవలసిన అవసర మున్నది. కాపిటల్ కావాలి. ఎల్.ఎం.బీస్. ద్వారా గానీ, లేక ప్రభుత్వమే డైరెక్టుగా యివ్వడంవలనగానీ వారికి అవకాశం కలిగించి నప్పుడే యీ బిల్లువలనగాని, సీలింగు యాక్టువలనగానీ అనుకున్న ఉద్దేశాలు సాధించబడ తాయి. లేకపోతే అవి అమలుజరగడానికి వీలులేదు.

ఈ బిల్లులోవున్న కొన్ని లోపాలగురించి మనవి చేస్తున్నాను. ఈ రిపోర్టులోని 3 (ఎఫ్) లో యిట్లా వుంది. "However, it was considered essential that the reform in tenancy law should be so made as to avoid any whole-sale disruption of the present agrarian structure and to avoid any needless conflict between tenants and land-owners." రైతుకూ కౌలుదారుకూ మధ్య తగాదాలులేకుండా చేయాలనే సత్సంకల్పంతో యీ బిల్లును చేశామని చెబుతూ మళ్ళా యీ బిల్లులోనే తగాదాలకు అవకాశ మిస్తున్నారు. ఇరిగేటెడ్ లాండులో మాగ్జిమం రెంటు 30 పర్సెంటు, అన్ యిరిగేటెడ్ లాండులో 25 పర్సెంటు అన్నప్పుడు మాగ్జిమం పెట్టాము. అంతకంటే అతను యివ్వడానికీ వీలులేదు. ఇతను పుచ్చుకోడానికి వీలులేదు. కానీ ఈ మధ్యలో రైతూ, కౌలుదారూ కూర్చుని ఆలోచన చేసుకొని ఏమైనా మార్పుచేసుకోడానికి అవకాశ మిస్తున్నారు. వ్రాతమూలకంగా ఆరు సంవత్సరాలకోసమని రిజిష్టరు చేసుకోవాలని పెట్టాము. రైతూ, కౌలుదారూ కూర్చుని చర్చించుకొని 30 పర్సెంటయినా, 20 పర్సెంటయినా ఒక అగ్రిమెంటుకు వచ్చినతరువాత మళ్ళా సంవత్సరం లోపలే ఏ మవసరం వుంటుందని ఆయనకూ యీయనకూ కూడా ఫెయిర్ రెంటుకోసం పిటిషను పెట్టుకోడానికి అవకాశం యిచ్చారు? ఇది తగాదాలకు దారితీసేదిగాక ఏమవు

తుంది? తుఫాను, అధికవర్షాలు, అనావృష్టి వచ్చి నష్టంవస్తే దానికి వేరే ప్రొవిజను పెట్టాము. అటువంటప్పుడు మళ్ళా యిది యెందుకు పెట్టారు? వారిని రెండు వర్గాలుగా విభజించి వారిలో తగాదాలు పెట్టడానికి కాకపోతే ఫెయిర్ రెంటుకు సంబంధించిన ఇందు లోని 6, 7, 8 క్లాజులకు అర్థంలేదు. వాటి అవసరం లేదు. ఇది పెట్టడంవలన మనము యేది ఎవాయిడ్ చేయదలచుకున్నామో అది సృష్టిస్తున్నామన్న మాట. తరువాత స్పెషల్ ఆఫీసర్ ఫోరం అని నిర్వచనం యిచ్చారు. ఈయన జిల్లా మున్సిఫ్ హోదాకు తగ్గని వారుగా వుండాలన్నారు. వారికి యెంత జూరిస్‌డిక్షన్ యిస్తారో యిందులో క్లియరుగా లేదు. లిటిగెంట్సుకు వీలయినంత దగ్గరలో కోర్టులు పెట్టాలనే దృష్టితో సబ్ తాలూకాలకు కూడా కోర్టులను ఏర్పాటుచేసే యీ రోజులలో ఒక జిల్లాకో, ఒక తాలూకాకో, ఒక డివిజనుకో ఒక స్పెషల్ ఆఫీసరును నిర్ణయిస్తే తగాదాలుపడ్డ రైతులూ, కౌలుదారులూ అంతదూరం పోయి వ్యవహారం చేసుకోవలసిన పరిస్థితులు కలుగజేస్తున్నాము కదా. ఆ పాలసీకీ దీనికీ యెట్లా సమన్వయం చేస్తారు? దీనికంటె స్పెషల్ ఆఫీసరనే నిర్వచనంలో "District Munsiff having original jurisdiction on the area where the cause of action arises......" ఇట్లా చేస్తే మున్సిఫ్‌కోర్టుకు కూడా జురిస్‌డిక్షన్ వస్తుంది. దానిమీద అథారిటీ సబ్‌కోర్టు అని పెట్టవచ్చు. ఈ మార్పులు చేస్తే యీ తగాదాలన్నీ సులువుగా తీర్చుకోడానికి వీలుంటుంది. తరువాత, ఈ బిల్లులో మాగ్జిమం రెంటు యింత అని నిర్వచించేబదులు దానిని తీసేసి ఖచ్చితంగా 30 పర్సెంటు భూకామందుకూ, 70 పర్సెంటు కౌలుదారుకూ అని చెప్పడం మంచిది. దీనిని ప్రభుత్వం వారు అంగీకరించినట్లయితే క్లాజులు 4, 5, 6, 7 కూడా అనవసరమయిన పరిస్థితి వస్తుంది. వాటిని డిలీట్ చేయవచ్చు. తరువాత కల్టివేటింగు టెనెంట్ అనే పదానికి ఒక నిర్వచనం యిచ్చారు. కాని టెనెంట్సులో కేవలం భూమిలేనివారే టెనెంట్సు గాలేరు. భూకామందులు కూడా కొంతమంది వున్నారు. వారికి యెందుకు ప్రొటెక్షను యివ్వాలి? కాబట్టి 2 (పి)లో after the word 'intermediary' add "a person having more than two family holdings whether as an owner or a tenant". దీనిని అట్లా పరిమితం చేసినట్లయితే దీనిక్రిందకు రాకుండా పోతాడు. రాఘవులుగారు మాట్లాడుతూ లీగల్‌గా విడోస్‌కూ, మైనర్సుకూ, డిజేబుల్డ్ పర్సన్సుకూ ప్రొటెక్షను యివ్వడానికి యిందులో అవకాశం లేదని చెప్పారు. అది సమంజసమే. ప్రభుత్వం 18 (ఇ)లో "lands belonging to minors and widows whose livelihood entirely depends on such lands" అని యాడ్ చేసినట్లయితే ప్లానింగు కమీషను, కుమారప్ప కమిటీవారు చెప్పిన సలహా పాటించినవారవుతారు అని చెపుతూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. పిచ్చయ్య (పాల్వంచ):— అధ్యక్షా, ఇప్పుడు చర్చిస్తున్న బిల్లు సెలక్టు కమిటీలో నేనుకూడా సభ్యునిగా ఉండి జిల్లాలలో తిరిగాను. తెలంగాణా టెనెన్సీ చట్టానికి ప్రస్తుత బిల్లుకు చాలా తేడాఉంది. తెలంగాణా ప్రాంతపు చట్టంలో సె. 37-ఎ, 38-ఇ ఉన్నాయి. సె. 37-ఎ క్రింద కాస్తుదారును తొలగించకూడదు. అతడు చనిపోతే కొడుకు పేవ్యం చేసుకోవాలి. సె. 38-ఇ క్రింద భూమియొక్క యాజమాన్యం హక్కు

కౌలుదారుదే. ఈ విధమైన శాసనం మావద్ద ఉంది. జమీందారులు, జాగీర్దారులు, వందలు వేలు ఎకరాల భూమివున్న అనేక మందినుంచి కౌలుదారులకు సంక్రమించాయి. చాలా మంది కౌలుదారులు బాగుపడ్డారు. పెద్ద అరణ్యాలు పెట్టుకొని పెద్దపెద్ద భూస్వాములు, జాగీర్దారులు వాటిని సేద్యంచేయకుండా పెట్టుకునివుంటే చట్టం తెచ్చినందువలన అనేక మంది కౌలుదారులకు ఉపకారం జరిగింది. కొంతమంది తెలివికలవారు ఉన్నందువలన కొన్నిచోట్ల కౌలుదారులకు అన్యాయం జరిగినా యెక్కువమందికి లాభం జరిగింది. ఆంధ్ర ప్రాంతంలో ఆప్రకారం లేదు. ఒకేసారిగా వందలవేల సంవత్సరాలుగా అనుభవిస్తున్న భూస్వాములునుండి తీసుకోవడం బాగుండదని అనుకున్నారేమోకాని నెమ్మళంగా చేస్తున్నట్లున్నది. మెడకోసేటప్పుడు కొంచెం కొంచెంకోసే పద్ధతిగా కనిపిస్తున్నది. ముందుముందు యింకా మార్పులు తీసుకువస్తారు.

శ్రీ బి. నిరంజనరావు:— వారు తెలంగాణా ప్రాంతంనుంచి వచ్చారు కదా. ఇక్కడ యెట్లా చేసారో, అక్కడ యెట్లా చేసారో చెప్పమనండి.

శ్రీ పి. పిచ్చయ్య:— ముందుముందు చేస్తారు. అందరి మెడకాయలు ఒకేసారి కోస్తే యెట్లా? తొందరపడుతున్నారు. చేస్తారు. చేయకుండా యెట్లా? ఇంగ్లీషువారు తొందరగా పోయారా? నైజాం తొందరగా పోయాడా? భూస్వామికి అన్యాయం చేస్తున్నారు అంటున్నారు ఒకవైపు. మరొకవైపు కౌలుదారుకు అన్యాయం చేస్తున్నారు అంటున్నారు. ఒకేసభ్యుడు యీ రకంగా మాట్లాడడం చిత్రంగా ఉంది. అంత వివక్షణ లేకుండా మాట్లాడితే యెట్లా? ఈరోజు ఒకరు మంత్రిగావుంటే రేపు మరొకరు ఉండవచ్చు. ఎవరు ప్రభుత్వంలోఉన్నా శాసనములనేవి ప్రజల మంచికోసమే చేస్తారు. అమలులో పొరపాట్లు ఉండవచ్చు. దానికి ఏ ఒక్కరిది తప్పుఅనడానికి లేదు. మా పాల్వంచ రాజాగారు యెనిమిది తాలూకాలకు సివిల్, క్రిమినల్ అధికారాలు కలిగిన జమీందారు. ఒక్క సిక్కా తప్ప అన్ని అధికారాలున్నవాడు. అటువంటి రాజాగారికి ఇక్కడ సేట్లు, షావుకార్లు, మార్వాడీలు రాజాగారికి పటకా యిచ్చి దానిమీద దావావేసి 6 లక్షలకు డిక్రీ తీసుకుంటే యెనిమిది తాలూకాల ప్రభువయిన జమీందారు చచ్చినా, అయన పిల్లలు చచ్చినా, పాతిపెట్టడానికి భూమిలేదు. ఇటువంటి సేట్లు, షావుకార్లు బయటదేశాలనుంచి వ్యాపారరీత్యా వచ్చి పేదవారి రక్తాన్ని పీల్చి సంపాదించుకుంటున్నారు. వారిపై కూడా యిటువంటి శాసనం కావాలి. ఒక్క భూములను మాత్రమే పంచడంవలన ప్రయోజనం లేదు. వీటన్నింటిని పంచితే బాగుంటుంది. ఒకమనిషికి పది బంగళాలు ఏమిటి? కిరాయిలు పుచ్చుకోడం ఏమిటి? వీటన్నింటిని కూడా పేదవారికి ఉపకారం జరిగే పద్ధతిలో చేయాలి. ఓనంటు అంటే కష్టంచేసేవాడు. నేనుమాత్రమే యెందుకు కష్టంచేయాలనే సమస్యపై పెనన్సీ ఆక్టు వచ్చింది. మనమంచాలు మనం యెత్తుకుంటున్నామా? మరొకరు మంచం, పక్క కూడా వేయాలి. మనభార్యలు యెందుకు అన్నము వండాలి? యుగయుగాలుగా అన్నం వండించుకుంటున్నాం కదా. కొన్నాళ్ల మనమే అన్నంవండే పద్ధతి తెస్తే—

శ్రీ కోన ప్రభాకరరావు:— పిల్లలను కూడా కంటారా?

శ్రీ పి. పిచ్చయ్య:— ఇటువంటి మార్పులను కూడా చూడాలి. ప్రభుత్వం మంచి ఉద్దేశంతో చేస్తుంటారు. అమలులో పొరపాట్లు జరుగుతుంటాయి. మమ్మల్ని మా ప్రభుత్వాన్ని యెంత తిట్టినా, తిట్టితిట్టి మా ప్రభుత్వమునుంచి నెలకు రు. 350 లు॰ రోజుకు రు. 30 లు భత్యం తీసుకుంటున్నాము.

శ్రీ ఆర్. మహానంద:— అసలు అధికారం యెవరు యిచ్చారు? వారు ఉప సంహరించుకోవాలి. ఇది ప్రజలసొమ్ము.

శ్రీ బి. నిరంజనరావు:— ఇదేమయినా వారిచ్చిందా? ఉపసంహరించుకోవాలి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— దానిని విత్‌డ్రా చేసుకోవాలి.

శ్రీ ఆర్. మహానంద:— శాసనసభ ప్రభుత్వానికి కళ్లు, కాళ్లు యిచ్చి బలం కలిగించేది కాబట్టి ఇస్తున్నారు తప్ప ప్రభుత్వం యిచ్చేదికాదు.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:— పిచ్చయ్యగారు భూస్వాముల తరఫున కౌలు దారులపై హుకుమతు చేయవచ్చును కాని శాసనసభ్యులను అనడానికి లేదు.

శ్రీ బి. నిరంజనరావు:— ఆయన మాకు జీతాలు ఇస్తున్నాడా? ఆ మాటలను ఎక్స్‌పంజ్ చేయాలి.

శ్రీ పి. సుబ్బయ్య:— రేపు ప్రతిపక్షంవారు అధికారంలోనికి రావచ్చు. అప్పుడు వారిగతి ఏమిటి ?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— ఎవరు పవరులోనికి వస్తారనేది ప్రశ్నకాదు. ఇది గవర్నమెంటు డబ్బుకాదు. వారి జీతగాళ్ళమా మేము? దానిని విత్‌డ్రా చేయాలి.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు:— కనీసం రికార్డునుంచిఅయినా తొలగించాలి. శాసనసభాగౌరవానికి భంగకర మైనది. దీనిని తొలగించాలి. ఆ మాటలను ఎక్స్‌పంజ్ చేయాలి.

శ్రీ పి. పిచ్చయ్య:— నేను ఆ మాటలు వాపసు తీసుకుంటున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— గౌరవసభ్యులకు అసెంబ్లీ బడ్జెట్‌నుంచి యిస్తారుగాని గవర్నమెంటునుంచి కాదు. మీరు చెప్పినది పాటించకూడదని నేనుకూడా చెబుతున్నాను.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు:— రికార్డునుంచి తొలగించాలి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— వారి జీతగాళ్ళం అనుకున్నారా ఏమి?

Mr. Deputy Speaker:— After withdrawing that, whether it should necessarily be expunged?

Sri Vavilala Gopalakrishnayya:— It must be.

Mr. Deputy Speaker:— He has withdrawn. Then where is the question of expunging it.

## GOVERNMENT BILL

### The Andhra Pradesh Intermediate Education Bill, 1970

Sri A. Vasudeva Rao :— On behalf of the Minister for Education, I beg to move

"that the Andhra Pradesh IntermediateEducation Bill, 1970 be read a first time."

Mr. Deputy Speaker :— Motion moved.

శ్రీ ఎ. వాసుదేవరావు:— అధ్యక్షా, ఇది సభవారికి తెలిసిన విషయమే. ఈ సంవత్సరం నుంచి రాష్ట్రం అంతటాకూడా జూనియర్ కళాశాలలు యేర్పాటుచేసుకుని రెండు సంవత్సరాల యింటర్మీడియేటు కోర్సును ప్రవేశపెట్టుకోవడం జరిగింది. ఏ పెద్దలు యీ విద్యావిధానాన్ని ఉచితం అని భావించినారో వారే యీ యింటర్మీడియేటు విద్యావిధానాన్ని ఒక ప్రత్యేకమయిన సంస్థక్రింద నిర్వహణ చేయించవలసిన అవసరం ఉందనే విషయం కూడా చెప్పడంవల్లనూ అత్యవసరమని భావించడంవల్లనూ ఈ బిల్లుద్వారా ఇంటర్మీడియేటు ఎడ్యుకేషనును నిర్వహించడానికి కావలసిన సూపర్‌విజనుగాని సిలబసు నిర్ధారణచేయడం జూనియరు కాలేజీల అఫిలియేషను, మిగతా కార్యకలాపాలను చేసుకొనడానికి ఒక బోర్డు అవసరం అనేదానిని గుర్తించి ఒక స్టాట్యుటరీ బోర్డును యీ బిల్లుద్వారా ఏర్పాటు చేసుకోవడం జరుగుతుంది. ఈ బిల్లులోని అంశాలు యిదివరకు సభవారికి అందరికి తెలియజేయబడినవి. చాలా సాధారణమైన బిల్లు. సభ్యులందరూ దీనిని ఏకగ్రీవంగా ఆమోదిస్తే బాగుంటుంది.

Sri C. V. K. Rao :— Has the Minister studied the Bill which he is piloting?

శ్రీ ఎ. వాసుదేవరావు:— సి. వి. కె. రావుగారు చదవలేదా ?

Mr. Deputy Speaker :— If you want to express anything you can express in another language.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— ఈ బిల్లు చాలా అవసరమయిన బిల్లు. దీనిని తీసుకువచ్చినందుకు సంతోషం. విద్యావిధానంలో మార్పు వచ్చింది. రాధాకృష్ణన్ కమిషన్ మొట్టమొదట ఇండియాకు స్వాతంత్ర్యం వచ్చినతరువాత యిచ్చిన రిపోర్టు. దానిలో "The standard of admission to the University Courses should correspond to that of the present Intermediate examination after the completion of 12 yers of study at school and Intermediate College." అనివుంది. ఇంటర్మీడియేటు కాలేజీఅనే అభిప్రాయం రాధాకృష్ణన్ కమిషన్‌తో మొట్టమొదట ప్రారంభం అయినది. తరువాత లక్ష్మణస్వామి మొదలియార్ సెకెండరీ ఎడ్యుకేషను విధానంలో రిపోర్టు యిచ్చినప్పుడు దానిలో ఏమి అన్నారంటే హయ్యర్ సెకండరీ ఎడ్యుకేషన్ పెట్టండి, కొంత యూనివర్శిటీకి పెట్టండి. ఈ ప్రభుత్వం ప్రలోభం యెట్లా ఉందంటే సెంట్రల్ గవర్నమెంటు డబ్బు యిస్తుందంటే రాష్ట్రం దానికి లొంగిపోవడం జరుగుతున్నది. ఆ విధముగా విద్యావిధానంలో హయ్యర్ సెకండరీ స్కూల్సు ప్రారంభించారు. పి. యూ. సి. కాలేజీలలో ప్రారంభించారు. తరువాత కొఠారీ కమిషను ఏర్పడినప్పుడు దాని రిపోర్టు వచ్చినతరువాత ఆంధ్రరాష్ట్రంలో చీఫ్ మినిస్టరుగారు వైస్

ఛాన్సలర్ పెద్దలను సమావేశపరిచారు. ఆ సమావేశంలో ఏమి నిర్ణయించారంటే 5 years elementary plus 2 years upper elementary plus 3 years secondary plus 2 years junior colleges plus 3 years college education. మళ్ళా ఒక సమావేశం జరిగింది. దానిలో ఏమి నిర్ణయించారంటే ఆ కాలేజీలన్నీ కూడా బోర్డుక్రింద నడవాలని నిర్ణయం చేశారు. బోర్డుక్రింద నడవాలని జి. ఓ. యిస్యూ చేశారు. వచ్చిన చిక్కు ఏమిటంటే కాలేజీస్ బోర్డుక్రింద జరగాలి. ఇంటర్మీడియేటు కోర్సు పరిస్థితి దీనియొక్క డిటెయిల్స్ జి. ఓ. 1630 డేటెడ్ 31-8-68 లో యిస్తూ the functions of the Board shall be as follows : ఒక బోర్డు కాన్‌స్టిట్యూట్ చేశారు. దానిలో laying down curricula and syllabi and prescription of text books for the Intermediate Courses which will be common to the entire State అనేది మొట్టమొదటి సమస్య. రాష్ట్రం మొత్తంమీద కామన్ సిలబస్ తీసుకువచ్చినది మొట్టమొదటిది. అంతకుముందు లేదు. దానితో పాటు conduct of the Intermediate Examination which will be common to the entire State అనేది కామన్ సమస్య. దీనితో యిదొక పాయింటు Grant of recognition or affiliation to the Intermediate courses where it is run in the First Grade Colleges or a separate junior college or any institution. Arrangements for the inspection of the Intermediate Courses in the State అన్నారు. ఈ మూడు పాయింట్లుమీద సమస్య వచ్చింది. ఎక్కడ అఫిలియేటు కావాలనేదానిలో ఏమి అన్నారంటే బోర్డుకు అఫిలియేటు కావాలన్నారు. ప్రయివేట్ కాలేజీస్ బోర్డుకు అఫిలియేటు కావాలన్నారు. పొరపాటు ఏమి చేశారంటే 518 జి. ఓ. డేటెడ్ 18-3-69లో ఏమి చెప్పారంటే ఈ సెంటన్సు మార్చి "The matter of the establishment of Junior Colleges : The Board will undertake the work of the sending the inspection Commissions with the representatives of the Universities and the Department and obtain orders of affiliation from the Universities concerned." అని చెప్పేసి చెప్పారు. దీనివలన ఏమి చిక్కు వచ్చింది? అఫిలియేషను కాలేజెస్‌కి పంపించారు. నేను ఉన్న మూడు యూనివర్సిటీలలోను మూడు మాట్లు ప్రెస్‌చేయవలసి వచ్చింది. ఆంధ్ర అఫిలియేషను మాది కాబట్టి సిలబసు మాది అన్నారు. శ్రీ వేంకటేశ్వరా వారు సిలబసు మాదికాదు ఎఫిలియేషనుకు సంబంధించి ఏముంది అన్నారు. ఉస్మానియాలో ఏమన్నారంటే జూనియర్ కాలేజెస్ పెట్టుకుంటే అఫిలియేషను యివ్వవచ్చునన్నారు. ఈలోగా యింకొకటి ఏమి చేశారంటే యీ కాలేజెస్ తేలేంతవరకూ అఫిలియేషను తీసుకోండి అని చెప్పారు. అని చెప్పడమే కాకుండా

(Mr. Speaker in the Chair)

ప్రయివేటు కాలేజెస్ సరాసరి అఫిలియేట్ చేయడానికి యూనివర్సిటీ ఒప్పుకున్నారు. ఈ జూనియర్ కాలేజెస్‌ను ప్రారంభించాలనే స్కీమును తయారుచేసిన డైరెక్టరుగారు ఆంధ్రా యూనివర్సిటీ వైస్‌ఛాన్సలరు అయినారు. మూడు యూనివర్శిటీల వైస్‌ఛానలర్స్ ఒప్పుకున్నారు. వారు కూడా ఒప్పుకున్నారు. అక్కడికి వెళ్ళిన తరువాత అకడమిక్ కౌన్సిల్, సిండికేటు ఒప్పుకోవడంలేదు, సిలబసు మా క్రింద ఉండాలి, మొత్తం మా క్రింద ఉండాలన్నారు. జూనియరు కాలేజీల పుస్తకాలు కరికులం యెవరు తయారు చేయాలంటే గవర్నమెంటు తయారుచేయాలన్నారు. సెంట్రలు గవర్నమెంటు గ్రాంటు

యిచ్చింది. తెలుగు అకాడమీవారు చేస్తున్నారు. పొరపాట్లు ఉన్నప్పటికి ట్రాన్సిటరీ పీరియడులో ఉంటాయి. తరువాత సర్దుకోవాలి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—ఆంధ్ర యూనివర్సిటీవారు వారికి అఫిలియేట్ చేసిన తరువాత మరల యెట్లా డిస్ అఫిలియేట్ చేస్తారని అంటున్నారు. ఈ బిల్లు వచ్చిన తరువాత వైస్‌ఛాన్సలర్‌గారు చెప్పారు. యూనివర్సిటీస్ యాక్టు మార్చుకోనిదే వున్న అఫిలియేషన్‌ని విత్‌డ్రా చేయడానికి వీలులేదని అన్నారు. అడ్‌హాక్‌గా ఎగ్జిక్యూటివ్ ఆర్డరుతో పుట్టి, పుస్తకాలు, సిలబస్, తయారై ఇన్‌స్టిట్యూషన్స్ నడుస్తున్నవి. రెండవ సంవత్సరము ఫైనల్ ఎగ్జామినేషన్స్ రాబోతున్న సమయములో ఎఫిలియేషన్ యెవరికి వుండాలి, పరీక్షలు యెవరు పెట్టాలి, సర్టిఫికెట్స్ యెవరు యివ్వాలి, వాటిని యెవరు ఒప్పుకోవాలి అనే సమస్యలు అన్నీ వచ్చినవి. ఇది చాల ఎర్లీగా చేయవలసి వుండె. అడ్‌హాక్ కమిటీ సరిపోతుందని చెప్పడము వల్ల, యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్స్ ఒప్పుకొన్నందువల్ల ఈ చిక్కులు రావు అనుకొన్నారు. ప్రలోభముతో ఈ ప్రభుత్వాలు దేశాన్ని నాశనము చేస్తున్నవి. కేంద్రము డబ్బు యిస్తుందనే ఆశతో హయ్యర్ సెకండరీ ఎడ్యుకేషన్ స్టార్టు చేశారు. దానిని వదులుకొన్నారు. పి. యు. సి. స్టార్టు చేసి దానిని వారు వద్దు అనేటప్పటికి మానేశారు. యు. జి. సి. గ్రాంట్సు దృష్ట్యా జూనియర్ కాలేజీలు అంటే డబ్బిస్తుందని అడ్‌హాక్ బోర్డునుపెట్టారు. అఫిలియేషన్ యూనివర్శిటీస్‌కి యిచ్చారు. యూనివర్శిటీస్‌కి డబ్బు రాదని తేలినది. యు. జి. సి. చైర్మన్ ఆ రోజున దీనికి అధ్యక్షులు అయినప్పటికి డబ్బు యివ్వము అన్నారు. అడ్మినిస్ట్రేషన్ నడవ డానికి బోర్డును ఏర్పాటు చేశారు. బోర్డు అనే పేరు బాగాలేదు. బోర్డు అనేదానికి బదులు సిండికేట్ అనో, అకాడెమీ అనే పేరో పెడితే బాగుంటుంది. యూనివర్శిటీ యీ కాలేజీలను నడిపేటప్పుడు బోర్డు అనడము బాగుండదు.

Mr. Speaker :— This Bill will be referred to the Regional Committee. After receipt from the Regional Committee, you can have a detailed discussion. You will have another opportunity to raise all these points. But if you want the Regional Committee to consider certain points, those points you can discuss.

Sri C. V. K. Rao :— Before it goes to the Regional Committee, the Regional Committee should be apprised of the views that emanate from this House.

Mr. Speaker :— You can point out the points to be considered by the Regional Committee.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— బోర్డు అనేదానికి బదులు అకాడెమీ అని పేరుపెట్టాలని కోరుచున్నాను. ఇంటర్మీడియేట్ ఎడ్యుకేషన్‌కి బదులు జూనియర్ కాలేజెస్ ఆక్టు అంటే బాగుంటుందేమో. సెకండరీ ఎడ్యుకేషన్‌కి సంబంధించిన యు.పి. ఆక్టును మనము తీసుకొన్నాము. వారి ఆక్టులో అసెంబ్లీనుంచి ఇద్దరు, కౌన్సిల్‌నుంచి ఒక సభ్యుడు వుండాలనివుంది. మధ్యప్రదేశ్ ఆక్టులో అసెంబ్లీనుంచి 5 మంది సభ్యులు ఎన్నుకోబడాలని వుంది. వైస్-చైర్మన్ వుంటారని చెప్పారుకాని యెంతమంది వుంటారనేది చెప్పలేదు. అసలు అది అవసరమేమో అనుకొంటున్నాను. 7వ సెక్షన్‌లో చెబుతూ మనీస్‌కి సంబం

ధించి లేకుండా వదలిపెట్టారు. మనీస్‌కి సంబంధించి లేకపోతే ఇబ్బందివస్తుంది. అందువలన మనీస్‌కూడా చేర్చాలని మనవిచేస్తున్నాను. వైస్-ఛాన్స్‌లర్స్ అడ్డుపడుతున్నారు. అందువలన దానికి సరిపోతుందని బాగానే వ్రాశారు. ఎన్ని కమిటీలు వస్తాయనేది కూడా దీనిలో చెప్పివుంటే బాగుండేది. 16వ సెక్షనుక్రింద వారి రిపోర్టులన్నీ గవర్నమెంటు ఒప్పుకొన్నా, ఒప్పుకొనకపోయినా అసెంబ్లీముందు వుంచడము అవసరము. యు.పి. గవర్నమెంటు ఆక్టులో ఆ విధంగా వుంది. బడ్జెట్, ఆడిట్, అకౌంట్స్ శాసనసభకు తెలియ పరచవలసిన ఆవసరము వుంది. యాన్యువల్ రిపోర్టు శాసనసభముందు పెట్టవలసిన అవసరము వుంది. లైజాన్‌గా శాసనసభ వుండవలసివుంది కాబట్టి అట్లాచేయాలని మనవి చేస్తున్నాను.

శ్రీ బి. నిరంజనరావు:— మనకు స్వరాజ్యము వచ్చి 25 సం.లు అయినా కూడ మన విద్యావిధానము లోపభూయిష్టముగానే తయారైనది. 15 సం.ల ఎన్క్యుకేషనులో 2 సం.ల బోర్డుకొరకు ఈ ఆక్టును తీసుకువస్తున్నారు. 15 సం.ల విద్యావిధానమును రెగ్యులేట్ చేస్తూ వున్నప్పుడు రెడ్డి వచ్చే మొదలాడురా అనే రకముగా మన విద్యా విధానము వుండకూడదు కాబట్టి ఒక సమగ్రమైన శాసనమును తీసుకురావడము చాలమంచిదని మనవిచేస్తూ, రీజినల్ కమిటీకి పంపుతున్నారు కాబట్టి విరమిస్తున్నాను.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు:— అధ్యక్షా, ఈ బిల్లు మంచిది కాదని ఎవరూ అనరు. స్టేటు వైడుగా ఒక బోర్డును ఏర్పాటుచేసి ఒకే సిలబస్ వుండడము సంతోషమే. జూనియర్ కాలేజీలు అన్నింటిని గవర్నమెంటు ఇంటర్‌మీడియట్ బోర్డు మేనేజ్ చేస్తే మంచిది అని నా అభిప్రాయము. కొన్ని ఇన్‌స్టిట్యూషన్స్ పశ్చిమ గోదావరి జిల్లాలో బాపిరాజు సంస్థలు అని, నెల్లూరులో వాకాడు సంస్థలు అని వున్నవి. ఈ సంస్థలు సక్రమముగా లేవు అనే విషయాలు వస్తున్నవి. ఎట్లాగూ బోర్డును గవర్నమెంటు పెడుతున్నది కాబట్టి ప్రైవేటు మేనేజిమెంటు అనేది రద్దుచేసి పూర్తిగా ప్రభుత్వమే తీసుకొంటే బాగుంటుందని నా ఉద్దేశ్యము. ఈ బోర్డులో అందరిని అఫీషియల్స్‌నే వేశారు. మంచిదే. కౌన్సిల్‌లో వున్న టీచర్స్ రిప్రజెంటేటివ్స్‌ని అయినా నామినేట్ చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. మునిస్వామి:— అధ్యక్షా, ఇంటిగ్రేటెడ్ సిలబస్ ప్రారంభించినప్పటి నుంచి ఈ మండలి ఏర్పాటు గుర్తించి వుంటే బాగుండేది. ఇంతవరకు ద్వంద్వ పరిపాలన క్రింద నడిచినది. ప్రైవేటు కాలేజీలను రద్దుచేస్తే బాగుంటుందని వారు అన్నారు. ప్రైవేటు డిగ్రీ కాలేజీలు కూడ వున్నవి. అవి నిర్వహింప బడుచున్నవి. స్టాండర్డు ఆఫ్ ఎడ్యుకేషన్ బాగుంటుంది అని మనకు తెలుసు. మన విద్యారంగము అంతా అసమర్థనీయముగాను, అసంతృప్తికరముగాను వుందనే విషయము ఆలోచించినపుడు ప్రైవేటు ఇన్‌స్టిట్యూషన్స్‌ని కొనసాగనివ్వడము చాల మంచిది. భవిష్యత్తులో జూనియర్ ఇంటర్‌మీడియట్ కోర్సు స్టాండర్డుగా వుండే విధానములో ఈ మండలి పని చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు:— అధ్యక్షా, మొత్తము విద్యకు సంబంధించిన బిల్లును తయారు చేస్తామని ఇంతకుముందు 2, 3 సందర్భముల్లో విద్యామంత్రిగారు మనవి

చేసి వున్నారు. యెడ్యుకేషన్ బిల్లు అన్నారు. మహత్తరమైన బిల్లు అని చెప్పారు. కాని ఇప్పుడు దాని ప్రసక్తి ఏమి లేదు. 2 సం.లకు సరిపడే విధంగా ఇంటర్‌మీడియట్ యెడ్యుకేషన్‌కి సంబంధించిన పరీక్షలు, కమిటీ ప్రొసీజరల్ డీటెయిల్స్‌తో బిల్లును తీసుకువచ్చారు. అందువల్ల ఈ బిల్లు అంత పెద్దగా ఉపయోగపడేదానిగా భావించడము లేదు. జాతీయ విద్యా విధానములో మౌలికమైన మార్పులు తీసుకురావలసిన అవసరము వుంది. ఇప్పటికే చాల ఆలస్యము అయిపోయినది అని పార్లమెంటులో ప్రధానమంత్రి, విద్యా మంత్రిగారు అనేకులు పదే పదే చెబుతున్నారు.

ఈమధ్య భారత అధ్యక్షులు కూడా అనేక పర్యాయాలు యిదే విషయాన్ని నొక్కిచెప్పారు. అదేమంటే—విద్యగరిపిన తరువాత విద్యార్థి 15 సంవత్సరాలు ఇంటర్ మీడియేట్ వరకు నేర్చి, బయటి ప్రపంచములోకి వచ్చి, నేను యేమి చేయాలనే ప్రశ్నకు సమాధానం దొరకడం లేదు. ఈ మౌలికమైన సమస్యలను పరిష్కారం చేయడానికి 15 సంవత్సరాల విద్య పూర్తిఅయ్యేవరకు, ఆ విద్యార్థి యేదో గుమాస్తా ఉద్యోగం సంపాదించుకోలేనా అనే ఆలోచనతో పరుగెత్తకుండా, యెక్కడో ఒక దశలో నేను జీవితములో స్వయంకృషిపైన ఆధారపడి, నా దేశానికి, నా కుటుంబానికి సేవచేయగలను అనే లక్షణం ఆ విద్యార్థి ఫుర్రెలో గట్టిగా నాటుకునేటట్లు ఆ విద్యాప్రయోజనం చూపించేటట్లు నిర్ణయించాలి. ఆ మౌలికమైన సమస్యలను చర్చించి ఆ తరువాత యీ సమస్యలోకి రావాలి. బండి వెనుక గుర్రాన్ని పెట్టే పద్ధతిలో విద్యావిధానము వుండకూడదు. ఈ బిల్లును ఆ పద్ధతిలో చర్చించిన తరువాత ప్రవేశపెడితే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. మాధవరావు :— అధ్యక్షా! ఒక మాటలో చెప్పాలంటే, డైయార్కీ యేర్పడింది. ఇంటర్ మీడియేట్ కాలేజెస్ అన్నికూడా యూనివర్సిటీ క్రింద ఉంటూ వచ్చాయి. ఇప్పుడు యేమి అయింది? జూనియర్ కాలేజెస్, గవర్నమెంటుక్రిందకు వచ్చేసరికి 'డైయార్కీ' యేర్పడుతుంది. జూనియర్ కాలేజెస్‌ను కూడా యూనివర్శిటీకి handover చేసే విషయాన్ని రీజినల్ కమిటీ ఆలోచిస్తే బాగుంటుంది. లేకపోతే యీ డ్యూయెల్ సిస్టమ్‌వల్ల యెడ్యుకేషన్ దెబ్బతింటుంది.

శ్రీ సి.వి.కె. రావు:— ఈ రెండు సంవత్సరాల కోర్సుకు ఒక స్టేషనరీ బోర్డును ఏర్పాటు చేయాలనే ఉద్దేశముతో ప్రభుత్వం యీ బిల్లును తీసుకవచ్చినట్లు కనబడుతున్నది. అసలు ఏమి అవసరం వచ్చింది? ఈ నాటివిద్యా విధానములో 15 సంవత్సరాలు విద్య నభ్యసిస్తే ఒక డిగ్రీ వస్తుంది. దీనిలో చెప్పవలసిన పాఠాలు సిలబస్ ముఖ్య అంశాలు యీహౌస్ ముందుపెట్టి చర్చిస్తే బాగుండేది. ఇక పోతే 7 సంవత్సరాలు ప్రైమరీ అప్పర్ ప్రైమరీ స్టేజి అని మూడు సంవత్సరాలు హై స్కూల్ స్టేజి అని రెండు సంవత్సరాలు హైయర్ సెకండరీ స్టేజ్ అని మూడు సంవత్సరాలు డిగ్రీ స్టేజి అని పెట్టారు. ఈ విధంగా విభజించి ఒక కన్‌ఫ్యూషన్‌ను చాయిస్‌ను ఎడ్యుకేషన్ సిస్టమ్‌లో తీసుకరావడం బాగా లేదు. నిజానికి చూస్తే హైస్కూల్ స్టేజ్‌తరువాత యూనివర్సిటీ కంట్రోల్‌క్రింద ఎకేడ్యుషన్ వుండడం మంచిదే. ఇది అడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించినటువంటిది. అసలు విద్యలో సారం వుందా? ఉపయోగపడే విద్యను నాగరికత కలుగజేసే విద్యను చెబుతా

మని ఇందులో లేదు. స్టేషనరీబోర్డు పెట్టి డ్యూయెల్ కంట్రోల్ పెట్టి ఆ విధానాన్ని అమలు పరచడం సవ్యమైనది కాదు. ఇది తుగ్లక్ విధానము లాగా ఉన్నదని విమర్శిస్తున్నాను. అందుకని యీ విధానం మంచిదికాదని మనవిచేస్తున్నాను.

శ్రీ ఆర్. మహానంద:— అధ్యక్షా, విద్యాశాఖామాత్యులు బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ ఎగ్జామినేషన్ పద్ధతిలో యీ బిల్లును తీసుకరావడం మంచిదే. రాజేశ్వరరావు గారు చెప్పినట్లు లోగడ సంవత్సరం క్రిందటినుండి విద్యకు సంబంధించి సమగ్రమైన బిల్లును తీసుకవస్తామని చెప్పారు, ఇతర రాష్ట్రాలతో పోల్చి చూస్తే విద్యకు మనము చాలా తక్కువ కేటాయిస్తున్నాము. చదువుకుని రేపు బయిటికిపోతే ఏమి చేయాలి; చిప్ప పట్టుకొని పోవాలా అనే పరిస్థితులు యీనాడు ఉన్నాయి. అన్ ఎంప్లాయిమెంటును సాల్వ్ చేయడానికి చదువుకున్న వారు బయటకుపోతే మేము యిది సంపాదించుకొనగలము అనే నమ్మకం వారిలో కలిగేపద్ధతిలో ఆలోచనచేసి, సమగ్రమైన బిల్లును తీసుకవస్తే బాగుండేది. ఇప్పటికైనా విద్యావేత్తలు సూచించిన పద్ధతి ప్రకారం దీనిని తీసుకరావడం మంచిగానే వుంది. లెవీ ఆర్ ఫీ మొదలైనవి వారి యిష్టం వచ్చినట్లు తీసుకునే పద్ధతి పెట్టినారు. రెండవది వారికి సంబంధించి పొరపాట్లుచేసినా ఏమీ అనకూడదు. కోర్టులో కూడా క్వశ్చన్ చేయడానికి వీలులేదని పెట్టినారు, వారు యిష్టము వచ్చినట్లు చేసుకొనడానికి అవకాశం యిస్తే కాస్ట్ ఆఫ్ ఎడ్యుకేషన్ పెరిగిపోతుంది. ఇప్పటికే ఒకటవ తరగతి, రెండవ తరగతి చదివేపిల్లకాయిల పుస్తకాలు పట్టుకపోవడానికి వేరే ఒక మనిషి వుండవలసిన పరిస్థితివుంది. కలిగినవారు అయితే రిక్షాలో పోతారు. మంత్రుల పిల్లలు కార్లలో పోతారు, మిగతావారు మాత్రము కష్టంగానే వుంటోంది. చదువుకు వేయకముందు వరహా అంటే చదువుకున్న తరువాత వడవడ అనే పద్ధతిలో చదువు సాగుతుంది. వీటన్నిటికి సంబంధించి సమగ్రమైన బిల్లును తీసుకవస్తేబాగుండేదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. వాసుదేవరావు:— గౌరవ సభ్యులు చాలామంది బిల్లు యొక్క ఉద్దేశాలను అవసరాలను గుర్తించారు. రీజనల్ కమిటీ చర్చించిన తరువాత వారి అభిప్రాయాలు వచ్చిన తరువాత మళ్ళీ ఈ సభవారు clause-wise చర్చ జరిపి ఉపయుక్తమైన మార్పులతో ఆమోదించవచ్చు. అందుకని ప్రస్తుతానికి దీనిని ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ పి. సుబ్బయ్య:— స్టాట్యుటరీ బోర్డుకు యిచ్చిన తరువాత ప్రభుత్వానికి దీనిపైన say వుండదు జనరల్ పాలసీ విషయములో తప్ప—వారు యిష్టమువచ్చిన రూల్సు అండ్ రెగ్యులేషన్స్ పెట్టుకుంటారు. అందుకని ఈబోర్డు విషయమై మళ్లీ తీవ్రంగా ఆలోచన చేయవలసిన పరిస్థితివుంది. మన విధానం యెట్లావుందంటే అయ్యవారు ఏమి చేస్తున్నావంటే చేసిన తప్పులు దిద్దుకుంటున్నాను అన్నట్లుగా వుంది. తప్పులు దిద్దుకునే విధానంగాకుండా బోర్డు వ్యవహారాన్ని సక్రమంగా ఆలోచన చేయాలి. పాలసీ లే డవున్ చేసేటప్పుడు ప్రభుత్వానికి తప్పనిసరిగా అధికారం వుండాలి. సెమి-అటానమీగా చేస్తామంటే ఎలెక్ట్రిసిటీ బోర్డు ఆర్. టి. సి. లాగా వుండకూడదని మనవి చేస్తున్నాను.

Mr. Speaker :— The question is :

"The Andhra Pradesh Intermediate Education Bill, 1970, be read a first time."

The motion was adopted.

Sri A. Vasudeva Rao (On behalf of Minister for Education) :— Sir, I beg to move that the Andhra Pradesh Intermediate Education Bill, 1970, be referred to the Regional Committee for consideration and report to the Assembly."

Mr. Speaker :— Motion moved.

(Pause)

The question is :

"That the Andhra Pradesh Intermediate Education Bill, 1970, be referred to the Regional Committee for consideration and report to the Assembly."

The motion was adopted and the Bill was referred to the Regional Committee.

Mr. Speaker :—The House now stands adjourned till 8-30 AM on Monday.

(The House then adjourned till half past Eight of the Clock on Monday the 7th December, 1970.